
# అన్నా... నీకు వందనం!

చైతన్యరథం



శ్రామికుడి చెమట లోనుంచి...
కార్మికుల కరిగిన కండరాల్లో నుంచి...
రైతుకూలీల రక్తం లోనుంచి...
నిరుపేదల కన్నీటి లోనుంచి...
కష్టజీవుల కంటి మంట లోనుంచి...
అన్నార్తుల ఆక్రందన లోనుంచి....
పుట్టింది ఈ తెలుగుదేశం...
తెలుగువాడి పౌరుషం చాటి చెప్పడానికి...
తెలుగుజాతి ఆత్మగౌరవం నిలబెట్టడానికి...
పుట్టింది ఈ తెలుగుదేశం...
ఆశీర్వదించండి...

- నందమూరి తారక రామారావు

## తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన
## అన్న ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా మా ఘన నివాళి...

# తెలుగుదేశం పార్టీ కుటుంబం

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## గొడ్డలి పార్టీకి చాకిరేవు!

మహానాడు వేదికగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ గొడ్డలి పార్టీ అధినేత జగన్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. చంద్రబాబు తన ప్రసంగంలో 'వేట కొడవళ్ల నుంచి గొడ్డళ్లకు మారడం వైసీపీ విధానం.. ఐటీ నుంచి క్వాంటం వరకు మారడం మా విధానం..బోత్ ఆర్ నాట్ సేమ్ అని వ్యాఖ్యా నించారు.



# పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసం

- విజన్ పాలిటిక్స్‌కు నాంది తెలుగుదేశం
- పీకలు కోస్తున్నా జెండాను వదలని
- పసుపు సైనికులు పార్టీ సొంతం
- చంద్రయ్య స్ఫూర్తి కలకాలం నిలుస్తుంది
- టీడీపీ పనిచేసేది నెక్స్ట్ జెనరేషన్ కోసం
- జెన్‌జీ, జెన్ ఆల్ఫాకు విస్తృత అవకాశాలు
- ఐదేళ్లు విధ్వంసం చేస్తే రెండేళ్లలో గట్టెక్కించాం
- రక్తచరిత్ర రాసే వాళ్లు స్వర్ణాంధ్ర చరిత్ర రాయలేరు
- గొడ్డలి పార్టీకి గోల్ లేదు.. అదొక అడ్డగోల్ బ్యాచ్
- తెలుగుజాతి కోసం పునరంకితం అవుదాం
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి
- 2024 రిపీట్ అయ్యేలా కలిసికట్టుగా పనిచేద్దాం
- మహానాడులో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రసంగం
- ప్రభుత్వ విజయాలు వివరిస్తూ పార్టీ క్యాడర్‌కు దిశానిర్దేశం
- ఆడబిడ్డలకు మహానాడు అంకితమిస్తున్నట్లు ప్రకటన

2

తెలుగుదేశం పుట్టుక, ప్రయాణం, ప్రస్థానమే ఒక సంచలనం..విజన్ పాలిటిక్స్‌కు పార్టీ నాంది పలికిందని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం వేదికగా తొలిరోజు హైబ్రి డ్ మహానాడులో క్యాడర్‌కు సందేశమిచ్చారు. పీకలు కోస్తున్నా జెండాను వదలని పసుపు సైనికులు పార్టీ సొంతం. టీడీపీ పనిచేసేది ఎన్నికల కోసం కాదు..భవిష్యత్తు తరాల కోసం. గత పాలకులు రాష్ట్రాన్ని ధ్వంసం చేస్తే రెండేళ్లలో రాష్ట్రాన్ని గట్టెక్కించి వ్యవస్థలను గాడిలో పెట్టి ఏపీ బ్రాండ్ ఇమేజ్ తిరిగి తీసుకువచ్చామని తెలి పారు. గత ఎన్నికల్లో విజయానికి కృషిచేస్తున్న మహిళలకు ఈ మహానాడును అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. వేట కొడవళ్ల నుంచి గొడ్డలి పార్టీగా మారటం వైసీపీ విధానం. ఐటీ నుంచి క్వాంటం దిశగా ఎదగటం మన విధానం..బోత్ ఆర్ నాట్ సేమ్ అని వ్యాఖ్యానించారు. పార్టీ కుటుంబసభ్యులైన కార్యకర్తల ఎంపవర్‌మెంట్ కోసం నిరంతరం పనిచేస్తామని స్పష్టం చేశా రు. స్థానిక ఎన్నికల కోసం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## మహిళా శక్తికి పట్టం




- 2029 ఎన్నికల్లో 33 శాతం సీట్ల కేటాయింపు
- పార్లమెంటు బిల్లుతో సంబంధం లేకుండా రిజర్వేషన్
- ఇది మా సంకల్పం.. మా బాధ్యత.. మా కమిట్‌మెంట్
- మహానాడులో యువనేత లోకేష్ చారిత్రాత్మక తీర్మానం
- చప్పట్లతో మారుమోగిన మహానాడు వేదిక
- హర్షధ్వానాలతో స్వాగతించిన మహిళా నాయకులు

వచ్చే ఎన్నికల్లో 33 శాతం సీట్లు మహిళలకు కేటాయిస్తామని మహానాడు వేదికగా ప్రతిపాదిస్తూ దనారా లోకేష్ ప్రకటించారు. పార్లమెంట్‌లో బిల్ పాస్ అయినా..కాకపోయినా మహిళా రిజర్వే షన్లు అమలు చేస్తామని తెలిపారు. ఇది మా సంకల్పం.. ఇది మా బాధ్యత..ఇది మా కమిట్‌మెంట్ అని స్పష్టం చేశారు. యువనేత లోకేష్ ప్రవేశపెట్టిన ఈ చారిత్మాత్మక తీర్మానంతో మహానాడు వేదిక మారుమోగింది. మహిళా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

4

## హైబ్రిడ్ మహానాడు రికార్డ్

- తొలిరోజు పసుపు పండుగ సూపర్‌సక్సెస్
- వర్చువల్‌గా 7.5 లక్షల మంది హాజరు
- నేతలతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్
- మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌పై ప్రస్తావన
- తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక మహానాడు
- స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపు

6

తొలిరోజు మహానాడు విజయవంతంగా ముగిసింది. 7.5 లక్షల మంది తొలిరోజు వర్చువల్‌గా క్లస్టర్ల వారీగా మహానాడుకు హాజరయ్యారు. పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. లోకేష్ చేసిన వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ప్రతిపాదనపై ప్రస్తా వించారు. 1,875 క్లస్టర్ల నుంచి 7.5 లక్షల మంది కార్యకర్తలు వర్చువల్‌గా పాల్గొనటం ఓ చరిత్రగా అభివర్ణించారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు.



## రెండో రోజు మహానాడు ఇలా

| | |
|---|---|
| 10:00 : | ఎన్టీఆర్‌కు నివాళులతో ప్రారంభం |
| 10:30: | 'తెలుగుజాతి విశ్వఖ్యాతి'పై వక్తల ప్రసంగం |
| 11:00 : | పార్టీ పోరాటాలు, ఎదుర్కొన్న అడ్డంకులపై స్పీచ్ |
| 12:00: | 'అన్నదాతకు అండ'గా ప్రోగ్రామ్ |
| 01:10: | 'నా దేశం-నా బాధ్యత' ప్రోగ్రామ్ |
| 02:15 : | రాష్ట్రం సాధించిన పెట్టుబడులపై విశ్లేషణ |
| 04.15 : | పార్టీ భవిష్యత్తుపై తీర్మానం, చర్చ |
| 05:00 : | సీఎం చంద్రబాబు ముగింపు ఉపన్యాసం |






## జాతీయ జెండా దేశానికి గౌరవం..

# పసుపు జెండా తెలుగువారి ఆత్మగౌరవం

- విజన్ పాలిటిక్స్‌కు నాంది తెలుగుదేశం
- పీకలు కోస్తున్నా జెండాను వదలని
- పసుపు సైనికులు పార్టీ సొంతం
- చంద్రయ్య స్ఫూర్తి కలకాలం నిలుస్తుంది
- టీడీపీ ఎన్నికల కోసం కాదు.. నెక్స్ట్ జెనరేషన్ కోసం
- జెన్‌జీ, జెన్ ఆల్ఫాకు విస్తృత అవకాశాలు
- ఐదేళ్లూ విధ్వంసం చేస్తే రెండేళ్లలో గట్టెక్కించాం
- రక్తచరిత్ర రాసేవాళ్లు స్వర్ణాంధ్ర చరిత్ర రాయలేరు
- గొడ్డలి పార్టీకి గోల్ లేదు.. అదొక అడ్డగోల్ బ్యాచ్
- తెలుగుజాతి కోసం పునరంకితం అవుదాం
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి
- 2024 రిపీట్ అయ్యేలా మమేకం అవుదాం
- మహానాడులో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రసంగం
- ప్రభుత్వ విజయాలు వివరిస్తూ పార్టీ క్యాడర్‌కు దిశానిర్దేశం
- మహిళల పోరాటాలకు గౌరవంగా మహానాడు అంకితం



అమరావతి(చైతన్యరథం): ఎన్నికల కోసం కాదు..భవిష్యత్తు తరాల కోసం పనిచేస్తున్న పార్టీ తెలుగుదేశం.. గత పాలకులు రాష్ట్రాన్ని ధ్వంసం చేస్తే రెండేళ్లలో రాష్ట్రాన్ని గట్టెక్కించి, వ్యవస్థ లను గాడిలో పెట్టి ఏపీ బ్రాండ్ ఇమేజ్ తిరిగి తీసుకువచ్చామని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టేలా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పనిచేసిందని చెప్పారు. పాలనలో అగ్రెసివ్‌గా, ప్రోగ్రెసివ్‌గా ముం దుకువెళుతున్నామని వివరించారు. మహిళల సాధికారత, రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు అవకాశాలు, ప్రతి ఎకరానికి సాగునీరు, అద్భుత రాజధానిగా అమరావతి నిర్మాణం, పేదవారికి సైతం అత్యుత్తమ వైద్యం, అందరికీ చదువు, అసమానతలు రూపు మాపడం, స్వర్ణాంధ్రను సాధించడమే టీడీపీ లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అఖండ విజయానికి సంక్షేమం-అభివృద్ధి-సుపరి పాలనతో రుణం తీర్చుకుంటున్నామని స్పష్టం చేశారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం వేదికగా బుధవారం జరిగిన హైబ్రిడ్ మహానాడు సభలో ప్రజా ప్రభుత్వం సాధించిన విజయాలు వివరి స్తూ పార్టీకి దిశా నిర్దేశం చేశారు. రెండురోజుల పాటు సాగే వర్చు వల్ మహానాడుకు భారీ స్పందన వచ్చింది. మహానాడు ప్రారంభ సమయంలోనే భారీగా రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు.

### కార్యకర్తల్లో జోష్ తగ్గలేదు

జై తెలుగుదేశం నినాదంతో తన ప్రసంగాన్ని ప్రారంభించిన అధినేత చంద్రబాబు వర్చువల్ మహానాడు కారణంగా వాహనాల హోరు తగ్గిందేమో..కార్యకర్తల్లో జోష్ తగ్గలేదని ఉత్సాహపరిచారు. అన్ని క్లస్టర్లను అనుసంధానించి మహానాడును నిర్వహించుకుం టున్నాం. పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం కారణంగా మహా నాడును ఈసారి హైబ్రిడ్ పద్ధతిలో జరుపుతున్నామని చెప్పారు. మీటింగ్ మోడల్ మారిందే తప్ప..మహానాడు విధానం మారలేదని తెలిపారు. కూడు, గూడు, గుడ్డ నినాదంతో ఆవిర్భవించిన తెలుగుదేశం విజన్ పాలిటిక్స్‌కు రూపం ఇచ్చింది. జాతీయ జెండా దేశానికి గౌరవం, పసుపు జెండా తెలుగువారి ఆత్మ గౌరవం, ఆత్మవిశ్వాసంగా అభివర్ణించారు. ప్రతిఒక్కరికీ తెలుగుదేశం జెండా చూస్తేనే నమ్మకం, ధైర్యం, భరోసా కలుగుతుందన్నారు. నాటికి, నేటికీ తెలుగుదేశం పార్టీపై ప్రజల్లో ఆదరణ మాత్రం చెక్కు చెదరలేదన్నారు. దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు ఎదురైనా ప్రజల కోసం 45 ఏళ్లుగా టీడీపీ పోరాటం చేస్తూనే ఉంది. నరహంతకులు పీకలు కోస్తున్నా.. టీడీపీ కార్యకర్తలు తెలుగుదేశం జెండాను వదలకుండా అభిమానం చూపారు. చంద్రయ్య లాంటి కార్యకర్తను ప్రత్యర్థి పార్టీల వారు నరుకుతున్నా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ నినదించి అమరుడయ్యారని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తి కలకాలం నిలు స్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో తనను కూడా అక్రమంగా జైల్లో పెట్టారు..లోకేష్ యువగళాన్ని అడ్డుకున్నారు.. ఎంతోమంది పార్టీ నేతలు-కార్యకర్తలపై అన్యాయంగా కేసులు పెట్టి అరెస్టు చేశారని వివరించారు. బాధితులనే నిందితులుగా చేసినా ఏ టీడీపీ నాయకుడూ, కార్యకర్తా వెనకడుగు వేయలేదని కొనియాడారు. ప్రజాస్వామ్యాన్ని బతికించేందుకు 2024 ఎన్నికల్లో బీజేపీ, జనసే నతో కలిసి కూటమిగా ఏర్పడ్డాం..ప్రజలు ఆదరించి ఆశీర్వదించా రని చెప్పారు.

### మొన్నటి విజయంలో మహిళలదే కీలక పాత్ర

'మహిళా సాధికారిత కోసం, సామాజిక, ఆర్థిక రాజకీయ గౌరవం కోసం ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ఆస్తి హక్కు నుంచి నేడు తల్లికి వందనం వరకూ అనేక సంక్షేమ కార్యక్రమాలను చేప ట్టింది. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించటంతో పాటు చట్టసభ ల్లో 33 శాతం రిజర్వేషన్లు సాధించే వరకూ టీడీపీ వారి వెనుక నిలబడుతుంది. విద్య, ఉద్యోగం, ఉపాధికి ఆర్థికంగా మహిళలకు వెసులుబాటు ఇచ్చేలా కార్యక్రమాలు చేపడుతున్నాం. స్త్రీశక్తి ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. దీపం 2.0 పథకం ద్వారా ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఇస్తున్నాం. గత ఏడాది లక్ష మంది మహిళలను ఎంటర్‌ప్రెన్యూర్ లుగా తీర్చిదిద్దాం. మరో 5 లక్షల మంది మహిళలను ఎంటర్ ప్రెన్యూర్లుగా మార్చేలా కార్యాచరణ చేపట్టాం. స్వయం ఏపీ పేరు తో డ్వాక్రా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పిస్తున్నాం. మొన్నటి విజయంలో మహిళలదే కీలక పాత్ర. ప్రజా క్షేత్రంలో పోరాడి పార్టీని గెలిపించారు. అందుకే ఈ మహానాడును ఆడబిడ్డలకు అంకితం చేస్తూ మహిళా మహానాడుగా ప్రకటించారు.

### యువతకు విస్తృత అవకాశాలు కల్పిస్తాం

యువత గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'ఏ పాలసీ చేసి నా అది యువత కోసమే చేస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ పాలసీతో యువతకు ఉద్యోగాలు వచ్చాయి. ఎన్నికల సమయంలో ప్రస్తుత టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ రాష్ట్రమంతటా పర్యటించి యువగళం పాదయాత్రలో హామీలు ఇచ్చారు. దానికి అనుగుణంగా జెన్‌జీ, జెన్ ఆల్ఫా, టీనేజర్ల ఆలోచనలకు అనుగు ణంగా విధానాలు రూపొందించి అవకాశాలు కల్పిస్తాం, సహకా రం అందిస్తాం. ఏఐ, క్వాంటం, స్పేస్, ఏరోస్పేస్, ఆటోమొబైల్, సెమీ కండక్టర్స్,

- (మిగతా వివరాలు 3లో)












## జాతీయ జెండా దేశానికి గౌరవం..

# పసుపు జెండా తెలుగువారి ఆత్మగౌరవం

*(2వ పేజీ తరువాయి)*

ఎలక్ట్రానిక్స్ ఇలా అన్ని రంగాల్లో ఏపీ చిరునామాగా ఉంటుంది. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తద్వారా 23లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చేందుకు వీలు కలిగింది. ఇప్పటికే రూ.11.27లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 282 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ద్వారా ఆమోదం తెలిపాం. పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, రేర్ ఎర్త్ మినరల్స్, 5వ తరం ఫైటర్ జెట్ యుద్ధ విమాన ప్రాజెక్టు కూడా రాష్ట్రానికి వస్తోంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నాం. కేవలం 36రోజుల్లోనే ఫైటర్ జెట్ యుద్ధ విమాన తయారీ, టెస్టింగ్ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చాం.ఆ స్పీడ్ ఆఫ్‌డూయింగ్ బిజినెస్‌తోనే తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ మోటారు సైకిల్ ప్రాజెక్టు వచ్చింది. ఇది ఇన్‌స్పైరింగ్ టైమ్ అని జెన్ జీ, జెన్ ఆల్ఫా, టీనేజర్ వర్గానికి పిలుపునిస్తున్నాను. యువతకు ఉద్యోగాలు-ఉపాధి వంటి అంశాల్లో వారి కంటే ముందే ఆలోచన చేసి అందుకు అనుగుణంగా విధానాలు రూపొందిస్తున్నాం. ఆకాశమే హద్దుగా యువత రాష్ట్రంలోని అవకాశాలు వినియోగించుకోవాలి. నచ్చిన రంగాన్ని ఎంచుకుని వన్ ఎంటర్‌ప్రెన్యూర్ - వన్ ఫ్యామిలీ లక్ష్యం చేరుకోవాలి. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిది. 5,757మంది కానిస్టేబుళ్లను రిక్రూట్‌మెంట్ పూర్తిచేసిన ప్రభుత్వం మనది. 10వేలకు పైగా పోస్టులతో 2026 జాబ్ క్యాలెండర్‌ను కూడా విడుదల చేశామని వివరించారు.

### సంక్షేమం-అభివృద్ధి-సుపరిపాలనకు అర్థం చెప్పాం

'రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత 23 నెలల్లో దాదాపు రూ.63 వేల కోట్లకు పైగా మొత్తాన్ని సామాజిక భద్రతా పింఛన్ల కోసం ఖర్చు పెట్టాం. ఇది దేశంలోనే రికార్డు. మరోవైపు రైతన్నను అన్ని విధాలా ఆదుకున్నాం. గత పాలకులు రైతాంగాన్ని నిర్వీర్యం చేశారు. వారికి ఏడాదికి రూ.7,500 మాత్రమే సాయంగా ఇచ్చింది. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.14 వేలను ఏడాదికి అన్నదాత సుఖీభవ కింద ఇస్తున్నాం. కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆక్వా రైతులకు ఈ జూన్ మొదటి తేదీ నుంచి యూనిట్ విద్యుత్ రూ.1.50 ఇవ్వాలని ఆదేశించారు. మన తీరంలో మత్స్య సంపదపై మన మత్స్యకారులకే హక్కులు ఉన్నాయి. తీరం మనదే, బోటు మనదే, వేటా మనదే అనేలా చర్యలు చేపట్టాం. 200 మెకనైజ్డ్ బోట్లను మత్స్యకారులకు రూ.240 కోట్ల సబ్సిడీపై ఇవ్వాలని నిర్ణయించాం. దివ్యాంగ శక్తి పేరిట ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. గీత, వడ్డెర కార్మికులకు మద్యం దుకాణాలు, గనుల్లో రిజర్వేషన్లు కల్పించామని వివరించారు.

### ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని'

ప్రజారోగ్యంలో సంజీవని ప్రాజెక్టుతో వినూత్న మార్పు తీసుకు వచ్చాం. ప్రిడిక్టివ్, ప్రివెంటివ్,



క్యూరేటివ్ విధానంలో దీనిని అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వ్యక్తిగత ఆరోగ్య పర్యవేక్షణ కోసం డిజిటల్ హెల్త్ రికార్డుల కార్యక్రమం 'సంజీవని' అమలు చేస్తాం. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా అందరికీ ఆరోగ్య బీమాను కల్పిస్తున్నాం. విద్యా రంగంలో ఏపీని రోల్ మోడల్‌గా నిలుపుతున్నాం. పేరెంట్ టీచర్స్ మీటింగ్, పాఠ్యాంశాల్లో మార్పులు వంటివి చేపట్టాం. అలాగే రాష్ట్రంలో ఎంతో కీలకమైన సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి సంకల్పించాం. 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను ఎప్పటికల్లా పూర్తి చేయాలి, ఎప్పుడు పూర్తి చేయాలనే దానిపై క్యాలెండర్ ప్రకటించాం. పోలవరం ప్రాజెక్టును పుష్కరాలకంటే ముందే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. గత పాలకుల నిర్లక్ష్యంతో డయాఫ్రమ్ వాల్ ధ్వంసమైంది. రూ.1,000 కోట్లతో మళ్లీ నిర్మించాం. హంద్రీ నీవా కాలువ వెడల్పు చేయడం ద్వారా కుప్పం వరకూ నీళ్లు తీసుకెళ్లాం. గత ప్రభుత్వం కుప్పం బ్రాంచ్ కెనాల్‌లో సినిమా సెట్టింగులు వేసి ట్యాంకర్‌తో నీళ్లు ఇచ్చి రైతులను మోసం చేసింది. వెలిగొండ ఫేజ్ వన్ కూడా పూర్తి చేసి మార్కాపురం జిల్లాను సస్యశ్యామలం చేస్తాం. రాష్ట్రంలో చెరువులు, రిజర్వాయర్లు జలకళతో కళకళలాడుతున్నాయి. జలధార-జలహారతి ద్వారా భూగర్భజలాలను పెంచేలా వందరోజుల కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు.

### వైసీపీకి రాజధానిపై విజన్ లేదు.. విషం కక్కడమే తెలుసు

'రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి సంపద సృష్టించలేని వారికి సంక్షేమం గురించి మాట్లాడే అర్హత లేదు. వైసీపీకి రాజధానిపై ఓ విజన్ లేదు. విషం కక్కడమే తెలుసు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతికి మద్దతు అన్నారు. అధికారపక్షంలో మూడు రాజధానులు అన్నారు. ఇప్పుడు ప్రతిపక్ష హోదా కూడా పోయాక మావిగన్ అంటున్నారు. వీళ్లను ఏమననాలో తెలియటం లేదు. పార్లమెంటులో చట్టం చేసినా మావిగన్ అంటూ వ్యాఖ్యలు చేస్తున్నారు. వాళ్లకు గోల్ అంటూ లేదు..వాళ్లదో అడ్డగోలు బ్యాచ్. విశాఖలో రైల్వేజోన్ కోసం 52 ఎకరాల భూమిని కూడా గత ప్రభుత్వం ఇవ్వలేకపోయింది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే విశాఖ రైల్వేజోన్ సాధించాం. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను తిరిగి నిలబెట్టాం, లాభాల బాట పట్టించాం. వైసీపీ ఓ బ్లఫ్ బ్యాచ్-ఫేక్ న్యూస్ బ్యాచ్. వాళ్లు గుంతలు పెట్టి వదిలిపోయిన రోడ్లను, మన ప్రభుత్వంలో మరమ్మతులు చేయటంతో పాటు కొత్త రోడ్లను నిర్మిస్తున్నామని తెలిపారు.

### గొడ్డలి పార్టీ నెవర్ అగైన్

గత పాలకులు రూ.32 వేల కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై వేశారు. రూ.1.35 లక్షల కోట్ల మేర డిస్కమ్‌లను అప్పుల్లో ముంచారు. విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని చెప్పాం. తొలిసారి ట్రూడౌన్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. గత పాలకులు 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలి వెళితే దానిని తొలగించాం. రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. రికార్డులు సరిచేయడానికి రెండేళ్లు పట్టింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశాం. నాలా యాక్టును కూడా రద్దు చేశాం. రాజముద్ర తో ఇప్పుడు పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నాం. రికార్డులు ట్యాంపర్ చేయకుండా చర్యలు చేపట్టాం. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో గ్యాస్, ఇంధన కొరత వచ్చింది. ఆక్వా ధరలు పడిపోయాయి. ఈ సంక్షోభాన్ని పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నాం. మహానాడు ఓ పసుపు పండుగ, ప్రజలకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చే ఓ వేదిక. గొడ్డలి పార్టీ డైవర్ట్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఎన్ని కుయుక్తులు పన్నినా టీడీపీని అడ్డుకోలేరు. పేదలకు కావాల్సింది సంక్షేమం.. గొడ్డలివేట్లు కాదు. యువతకు కావాల్సింది ఉద్యోగాలు..కత్తి పోట్లు కాదు. రక్తాభిషేకాలు చేసే వారు స్వర్ణాంధ్ర చరిత్రను లిఖించలేరు. అందుకే గొడ్డలి పార్టీ నెవర్ అగైన్. వేట కొడవళ్ల నుంచి గొడ్డలి పార్టీగా మారటం వారి విధానం. ఐటీ నుంచి క్వాంటం దిశగా ఎదగటం మన విధానం..బోత్ ఆర్ నాట్ సేమ్ అని వ్యాఖ్యానించారు.

### క్రమశిక్షణ, కమిట్‌మెంట్‌తో కష్టపడే క్యాడర్

'దేశంలో ఏ పార్టీకి లేని బలమైన క్యాడర్ మనకు ఉంది. క్రమశిక్షణ, కమిట్‌మెంట్‌తో కష్టపడే క్యాడర్ టీడీపీ సొంతం. మన బలం బలగం క్యాడర్. ఏదైనా పార్టీ ఫస్ట్, క్యాడర్ బెస్ట్. నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయం తెలుగుదేశం పార్టీ. ఇక్కడ చదువుకున్న, శిక్షణ పొందిన నాయకులే అన్ని చోట్లా రాణిస్తున్నారు. సోషల్ రీ ఇంజినీరింగ్ చేయటమే పార్టీ విధానం. అందరికీ అవకాశాలు కల్పించటమే పార్టీ లక్ష్యం. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్లు ఖర్చు చేశాం. ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ కోసం కూడా ఆదుకునేలా పార్టీ చర్యలు తీసుకుంటోంది. మై హెల్త్ యాప్ ద్వారా కార్యకర్తలు, వారి కుటుంబం ఆరోగ్యం కాపాడే బాధ్యత పార్టీ తీసుకుంది. ఎథికల్, ఎకనామికల్, ఎంపవర్‌మెంట్ నినాదంతో ముందుకు వెళుతున్నాం. పార్టీ అధినేతగా నా పార్టీ కుటుంబసభ్యులైన కార్యకర్తల ఎంపవర్‌మెంట్ కోసం నిరంతరం పనిచేస్తామని స్పష్టం చేశారు.

### స్థానిక ఎన్నికల కోసం సిద్ధం కావాలి

స్థానిక ఎన్నికల కోసం సిద్ధం కావాలని అందరికీ పిలుపిస్తున్నా. ఏ ఎన్నికలైనా గెలుపే ప్రజాభిప్రాయానికి కొలమానం. గెలుపే ధ్యేయంగా నేతలు, కార్యకర్తలు పనిచేయాలి, ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తూ ముందుకుసాగాలి. మనం చేసిన పని ప్రజలకు తెలియ చేస్తూ వారిని ఆకట్టుకోవాలి. ఓటు నమోదు చేయించే కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలి. 'సర్'లో భాగంగా ఓట్ల నమోదు విషయంలో లీడర్లు, కేడర్ జాగ్రత్తగా ఉండాలి. మిత్రపక్షాలతో సఖ్యతగా, సమన్వయంతో ముందుకువెళదాం. 2024 ఎన్నికల్లో సాధించిన విజయం మళ్లీ రిపీట్ అయ్యేలా అందరం మమేకం అవుదాం. ఎవరూ ఈగోలకు వెళ్లొద్దని విజ్ఞప్తి చేశారు. ప్రతీ నేతా జనంతో, కార్యకర్తలతో మమేకం కావాలి. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ మన లక్ష్యం. మహానాడు సాక్షిగా తెలుగుజాతి కోసం పునరంకితం అవుదామని పిలుపు నిచ్చారు. వచ్చిన అవకాశాలను నిలబెట్టుకోవాలని స్పష్టం చేశారు.






# మహిళా శక్తికి పట్టం

- 2029 ఎన్నికల్లో 33 శాతం సీట్ల కేటాయింపు
- పార్లమెంటు బిల్లుతో సంబంధం లేకుండా రిజర్వేషన్
- ఇది మా సంకల్పం.. మా బాధ్యత.. మా కమిట్‌మెంట్
- మహానాడులో యువనేత లోకేష్ చారిత్రాత్మక తీర్మానం
- చప్పట్లతో మారుమోగిన మహానాడు వేదిక
- హర్షధ్వానాలతో స్వాగతించిన మహిళా నాయకులు
- గేర్ మార్చాలి.. మిషన్ మోడ్‌లో పనిచేయాలి
- రోజుకో కుట్రతో వస్తున్నారు.. తిప్పికొట్టాలి
- ప్రతి ఎన్నికల్లో గెలవాలి.. అదే గోల్ కావాలని పిలుపు
- సైకో బ్యాచ్, గొడ్డలి పార్టీకి ఘాటుగా పంచులు
- అభివృద్ధి, సంక్షేమంపై చర్చకు సిద్ధమని వెల్లడి
- మోడ్ ఏదైనా టీమ్ 11కి బ్యాటింగేనని కౌంటర్




అమరావతి(చైతన్యరథం): పార్లమెంట్‌లో మహిళా బిల్లు పెడితే ప్రతిపక్షాలు అడ్డుకున్నాయి..మన స్త్రీశక్తికి మరింత బలం ఇవ్వాల ని చూస్తే దానికి ప్రతిపక్షాలు అడ్డుపడ్డాయి..ఇప్పుడు ఒక ప్రతిపా దన చేస్తున్నాను..పార్లమెంట్‌లో బిల్ పాస్ అయినా, అవ్వకపోయి నా మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తాం.. వచ్చే ఎన్నికల్లో 33% సీట్లు మహిళలకు కేటాయిస్తామని మహానాడు వేదికగా ప్రతిపాది స్తూ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, యువనేత నారా లోకేష్ ప్రకటించారు. యువనేత లోకేష్ ప్రవేశపెట్టిన ఈ చారిత్మాత్మక తీర్మానంతో మహానాడు వేదిక మారుమోగింది. మహానాడు ప్రారంభం సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రం లో 2029 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మహిళలకు 33% సీట్లను కేటాయిస్తాం. ఇది కేవలం ఒక నినాదంగా కాదు.. భారతదేశ భవిష్యత్తుపై ఒక నిబద్ధతగా ఉండాలి. మాకు మరింత మంది మహిళా చట్టసభ సభ్యులు కావాలి.. మరింత మంది మహిళా నాయకులు కావాలి.. మరింత మంది మహిళా విధాన నిర్ణేతలు కావాలి. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును మహిళలు భుజం భుజం కలిపి నడిపిస్తారు. ఇది మా సంకల్పం.. ఇది మా బాధ్యత..ఇది మా కమిట్‌మెంట్ అని స్పష్టం చేశారు.

## టీడీపీ మహిళా సాధికారతను విశ్వసిస్తోంది

భారత రాజకీయాల తదుపరి శకం మహిళా నాయకత్వానిదే కావాలని నేను గట్టిగా నమ్ముతున్నాను. మహిళా రిజర్వేషన్ బిల్లు ను తీసుకురావడం ద్వారా ఎన్డీయే ఒక చారిత్రాత్మక అడుగు వేసింది. మా దృక్పథం స్పష్టం- మహిళలు కేవలం లబ్ధిదారులుగా మాత్రమే మిగిలిపోకూడదు. మహిళలు నిర్ణయాలు తీసుకునేవారు గా మారాలి. దురదృష్టవశాత్తు, ప్రతిపక్ష పార్టీలు ఈ బిల్లును తిరస్కరించి మహిళా సాధికారతకు అడ్డంకులు సృష్టించడానికి ప్రయత్నించాయి. ఎన్నికల సమయంలో చాలా పార్టీలు మహిళా సాధికారత గురించి మాట్లాడతాయి. కానీ ఎన్నికల తర్వాత మహిళలను మర్చిపోతాయి. కానీ తెలుగుదేశం పార్టీ సూత్రప్రా యంగా ఆచరణలో మహిళా సాధికారతను విశ్వసిస్తోంది. ఇత రులు మద్దతిచ్చినా, మద్దతు ఇవ్వకపోయినా...పార్లమెంట్ అమలు చేసినా చేయకపోయినా మనం ముందుండి నడిపించాలని నేను ప్రతిపాదిస్తున్నాను. భూమి కంటే ఎక్కువ భారం మోసేది మహిళ. కొంతమంది మహిళలను అవమానపరిచేలా మాటలు మాట్లాడతా రు. గాజులు తొడుక్కున్నావా, చీర కట్టుకున్నావా, అమ్మాయిలా ఏడవొద్దు అంటూ మహిళలను తక్కువచేసి మాట్లాడతారు. అలాం టి మాటలు ఎవరూ మాట్లాడకూడదు అని మనం ముందుండి పోరాడాలి. స్కూల్ బుక్స్‌లో ఇంటి పనులు చేసే బొమ్మలు అన్నీ మహిళలవే ఉంటే 50- 50 ఉండాలని ఆదేశించినట్లు తెలిపారు.

## హైబ్రిడ్ అయినా టీమ్ 11కి బ్యాటింగ్ తప్పదు

ఆఫ్‌లైన్ అయినా..ఆన్‌లైన్ అయినా, హైబ్రిడ్ అయినా మహా నాడు మాస్ జాతర సూపర్‌హిట్. పసుపు పండుగ మహానాడు. ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసి నేను తెలుగువాడిని... నాది తెలు గుదేశం అని చెప్పుకునే వేదిక మహానాడు. నేషన్ ఫస్ట్ తెలుగు దేశం పార్టీ విధానం. మన దేశం - మన బాధ్యత. ప్రధాని మోదీ ఇచ్చిన దిశ మనం ఫాలో అవుతున్నాం. నెల్లూరులో భారీగా మహానాడు నిర్వహించాలనుకున్నాం. ప్రత్యేక పరిస్థితుల్లో హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తున్నాం. మనమే హైబ్రిడ్ మోడల్ అనగానే టీమ్ 11 సంబరాలు చేసుకున్నారంటా. ఆఫ్‌లైన్ అయినా, హైబ్రి డ్ మోడల్ అయినా టీమ్ 11కి బ్యాటింగ్ తప్పదని హితవు పలికారు.

## దేశానికే లెజెండ్.. అన్న ఎన్టీఆర్

విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు దేశానికి లెజెండ్. తెలుగువారి ఆత్మ గౌరవం, తెలుగు వారి పౌరు షం ఎన్టీఆర్. సినిమాల్లో కానీ, రాజకీయాల్లో కానీ ఆయన ట్రెండ్ ఫాలో అవ్వలేదు.. ట్రెండ్ సెట్ చేశారు. ఆయన రికార్డులు బద్దలు కొట్టడం ఎవరివల్లా సాధ్యం కాదు. దేశానికి సంక్షేమం, అభివృద్ధి పరిచయం చేసింది ఎన్టీఆర్. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లని చెప్పిన మాట మన సిద్ధాంతం. 2 రూపాయలకు కిలో బియ్యం, పెన్షన్, 50/హార్స్ పవర్ విద్యుత్, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్లు, గురుకుల పాఠశా లలు, మధ్యాహ్న భోజన పథకం, పటేల్-పట్వారీ విధానం రద్దు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటు, రోడ్ల నిర్మాణం, స్థానికసంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు వంటివి ప్రవేశపెట్టింది ఎన్టీఆర్. స్త్రీశక్తిని మొదట గుర్తించింది, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చింది, మహిళల కోసం ప్రత్యేకంగా పద్మావతి యూనివర్సిటీ పెట్టింది, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చింది అన్న ఎన్టీఆర్ అని గుర్తుచేశారు.

## సీబీఎన్ పేరు చెబితే ప్రపంచవ్యాప్తంగా గౌరవం

ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా మూడు అక్షరాలు చెబితే గౌరవం దక్కుతుంది. ఆ మూడు అక్షరాల బ్రాండ్ సీబీఎన్..ఈ సౌండ్ తాడేపల్లి ప్యాలెస్‌కు వినపడాలి.. టీమ్ 11 టీవీలో మహానాడు చూస్తుంది. ఒక్కరితో అయితే పోటీ పడగలం.. కానీ ఆయనలో 25 ఏళ్ల కుర్రాళ్లు ముగ్గురు ఉన్నారు. ఆయన జెట్ స్పీడ్‌లో వెళుతుంటారు. ఆయన స్పీడ్ అందుకోవడానికి మనం కష్టపడుతు న్నాం. అప్పుడు కియా..ఇప్పుడు ఫైటర్ జెట్స్. అప్పుడు ఐటీ.. ఇప్పుడు ఏఐ. అప్పుడు హైటెక్ సిటీ.. ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీ. అప్పుడు సైబరాబాద్..ఇప్పుడు అమరావతి. భవిష్యత్తును ముందు గానే చూసే విజనరీ మా లీడర్ సీబీఎన్. స్త్రీశక్తిని మహాశక్తిగా మార్చింది మన సీబీఎన్. మహిళలకు విద్య, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది మన సీబీఎన్. డ్వాక్రా ద్వారా మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది మన సీబీఎన్. తన తల్లిపడిన కష్టం మరే తల్లి పడకూడదని దీపం పథకం ప్రవే శపెట్టింది, మహిళలను బస్ కండక్టర్స్ చేసింది మన సీబీఎన్. దేశంలోనే మొదటి మహిళా స్పీకర్‌గా ప్రతిభాభారతిని నియ మించింది మన సీబీఎన్. ఎవరైనా మహిళల జోలికి వస్తే అదే వారికి లాస్ట్ డేట్ అని చెప్పిన దమ్మున్న నాయకుడు మన సీబీ ఎన్. మహిళల జోలికి వెళితే ఏమవుతుందో చూశారుగా.. అర్థమైందా రాజా అంటూ సైకో పార్టీకి కౌంటర్ ఇచ్చారు.

## టీడీపీలో కార్యకర్తే అధినేత

తెలుగుదేశంలో కార్యకర్తే అధినేత. 2019 నుంచి 2024 వరకు పసుపు సైన్యం చేసిన పోరాటం ఒక చరిత్ర. మెడపై కత్తి పెట్టి వారి నాయకుడు పేరు చెప్పమంటే "జై చంద్రబాబు, జై టీడీపీ" అని ప్రాణాలు వదిలారు తోట చంద్రయ్య. నామినేషన్ పత్రాలు లాక్కొని, దాడి చేస్తే తొడకొట్టి మీసం మెలేశాడు అంజిరెడ్డి తాత. వైసీపీ రౌడీల దాడిలో రక్తం కారుతున్నా చివరి ఓటు పడేవరకు పోలింగ్ బూత్‌లో కూర్చున్నారు మంజుల. వైసీపీ గూండాల దాడిలో కన్నుపోయినా ఎత్తిన పసుపు జెండా దించకుండా పోరాడారు చెన్నుపాటి గాంధీ. వీరంతా మనకు స్ఫూర్తి. మన అధినేతను 53 రోజులు అక్రమంగా అరెస్ట్ చేస్తే ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారంతా రోడ్లపైకి వచ్చారు. అది మన క్రెడిబిలిటీ. కేసులకు వెనకడుగు వేయలేదు, అరెస్టుల కు భయపడలేదు. అవతల వైపు ఎవరున్నా మన డైలాగే ఒకటే.. తగ్గేదేలే. మనం కొట్టిన దెబ్బకి వై నాట్ 175 కాస్తా టీమ్ 11 అయిందని చురకలంటించారు.

## రికార్డులు బద్దలుకొట్టాం

2024 ఎన్నికల్లో రికార్డులు బద్దలుకొట్టాం. 94% స్ట్రైక్ రేట్..164 సీట్లు. ప్రజాస్వామ్యం గెలిచిన రోజు... ప్రజా ప్రభు త్వాన్ని పెద్దఎత్తున ప్రజలు ఆశీర్వదించారు. అన్ని రికార్డులు బద్దలుకొట్టాం. శ్రీకాకుళంలో 10కి పది, విజయనగరంలో 9కి 9, తూర్పుగోదా వరిలో 19కి 19, పశ్చిమగోదావరిలో 15కి 15, కృష్ణాలో 16కి 16, గుంటూరులో 17కి 17, నెల్లూరులో 10కి 10, అనంతపురంలో 14కి 14.. మొత్తం 8 ఉమ్మడి జిల్లాల్లో క్లీన్ స్వీప్. కడపలో కూడా 10కి 7 గెలిచాం. ప్రభుత్వం సూపర్ హిట్... సైకో టీమ్ -11. ప్రజాప్రభుత్వం సుపరిపాల న అందిస్తోంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, ఎవరూ ఇవ్వని సంక్షేమ కార్యక్రమాలు మనం అమలు చేస్తున్నాం. 4 వేల పెన్షన్, అన్న క్యాంటీన్లు, మెగా డీఎస్సీతో 16 వేల టీచర్ పోస్టుల భర్తీ, 6 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీ, 10 వేల పోస్టులతో జాబ్ క్యాలండర్, చేనేతలకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్, మత్స్యకార సేవలో, అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, దీపం-2 పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం అందిస్తున్నామని తెలిపారు.

## అభివృద్ధి, సంక్షేమంపై చర్చకు నేను రెడీ

ఒకే రాష్ట్రం - ఒకే రాజధాని - అభివృద్ధి వికేంద్రీకరణ మన విధానం. దేశవ్యాప్తంగా వచ్చే పెట్టుబడుల్లో ఈరోజు 25 శాతం ఆంధ్రప్రదేశ్ కు వస్తున్నాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, ఫైటర్ జెట్ ప్రాజెక్టులు ఏపీకి క్యూకడుతున్నాయి. నేను టీమ్ - 11 కెప్టెన్‌కి ఒక ఆఫర్ ఇస్తున్నా. సమయం, తేదీ మీరు ఫిక్స్ చేయండి. సంక్షేమం-అభివృద్ధిపై చర్చకు నేను రెడీ. అభివృద్ధి- సంక్షేమం హడావిడిలో పడి మనం కొన్ని విషయాలు మరచిపో యాం. సైకో హయాంలో బీసీలు, దళితులు, మైనారిటీలపై జరిగిన దాడులను మనం మర్చిపోవద్దు. తన అక్కను ఎందుకు ఏడపించావని అడిగినందుకు బీసీ బిడ్డ అమరనాథ్‌గౌడ్‌ను పెట్రోల్ పోసి తగలబెట్టారు. ఫేస్ మాస్క్ అడిగిన దళిత డాక్టర్ సుధాకర్‌ను వేధించి చంపేశారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి వైసీపీ ఎమ్మెల్సీ డోర్ డెలివరీ చేశారు. మైనారిటీ సోదరు డు అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేశారు. వైసీపీ నాయకుడు కూతురు కంటే ఎక్కువ మార్కులు వచ్చాయని అని మిస్బా అనే చెల్లిని వేధించి ఆత్మహత్యకు ప్రేరేపించారని వైసీపీ పాలనలో దారుణాలను వివరించారు.

## మాది గూగుల్.. మీది గొడ్డలి

గొడ్డలి పార్టీ అంటే సైకోకి కోపం వచ్చింది అంట. మాది గూగుల్- మీది గొడ్డలి. మాది ఫైటర్ జెట్స్- మీది ఫ్యాక్షన్. మాది కియా- మీది కిడ్నాప్. బాబాయిని చంపింది గొడ్డలితో కాదా? తల్లిని ఇంటి నుంచి బయటకు గెంటింది నిజం కాదా? చెల్లికి అన్యాయం చేసి ఆస్తులు కొట్టేసింది నిజం కాదా? అందు కే గొడ్డలి పార్టీ అంటున్నాం. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలలో బలమైన పునాది ఉంది. మారుతున్న కాలానికి తగ్గట్టు విధానా ల్లో కూడా మార్పు రావాలి. గత మహానాడులో మనం ఆరు సూత్రాలు ప్రకటించాం. మనం చేసే ప్రతి పనిలో మన ఆరు సూత్రాలు గుర్తుండాలి. తెలుగుజాతి విశ్వఖ్యాతి/యువగళం/ స్త్రీ శక్తి /పేదల సేవలో- సామాజికన్యాయం/ అన్నదాతకు అండగా / కార్యకర్తే అధినేత. నేను పార్టీలో మార్పుల కోసం ఎక్కువ పోరాడతాను. జిల్లా పార్టీ వ్యవస్థ నుంచి పార్లమెంట్ పార్టీ వ్యవస్థకు తీసుకురావడానికి పెద్ద పోరాటం చేశాను. ముందు ఎవరూ ఒప్పుకోలేదు.. నేను అలిగి ఇంట్లో పడుకోలేదు. అందరి నీ ఒప్పించి మార్పు చేశాం. టెక్నాలజీ తీసుకొచ్చినప్పుడు అందరూ నన్ను తిట్టుకున్నారు. మీరు చేసే ప్రతి పనిని గుర్తించ డానికి మై టీడీపీ యాప్ తీసుకువచ్చాం. గ్రామస్థాయి నాయకు డు పొలిట్‌బ్యూరో స్థాయికి రావాలి, అప్పుడే పార్టీ బలంగా ఉంటుంది. గజపతినగరం మండల పార్టీ ప్రెసిడెంట్ శ్రీదేవి, మంగళగిరి క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గుత్తికొండ ధనుంజయ్ ఇప్పుడు పొలిట్‌బ్యూరో సభ్యులు అయ్యారని గుర్తుచేశారు.

## ఫేక్ ప్రాపగాండాను తిప్పికొట్టాలి

నిజం గడప డేట్ ముందు అబద్ధం ప్రపంచం చుట్టి వస్తుం ది. బాబాయిని చంపి కత్తి బాబు గారి చేతిలో పెట్టారు. వైసీపీ ఫేక్ ప్రొపగాండాను గట్టిగా తిప్పికొట్టాలి. ఇప్పుడు రోజుకో కుట్రతో వస్తున్నారు. ఇప్పుడు డీఎస్సీ గురించి మాట్లాడుతు న్నారు. సైకో.. నీది టెన్త్ క్లాస్ పేపర్ కొట్టేసిన హిస్టరీ..నాది స్టాన్‌ఫోర్డ్ హిస్టరీ. టీచర్లను లిక్కర్ షాప్ ముందు నిలబెట్టిన హిస్టరీ నీది.. టీచర్లను ట్రైనింగ్ కోసం సింగపూర్ పంపిన హిస్టరీ నాది. 5 సంవత్సరాల్లో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయని హిస్టరీ నీది.. 16,347 టీచర్ పోస్టులు ఒక్కసారిగా భర్తీ చేసిన హిస్టరీ నాది. జాబ్ క్యాలెండర్ అని సాక్షి క్యాలెంటర్ చేతిలో పెట్టిన హిస్టరీ నీది .. 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన హిస్టరీ నాది. ఇక నుంచి మనం గేర్ మార్చాలి. మిషన్ మోడ్‌లో పనిచేయాలి. ప్రతి ఎన్నికలోనూ మనమే గెలవాలి - అదే మన గోల్. ప్రజల్లోకి వెళదాం. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయి. అహంకారం వద్దు. అహంకారం చూపిన వారికి 151 కాస్తా 11 అయింది చూశాం. ప్రజలకు సేవ చేయడం మన ధ్యేయం. మనం అనుకున్నది సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు ముఖ్యం. ఒకే ప్రభుత్వం ఉండటం వల్లే గుజరాత్, ఒడిశా రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ మన బలం. మనకు నమో ఉన్నారు. నమో అంటే నాయుడు, మోదీ. పవనన్న కాంబోతో పోలవరం, విశాఖ రైల్వే జోన్, విశాఖ ఉక్కు, అమరావతి, కర్నూల్ హైకోర్టు బెంచ్ సాధించామని పేర్కొన్నారు.







# 'మహా' సంబురానికి శ్రీకారం

## టీడీపీ జెండా ఆవిష్కరించిన చంద్రబాబు

## స్వర్గీయ ఎన్టీఆర్‌కు ఘననివాళి

అమరావతి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ హైబ్రిడ్ మహానాడు-2026 వేడుకలు మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పార్టీ కేంద్ర కార్యాలయానికి చేరుకుని మహానాడు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తొలుత కార్యాలయం ఆవరణలోని టీడీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. వేదికపై జ్యోతి ప్రజ్వలన చేసి వర్చువల్ విధానంలో మహానాడును ప్రారంభించారు. ఈసారి మహానాడును పూర్తిగా సాంకేతికత ఆధారంగా వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్లను పార్టీ కేంద్ర కార్యాల యంతో అనుసంధానం చేశారు. ప్రతి నియోజకవర్గం నుంచి ఒక క్లస్టర్‌ను టు వే కమ్యూనికేషన్ సిస్టమ్ ద్వారా నేరుగా అనుసంధానిస్తూ నాయకులు, కార్యకర్తలతో మమేకం అవుతున్నారు. కార్యక్రమాన్ని వీక్షించేందుకు ప్రతి క్లస్టర్‌లో భారీ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు.










చైతన్యరథం

# ప్రాసలు..పంచ్‌లు

మంగళగిరి(చైతన్యరథం): తెలుగుదేశం 44 ఏళ్ల ఐడియాలజీ గుర్తు చేస్తూ.. కూటమి ప్రభుత్వ విజయాలు ప్రస్తావిస్తూ..కార్య కర్తలు, నేతలను ఉత్తేజపరుసూ మహానాడులో చంద్రబాబు ప్రసంగం సాగింది. 49 నిమిషాల ప్రసంగంలో 23 నెలల పాలనలో విజయాలు, పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ ఆలోచనలను ఆవిష్క రించారు. పంచ్ డైలాగ్‌లతో వైసీపీ ఆకృత్యాలు, వికృత విధానాలను ఎండగట్టారు. గొడ్డలి పార్టీ విధానాలను ప్రశ్నిస్తూ ప్రాసలు, పంచ్‌లతో ఆలోచింపజేసేలా ప్రసంగం సాగింది.

### ప్రసంగంలో ప్రధాన అంశాలు, వ్యాఖ్యలు

- వర్చువల్ మహానాడు కారణంగా వాహనాల హోరు తగ్గిందే కానీ..మీలో జోష్, హుషారు తగ్గలేదు
- వర్చువల్ మహానాడులో మారింది మీటింగ్ విధానమే కానీ..మహానాడు విధానాలు కాదు
- జాతీయ జెండా దేశానికి గౌరవం..పసుపు జెండా తెలుగు వారికి ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం
- జనరేషన్లు మారాయి.. టెక్నాలజీ మారింది.. ప్రజల ఆలో చనలు మారాయి..కానీ నాటికీ, నేటికీ తెలుగుదేశంపై ప్రజల అభిమానం, ఆదరణ చెక్కుచెదరలేదు
- బెస్ట్ టెక్నాలజీ, నాలెడ్జ్ అందుబాటులోకి తెస్తున్నాం. మీకు నచ్చిన రంగాన్ని ఎంచుకోండి. మీకు నచ్చిన మార్గంలో వెళ్లండి. ఎంప్లాయిగా కాదు ఎంప్లాయర్‌గా.. ఎంట్రప్రెన్యూర్‌గా ఎదగాలి
- If the youth rise, Andhra Pradesh rises యువశక్తిని సమర్థంగా వినియోగించుకుంటే దేశానికి చోదకశక్తి అనేది మా నమ్మకం
- టీడీపీ ఎన్నికల కోసం పనిచేయదు..భవిష్యత్తు తరాల కోసం పనిచేస్తుంది
- వైసీపీకి రాజధానిపై ఒక విధానం లేదు. విజన్ లేదు. విషం కక్కడమే తెలుసు
- ప్రతిపక్షంలో అమరావతికి మద్దతు అన్నారు. అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులుగా మాటమార్చారు. ఇప్పుడు ఓడిపో యి ప్రతిపక్ష హోదా కూడా పోయాక మావిగన్ అంటున్నారు. వీళ్లను ఏమనాలి?
- వాళ్లకు ఒక గోల్ లేదు. అదొక అడ్డగోల్ బ్యాచ్
- రాష్ట్రాభివృద్ధిపై గొడ్డలి వేటుతో జరిగిన నష్టాన్ని ప్రజలకు వివరించాలి, వాళ్ల నైజం గుర్తుచేయాలి
- పేదలకు కావాల్సింది పథకాలు..

గొడ్డలి వేట్లు కాదు

- యువతకు కావాల్సింది ఉద్యోగాలు.. కత్తి పోట్లు కాదు
- రాష్ట్రానికి కావాల్సింది శాంతిభద్రతలు.. జంతుబలితో రక్తాభిషేకాలు కాదు
- రక్తచరిత్ర రాసే వాళ్లు... స్వర్ణాంధ్ర చరిత్రను లిఖించలేరు.. అందుకే గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్
- వేట కొడవళ్ల నుంచి గొడ్డలికి మారడం వాళ్ల విధానం. ఐటీ నుంచి క్వాంటం దిశగా ఎదగడం మన విధానం.. బోత్ ఆర్ నాట్ సేమ్
- వేరే పార్టీ వాళ్లు తప్పులు చేస్తే ప్రజలు వాళ్లు అంతేలే అను కుంటారు. కానీ మన టీడీపీ వాళ్లు సిగ్నల్ జంప్ చేసినా పెద్ద నేరంగా భావిస్తారు. అదీ మన పార్టీ క్రెడిబిలిటీ.




- **అభివృద్ధి కావాలి.. గొడ్డలి వేట్లు కాదు**
- **ఉద్యోగాలు కావాలి.. కత్తి పోట్లు కాదు**
- **శాంతిభద్రతలు కావాలి.. రక్తాభిషేకాలు కాదు**
- **ఉత్తేజభరితంగా చంద్రబాబు ప్రసంగం**
- **క్యాడర్‌లో మరింత జోష్ పెంచుతూ**
- **గొడ్డలి పార్టీకి చురకలంటిస్తూ కౌంటర్**



### పార్టీ కుటుంబంలా
## నాకు అండగా నిలిచింది
### 'కార్యకర్తే అధినేత' తీర్మానంపై కన్నెటి పద్మజ

అమరావతి (చైతన్య రథం): మహానాడు వేదికపై మాట్లాడిన కన్నెటి పద్మజ, ఒక సామాన్య మహిళకు ఈ వేదికపై మాట్లాడే అవకాశం రావడం తన జన్మ ధన్యమైందని పేర్కొన్నారు. ఈ గౌరవం తన ఒక్కదానికే కాదు, గ్రామస్థాయిలో నిస్వార్థంగా సేవ చేస్తున్న వేలాది మంది మహిళా కార్యకర్తలకు దక్కిన గౌరవమని ఆమె అన్నారు. ఇతర పార్టీల్లో కార్యకర్తలను కేవలం జనాలను తరలించడానికో, జెండాలు మోయడానికో వాడుకుంటారని, కానీ తెలుగుదేశం పార్టీలో 'కార్యకర్తే అధినేత' అని ఆమె స్పష్టం చేశారు. ఎన్టీఆర్ కాలంనుంచి నేటి చంద్రబాబు వరకు కార్యకర్తలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నారని, ఆపద వచ్చినప్పుడు గుండెల్లో పెట్టుకుని చూసుకునే ఏకైక పార్టీ టీడీపీ అని ఆమె పేర్కొన్నారు. కార్యకర్త కుటుంబం ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం, అనారోగ్యం వస్తే అండగా నిలబడడం, ప్రమాదం జరిగితే బీమా ద్వారా భరోసా ఇవ్వడం, పిల్లల చదువులకు విద్యా సహాయం అందించడం వంటివి చేస్తున్నారని ఆమె వివరించారు.

2014-19 మధ్య కాలంలో తాను ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు పార్టీ కొండంత అండగా నిలిచిందని, 2016లో పార్టీ నేతల సహకారంతో చంద్రబాబు అపాయింట్‌మెంట్ సాధించి ఒక నాయీ బ్రాహ్మణ కుటుంబానికి రూ.50,000 ఆర్థిక సహాయం ఇప్పించగలిగానని ఆమె నిజజీవిత అనుభవాన్ని పంచుకున్నారు. సామాన్య కార్యకర్త అయినా సరే అధినేతను నేరుగా కలిసి సమస్య చెప్పుకునే అవకాశం టీడీపీలో ఉందని తానే ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. తనను నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శిగా నియమించి గౌరవించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు విజన్, లోకేష్ పవర్, లక్షలాది కార్యకర్తల కష్టం తోడైతే రాబోయే ఎన్నికల్లో టీడీపీ అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# హైబ్రిడ్ మహానాడు రికార్డ్

- **వర్చువల్‌గా 7.5 లక్షల మంది హాజరు**
- **నేతలతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్**
- **మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌పై ప్రస్తావన**
- **తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక మహానాడు**
- **స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపు**




అమరావతి(చైతన్యరథం): తొలిరోజు మహానాడు విజయ వంతంగా ముగిసింది. పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు, క్లస్టర్, యూనిట్, బూత్‌స్థాయి ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు. వర్చువల్‌గా మహానాడు విజయవంతంపై హర్షం వ్యక్తం చేశారు. 7.5 లక్షల మంది తొలిరోజు వర్చువల్ మహానాడుకు హాజరుకావటం రికార్డు అని పేర్కొన్నారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు లోకేష్ చేసిన మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ప్రతిపాదనలపై టెలీకాన్ఫరెన్స్‌లో ప్రస్తావించారు. ఈ సందర్భం గా లోకేష్ ప్రతిపాదనను ఆమోదించాలని నేతలు కోరారు. చంద్రబాబు మాట్లాడుతూ హైబ్రిడ్ విధానంలో మహానాడు నిర్వహించుకుంటున్నాం. 1,875 క్లస్టర్ల నుంచి 7.5 లక్షల మంది వర్చువల్‌గా హాజరయ్యారు. ఇంతమంది కార్యకర్తలు మహానాడులో పాల్గొనటం ఓ చరిత్ర. మహానాడు తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. గొడ్డలి పార్టీ ప్రజా వ్యతిరేఖ వైఖరిని మహానాడు వేదికగా ఎండగట్టారని వివరిం చారు. తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తల ఐక్యతను చూసు కుని గొడ్డలి పార్టీలో ఆందోళన వ్యక్తం అవుతోందన్నారు. కార్య కర్తలుగా ఉన్న వారు నాయకులుగా ఎదిగేందుకు కృషి చేస్తున్నా రని మహానాడు ప్రసంగాల ద్వారా అర్థం అయింది. వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని ఇతరులకు ఆదర్శంగా నిలవా లని పిలుపునిచ్చారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నిక లను సమర్థంగా ఎదుర్కొనేలా ప్రతి కార్యకర్త, నేత సిద్ధం కావాలని సూచించారు. రెండోరోజు మహానాడులో ముఖ్యమైన చర్చలు, తీర్మానాలు జరుగుతాయని వివరించారు. పార్టీ కుటుం బసభ్యులు యాక్టివ్‌గా పాల్గొనాలని తెలిపారు.


మహానాడు




పేదల సేవలో






















చైతన్యరథం

# డిజిటల్ వేదికపై టీడీపీ మహాసంగమం

**లక్షలాదిగా హాజరైన నేతలు, శ్రేణులు: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు**



అమరావతి (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీ మహానాడు-2026 హైబ్రిడ్ విధానంలో అత్యంత వైభవంగా నిర్వహించబడింది. కేంద్ర పార్టీ కార్యాలయంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్లనుంచి నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం కారణంగా దేశవ్యాప్తంగా పొదుపు చర్యలు అమలవుతున్న నేపథ్యంలో ఈసారి మహానాడును డిజిటల్ మాధ్యమంలో నిర్వహించినట్టు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వేదికనుంచి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలతోపాటు అండమాన్ నికోబార్ సహా వివిధ దేశాలనుంచి పార్టీ కేడర్ డిజిటల్‌గా పాల్గొన్నారు. పార్టీ ప్రస్థానాన్ని సమీక్షించుకుని భవిష్యత్తు వ్యూహాలు రూపొందించుకోవడానికి మహానాడు వేదిక ఉపకరిస్తుందని పల్లా పేర్కొన్నారు. దేశంలో అనేక రాజకీయ పార్టీలు పుట్టి కాలగర్భంలో కలిసిపోయినా, టీడీపీ మాత్రం నిత్యచైతన్యంతో నిలదొక్కుకున్న పార్టీ అని ఆయన స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన 23 నెలల్లోనే అన్ని నామినేటెడ్ పదవులూ కార్యకర్తలకు అందించామని, ముఖ్యమంత్రి చంద్రబాబు 2047నాటికి ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రగా మార్చే విజన్‌తో ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు.

## మంత్రి లోకేష్ నిర్ణయంతో

# మహిళల్లో కొత్త ఆశలు

**వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు**



అమరావతి (చైతన్య రథం): మహానాడులో మంత్రి నారా లోకేష్ చేసిన ప్రకటన చారిత్రాత్మకం. రాజకీయాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని తీర్మానం చేయడం సాధారణ విషయం కాదు. అది మహిళల సాధికారతపై ఉన్న నిజమైన నిబద్ధతకు నిదర్శనమని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. దేశంలో ఎంతోమంది నాయకులు మహిళల గురించి మాట్లాడతారు, కానీ ఇలాంటి ధైర్యమైన నిర్ణయం తీసుకునే దమ్ము, సంకల్పం ఉన్న నాయకుడు మంత్రి లోకేష్ అని గర్వంగా చెబుతున్నానని తెలిపారు. "పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకున్నా... బిల్లు పాస్ అయినా కాకపోయినా తెలుగుదేశం పార్టీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మంత్రి లోకేష్ ప్రకటించడం ఆయన గొప్ప నాయకత్వానికి నిదర్శనం. మహిళలపట్ల గౌరవం, వారికి రాజకీయంగా సమానావకాశాలు కల్పించాలనే ఆలోచన ఆయనలో ఎంత బలంగా ఉందో ఈ నిర్ణయం చెబుతోంది. నాయకుడు అంటే పదవి కాదు... సమాజానికి దిశా నిర్దేశం చేసే వ్యక్తి. ఆ లక్షణాలు మంత్రి లోకేష్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. మహిళల గౌరవం కోసం, వారి భవిష్యత్తు కోసం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చరిత్ర సృష్టిస్తుంది. యువ నాయకత్వం అంటే ఏమిటో, మహిళలపట్ల నిబద్ధత ఎలా ఉండాలో దేశానికే ఆదర్శంగా నిలిచేలా మంత్రి లోకేష్ ముందుకు సాగుతున్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ మహిళల అభ్యున్నతికి కట్టుబడి ఉంటుంది. ఇప్పుడు యువ నాయకులు మంత్రి లోకేష్ నాయకత్వంలో ఆ సంకల్పం మరింత బలప డింది. భవిష్యత్తులో మహిళలకు రాజకీయాల్లో మరింత ప్రాధాన్యం కల్పించే దిశగా ఇది గొప్ప ముందడుగు" అని మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

## మహానాడులో దివంగత నేతలు,

# కార్యకర్తలకు ఘన నివాళులు

**44ఏళ్ల ప్రస్థానంలో కార్యకర్తలే ప్రాణాధారమన్న ప్రణవ్**



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో పార్టీ కోసం అంకితభావంతో పాటుపడి దివంగతులైన నాయకులకు, కార్యకర్తలకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉడా చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ 44 ఏళ్ల ప్రస్థానంలో కార్యకర్తలే పార్టీకి ప్రాణాధారమని కొనియాడారు.

క్రమశిక్షణకు, అంకితభావానికి, నీతి నిజాయితీకి మారుపేరు టీడీపీ కార్యకర్తలని ప్రణవ్ గోపాల్ అభివర్ణించారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై పోరాడటం, అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాభివృద్ధి కోసం శ్రమించడం కార్యకర్తల విశిష్ట లక్షణమని ఆయన పేర్కొన్నారు. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) సామాన్య కార్యకర్తలను గుర్తించి గౌరవించేవారని, ఆ సంప్రదాయాన్ని నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లు కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. సామాన్య కార్యకర్తలను గుర్తించి వారికి ఎమ్మెల్యే, ఎంపీ వంటి కీలక పదవులు కట్టబెడుతున్నారని ఆయన వివరించారు.

నిరంతరం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన అనేకమంది నాయకులు, కార్యకర్తలను పార్టీ కోల్పోయిందని ఆయన విషాదం వ్యక్తం చేశారు. ఉన్నం హనుమంతరాయ చౌదరి, గుండా అప్పలసూర్యనారాయణ, నూతలపాటి నాగభూషణం, రాజాసాకిదేవి ప్రసన్న అప్పలనరసింహారాజు, పల్లా సింహాచలం, తమ్మినేని మోహన్‌రావు తదితర దివంగత నేతలకు, కార్యకర్తలకు మహానాడు వేదికగా ఘన నివాళులు అర్పించినట్లు ప్రణవ్ గోపాల్ తెలిపారు.

## డ్వాక్రా నుంచి దీపం వరకు..

# మహిళా సాధికారతలో టీడీపీ ప్రయాణంపై మీరా నేతాజీ



అమరావతి (చైతన్య రథం): మహానాడు వేదికపై క్యాడర్ మీరా నేతాజీ మాట్లాడుతూ 1983లో ఎన్టీఆర్ ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి చరిత్ర సృష్టించారని గుర్తు చేశారు. బ్యాంకుకు వెళ్లాలంటే భయపడిన మహిళలు నేడు కోట్ల టర్నోవర్ చేసే స్థాయికి చేరారని, ఇందుకు డ్వాక్రా సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, సీఐఎఫ్, స్త్రీనిధి, ఉన్నతి పథకాలు తోడ్పడ్డాయని వివరించారు. గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న మహిళలను సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చిన ప్రభుత్వం, పునర్విక అనే చిన్నారికి రూ.6 కోట్ల సహాయం చేసిన మంత్రి నారా లోకేష్, పీవీ సింధుకు గ్రూప్-1 స్థాయి గౌరవం, మహిళా క్రికెటర్ శ్రీచరణికి రూ.2.5 కోట్ల ఆర్థిక ప్రోత్సాహకం అందించిన ఘటనలు టీడీపీ మహిళా అభివృద్ధి నిబద్ధతకు నిదర్శనాలని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో 22మంది మహిళా ఎమ్మెల్యేలకు అవకాశం కల్పించడం, మహిళల పేరు మీద ఇంటి పట్టాలు ఇవ్వడం టీడీపీ ప్రత్యేకత అని మీరా నేతాజీ కొనియాడారు.

# అభివృద్ధి, సంక్షేమంలో టీడీపీ ముందంజ

**జాతీయ కార్యదర్శి నివేదికలో ఎంపీ బైరెడ్డి శబరి**



అమరావతి (చైతన్యరథం): మహానాడు వేదికపై జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నివేదికను ఎంపీ బైరెడ్డి శబరి సమర్పించారు. ఐదేళ్లు తమను అణచివేయాలని చేసిన ప్రయత్నాలకు టీడీపీ ధీటుగా సమాధానమిచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కూటమిగా ఎన్నికలకు వెళ్లి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని శబరి.. జాతీయ కార్యదర్శి నివేదికలో ప్రస్తావించారు. సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని, తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం 2.0 పథకాలు సఫలమయ్యాయని శబరి పేర్కొన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు వేస్తున్నామని, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో భారీ పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. ప్రత్యర్థుల దుష్ప్రచారాన్ని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు తిప్పికొట్టాలని, నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆమె కార్యకర్తలకు పిలుపిచ్చారు.

# మాటల్లో కాదు, చేతల్లో 'సాధికారత'!

**మహానాడులో మహిళా సాధికారతపై గంట్యాడ**



అమరావతి (చైతన్య రథం): టీడీపీ మహానాడు-2026లో మహిళా సాధికారత కీలకాంశంగా చర్చకు వచ్చింది. తెలుగుదేశం పార్టీ సాధించిన మహిళా సాధికారతపై పొలిట్‌బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి మాట్లాడుతూ, మహిళలను గౌరవించి, అవకాశాలు కల్పించి, ఆత్మస్థైర్యమిచ్చిన పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీయేనని గుర్తు చేశారు. మహిళా సాధికారతను చేతల్లో చూపించిన ఘనత టీడీపీదేనని, అందుకు నిలువుటద్దం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఆమె కొనియాడారు. స్వర్గీయ ఎన్టీఆర్ తిరుపతిలో దేశంలోనే తొలి మహిళా విశ్వవిద్యాలయం పద్మావతి యూనివర్సిటీ స్థాపించారని, మహిళలకు సమాన ఆస్తి హక్కు కల్పించారని, స్థానిక సంస్థల్లో 9 శాతం రిజర్వేషన్లు, వితంతు పింఛన్ పథకాలు ప్రవేశపెట్టారని ఆమె గుర్తు చేశారు. మహిళా కమిషన్‌ను ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుదని ఆమె పేర్కొన్నారు. మహిళా సాధికారతపై ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ.. కావలి ప్రతిభా భారతిని దేశంలోనే తొలి దళిత మహిళా అసెంబ్లీ స్పీకర్‌గా చేసిన ఘనత తెలుగుదేశానిదే అన్నారు. దీపం పథకం ద్వారా మహిళలకు వంటింటి కష్టాలు తీర్చామని, ఎంఎస్ఎంఈలో 35 శాతం ప్రత్యేక రాయితీ ద్వారా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామని, శక్తి యాప్, వన్ సెంటర్, శక్తి సదనాల ద్వారా మహిళలకు రక్షణ కల్పిస్తున్నామని వివరించారు. చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు పలికామని ఆమె గుర్తు చేశారు.

# మహిళా రిజర్వేషన్లు టీడీపీ చలవే

**ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి**



అమరావతి (చైతన్య రథం) టీడీపీ మహానాడులో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవిరెడ్డి మహిళా రిజర్వేషన్ అంశంపై వివరంగా మాట్లాడారు. చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ కల్పించే నారీ శక్తి వందన్ అధినియం భారత ప్రజాస్వామ్య చరిత్రలో మహిళా సాధికారతకు చారిత్రాత్మక మైలురాయి అని అభివర్ణించారు. ఇది కేవలం సంఖ్యాపరమైన మార్పు కోసం కాదు, దేశ విధానాల్లో మహిళల స్వరం బలంగా వినిపించేందుకు తెచ్చిన గొప్ప సంస్కరణ అని ఆమె అన్నారు. 1996లో దేవెగౌడ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లునుంచి ఎన్డీయే ప్రభుత్వం అమలు చేసిన మహిళా బిల్లు వరకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ సంపూర్ణ మద్దతు ఇస్తూనే వచ్చిందని ఆమె గుర్తు చేశారు. జీడీపీలో మహిళల వాటా ప్రస్తుతం 18 శాతంగా చూపిస్తున్నారని, అసంఘటిత రంగంలో మహిళల శ్రమను కూడా లెక్కిస్తే ఆ వాటా 30 శాతానికి పైగా పెరుగుతుందని ఆమె వివరించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ తరపున 33 శాతం మహిళా అభ్యర్థులను నిలబెడతామని నారా లోకేష్, చంద్రబాబు ప్రకటించినందుకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.






# కార్యకర్తలే రథసారథులు!

- వారి అభీష్టం మేరకే ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు టిక్కెట్లు
- కార్యకర్తల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం
- రూ.5 లక్షలతో బీమా రక్షణ
- టీడీపీ పొలిటికల్ యూనివర్శిటీ
- సామాన్య కార్యకర్తలకు రాజకీయ ఉద్దండులుగా తర్ఫీదు
- కార్యకర్తే అధినేత'పై మహానాడులో మంత్రి సవిత
- సవిత ప్రసంగంపై సీఎం చంద్రబాబు అభినందనలు
- పార్టీకి మంత్రి సవిత రూ.50 లక్షల విరాళం



మంగళగిరి (చైతన్య రథం): టీడీపీలో కార్యకర్తలే రథసారథులని, వారి అభీష్టం మేరకే ఎంపీ, ఎమ్మెల్యేల అభ్యర్థులను ఖరారు చేస్తారని రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. కార్యకర్తను బాధ్యతాయుతమైన పౌరుడిగా, ప్రజా సమస్యల పరిష్కారంలో సుశిక్షితుడైన, క్రమశిక్షణ కలిగిన సైనికుడిగా టీడీపీ అధిష్టానం తీర్చిదిద్దితే... గొడ్డలి పార్టీ తమ పార్టీ కార్యకర్తలను సంఘ విద్రోహశక్తులుగా తయారు చేస్తోందంటూ వైసీపీపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ హైబ్రీడ్ మహానాడు సందర్భంగా 'కార్యకర్తే అధినేత' అంశంపై తీర్మానం సందర్భంగా ఆమె మాట్లాడారు. తెలుగుజాతి అభ్యున్నతికి, యువత, కార్మిక, కర్షకుల కోసం అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. పార్టీని నెలకొల్పిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. ఆనాటి అగ్రవర్ణాల దురహంకారాన్ని నిలదీస్తూ, అణగారిన వర్గాలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించారన్నారు. ఎన్.టి.ఆర్. అంటే మూడు అక్షరాలు మాత్రమే కాదని, బడుగు, బలహీన వర్గాలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చిన మంత్రాక్షరాలని కొనియాడారు. దేశానికి స్వాతంత్ర్యం 1947లో వస్తే, రెండు తెలుగు రాష్ట్రాలకు అన్న ఎన్టీఆర్ రాకతో సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఎన్టీఆర్ సీఎం చంద్రబాబునాయుడు, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ భుజానకెత్తుకుని పార్టీని మరింత బలంగా ముందుకు తీసుకెళుతున్నారన్నారు.

### క్యాడరే నిర్ణయమే ఫైనల్

కార్యకర్తే అధినేత అని నిరూపించిన పార్టీ తెలుగుదేశమని మంత్రి సవిత స్పష్టం చేశారు.తెలుగుదేశం పార్టీని నడిపేది కార్యకర్తలేనని, ఐవీఆర్ సర్వేలో వారు మెచ్చిన నాయకులకే ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా అవకాశం లభిస్తుందని తెలిపారు. సామాన్య కార్యకర్తలను ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, మంత్రులుగా, పొలిట్‌బ్యూరో సభ్యులుగా, కేంద్ర మంత్రులుగా, చైర్మన్‌లుగా ఎదిగే అవకాశం టీడీపీ మాత్రమే కల్పిస్తోందన్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకే సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ అగ్రతాంబూలం వేస్తున్నారన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన కార్యకర్తలకు మాత్రమే రాబోయే ఏ ఎన్నికల్లోనైనా ప్రాధాన్యం ఇస్తామని ఇప్పటి మంత్రికే నారా లోకేశ్ తేల్చి చెప్పారని మంత్రి సవిత తెలిపారు.

### టీడీపీ పొలిటికల్ యూనివర్శిటీ

తెలుగుదేశం పార్టీ ఓ పొలికల్ యూనివర్శిటీ అని, పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకూ ఎంతోమందిని రాష్ట్ర మంత్రులుగా, కేంద్ర మంత్రులు, ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, జిల్లా పరిషత్ చైర్మన్‌లుగా తీర్చిదిద్దందన్నారు. విజయనగరం జిల్లా గజపతినగరానికి చెందిన ఒక సామాన్య కార్యకర్త అయిన శ్రీదేవికి పొలిట్‌బ్యూరో సభ్యురాలిగా అవకాశం కల్పించిందన్నారు. మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు లాంటి కార్యకర్తలెందరికో రాజకీయ ప్రాధాన్యమిచ్చారన్నారు. కార్యకర్తలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ట్రిపుల్ ఈ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. పార్టీ అభ్యున్నతికి నిరంతరం కృషి చేసే కార్యకర్తకు ప్రమాదం జరిగితే, ఆ కుటుంబం రోడ్డున పడకుండా ఉండేలా రూ.5 లక్షల ప్రమాద బీమాను పార్టీపరంగా అందిస్తోందన్నారు. మహిళా సాధికారతకు మొట్టమొదటిసారి ప్రాధాన్యమిచ్చిన పార్టీ టీడీపీయేనన్నారు. మహిళలకు ఆస్తుల్లో వాటా కల్పించడంతో పాటు మహిళా యూనివర్శిటీని అన్న ఎన్టీఆర్ స్థాపించారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు మహిళా పక్షపాతి అని అన్నారు. దీపం పథకాలు, స్త్రీ శక్తి, తల్లికి వందనం వంటి పథకాలను శ్రీకారం చుట్టి మహిళాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేశ్ సైతం మహిళలను అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు.

### మంత్రి సవితకు చంద్రబాబు అభినందనలు


కార్యకర్తే అధినేత తీర్మానం సందర్భంగా మంత్రి సవిత ప్రసంగం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న హైబ్రిడ్ మహానాడు కార్యక్రమానికి హాజరైన కార్యకర్తల్లో జోష్ నింపింది. టీడీపీలో కార్యకర్తల అభ్యున్నతి, వారికిచ్చే ప్రాధాన్యంతో పాటు వైసీపీలో కార్యకర్తలను ఎలా వాడుకుంటున్నది మంత్రి సవిత వివరించిన తీరుపై సభలో హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి. ప్రసంగం పూర్తికాగానే మంత్రి సవితను పిల్చి సీఎం చంద్రబాబునాయుడు తన పక్కనే కూర్చోండబెట్టుకుని అభినందించారు.

### పార్టీకి మంత్రి సవిత రూ.50 లక్షల విరాళం

పార్టీ అభివృద్ధికి మహానాడు వేదికగా పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు విరాళాలు ప్రకటించారు. మంత్రి సవిత రూ.50 లక్షల విరాళం అందజేసినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు.

# బీసీల అభివృద్ధి.. అభ్యున్నతి తెలుగుదేశంతోనే

- ఎన్టీఆర్ రాకతోనే బీసీలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక తోడ్పాటు
- బీసీలకు అసలైన స్వాతంత్ర్యం కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదే
- గత ఐదేళ్లు బీసీలను అణచివేయడమే లక్ష్యంగా జగన్ పాలన సాగింది
- మహానాడు వేదికపై బీసీ సంక్షేమ తీర్మానాన్ని బలపర్చిన మంత్రి కొల్లు రవీంద్ర



మంగళగిరి (చైతన్య రథం): బడుగు బలహీన వర్గాల ప్రజలకు అసలైన స్వాతంత్ర్యం తెలుగుదేశం పార్టీ ఏర్పాటుతోనే సాధ్యమైందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బీసీ సంక్షేమం తీర్మానాన్ని మహానాడు వేదికపై బలపర్చారు. మంత్రి మాట్లాడుతూ.. మహానాడు రాజకీయ ప్రసంగాల వేదిక కాదు. రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే మహోన్నత స్థానం. అప్పటి వరకు బ్యాక్ వార్డ్ క్లాసెస్‌గా పిలుస్తూ అణచివేతకు గురవుతున్న బీసీలను సమాజానికి బ్యాక్ బోన్ క్లాసెస్ అని గుర్తించి, వెన్నుతట్టి ప్రోత్సహించింది తెలుగుదేశం పార్టీ, అన్న నందమూరి తారక రామారావు గారేనన్నారు.

నాడు సమాజాన్ని వేధిస్తున్న కరణం, మున్సబు, పటేల్ పట్వారీ వ్యవస్థలను రద్దు చేసి బాంచన్ దొర అనే సంప్రదాయాన్ని రద్దు చేసి బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 20శాతం రిజర్వేషన్లు కల్పించి సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జెడ్పీటీసీలుగా, ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో మంత్రులగా అవకాశాలిచ్చారు. అయ్యన్న పాత్రుడు, యనమల రామకృష్ణుడు, కింజరాపు ఎర్రన్నాయుడు, కె.ఇ.కృష్ణ మూర్తి లాంటి తొలితరం బీసీ నాయకత్వాన్ని తయారు చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలోనూ దాదాపు 8 మంది బీసీలకు మంత్రి పదవులిచ్చారు. అత్యంత కీలకమైన వ్యవసాయం, మైన్స్, ఎక్సైజ్, రెవెన్యూ, వైద్యారోగ్యం, గృహ నిర్మాణం, కార్మిక సంక్షేమం, ఎంఎస్ఎంఈ శాఖలను కింజరాపు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, వాసంశెట్టి శుభాష్, సవిత, కొండపల్లి శ్రీనివాస్‌లాంటి మలితరం బీసీ నాయకులకిచ్చారు. తెలుగుదేశం పార్టీలో అత్యున్నత పొలిట్ బ్యూరోలో 8మందికి, పార్లమెంటు అధ్యక్షులుగా పదిమందికి అవకాశం కల్పించారన్నారు.

బీసీల బతుకులు మారాలంటే చదువు చేరువ చేయాలని భావించిన చంద్రబాబు నాయుడు రెసిడెన్షియల్ స్కూల్స్, స్టడీ సర్కిల్స్, విద్యోన్నతి, విదేశీ విద్య లాంటి పథకాలు అమలు చేశారు. స్వయం ఉపాధి రుణాలు అందించి ఆర్థికంగా ఎదిగేలా తోడ్పాటు అందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 20 శాతం రిజర్వేషన్లను 34 శాతానికి పెంచారు. చరిత్రలో తొలిసారిగా బీసీ సబ్ ప్లాన్ తీసుకొచ్చారు. నామినేటెడ్ పదవుల్లోనూ ప్రాధాన్యమిస్తూ.. టీటీడీ, ఏపీఐఐసీ లాంటి ప్రఖ్యాత సంస్థలకు ఛైర్మన్లుగా బీసీలను నియమించారు.

మాయమాటలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి.. బీసీలపై అరాచకమే తన జీవిత లక్ష్యం అన్నట్లుగా వ్యవహరించారు. జింకా వెంకట నరసయ్య అనే బీసీ నేతను హత్య చేసి, అతని ఆస్తుల్ని కబ్జా చేయడంతో జగన్ రెడ్డి కుటుంబ ప్రస్థానం ప్రారంభమైంది. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అదే వైఖరి అనుసరించారు. బీసీలపై కక్ష గట్టి రిజర్వేషన్లను 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించారు. ప్రశ్నిస్తే కేసులు.. ఎదురిస్తే దాడులు, నిలదీస్తే నరికివేతలు అనేంతలా కిరాతకానికి పాల్పడ్డారు. తోట చంద్రయ్యను నడిరోడ్డుపై పీక కోసి చంపారు. అమర్నాథ్ గౌడ్‌పై పెట్రోల్ పోసి తగులబెట్టారు. బీసీ నాయకత్వాన్ని అణచివేసే లక్ష్యంతో.. అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు, అయ్యన్న పాత్రుడు లాంటి సీనియర్లపై తప్పుడు కేసులు పెట్టారు. నాపై తప్పుడు కేసు పెట్టి 54 రోజులు జైల్లో పెట్టారు.

యువగళం పాదయాత్ర బీసీల్లో భరోసా నింపింది. బీసీ రక్షణ చట్టం అమలు చేస్తామని ప్రకటనతో బీసీలకు ధైర్యం వచ్చింది. ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే బీసీ రక్షణ చట్టానికి ప్రాణం పోశారు. నామినేటెడ్ పదవుల్లో 34 శాతం బీసీలకు కేటాయించారు. కల్లుగీత కార్మికులకు మద్యం షాపులు, బార్లలో 10 శాతం కేటాయించారు. వడ్డెర్లకు క్వారీల్లో 15 శాతం కేటాయించి సీనరేజిలో 50 శాతం సబ్సిడీ ప్రకటించారు. జగన్ రెడ్డి రద్దు చేసిన ఆదరణ పథకాన్ని రూ.1000 కోట్లతో ప్రారంభించాం. నాయీ బ్రాహ్మణులకు, నాయీ బ్రాహ్మణులకు 200 యూనిట్లు, చేనేతల మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రకటించారు. జగన్ రెడ్డి కుట్రపూరితంగా తీసుకొచ్చిన జీవో నెం.217 రద్దు చేసి మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపారు. వేట నిషేధ భృతిని 1.30 లక్షల కుటుంబాలకు అందిస్తున్నారు. తమిళనాడు నుండి వచ్చే బూట్ల సమస్యను దగ్గరుండి పరిష్కరించడమే కాకుండా.. రూ.220 కోట్లతో 200 మెకనైజ్డ్ బోట్స్ కొనుగోలు చేసి అందిస్తామని హామీ ఇచ్చారు. సొసైటీల ద్వారా బీసీ వర్గాలకు స్వయం ఉపాధి రుణాలు అందించేందుకు సన్నాహాలు చేపట్టారు. ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీ యువతకు అవకాశాలు కల్పిస్తున్నారు. అనునిత్యం బీసీలకు అండగా నిలుస్తూ.. బీసీలను భుజానికెత్తుకుని కాపాడుకునే పార్టీ కార్యకర్తగా ఉన్నందుకు ఎంతో గర్వంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## మహిళ ఓటు బ్యాంకు కాదు

# సమాజానికి శక్తి: బండారు శ్రావణి



అమరావతి (చైతన్య రథం): టీడీపీ మహానాడు-2026లో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ, మహిళలను కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా సమాజానికి శక్తిగా గుర్తించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. మహిళల ఉన్నత విద్య కోసం అన్న ఎన్టీఆర్ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించి, ఆడబిడ్డలకు చదువు హక్కు అని చాటి చెప్పారని గుర్తు చేశారు. 1986లో ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి, అమ్మాయి అంటే భారం కాదు, కుటుంబ వారసత్వమని నిరూపించారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ 9 శాతం రిజర్వేషన్ ఇవ్వగా, అదే స్ఫూర్తితో చంద్రబాబు 33 శాతం రిజర్వేషన్ అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. గ్రామీణ మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా పొదుపులు చేస్తూ, సీఐఎఫ్, స్త్రీనిధి, ఉన్నతి వంటి పథకాల ద్వారా రుణాలు పొంది ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం అవుతున్నారని ఆమె వివరించారు. ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే చంద్రబాబు విజన్-2047 లక్ష్యమని, 'వన్ ఫ్యామిలీ -వన్ ఎంటర్‌ప్రెన్యూర్' అనేది కేవలం నినాదం కాదు, నాయకుని లక్ష్య సాధన అని ఆమె స్పష్టం చేశారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ విద్యా సహాయం అందిస్తున్నారని, స్త్రీ శక్తి అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి పునాది అని ఈ మహానాడు స్పష్టం చేస్తోందని ఆమె ముగించారు.




చైతన్యరథం

## సూపర్ సిక్స్ పథకాలను ఓర్వలేకే

# గొడ్డలి పార్టీ దుష్ప్రచారం

**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రారంభమైన మహానాడు వేదికపై కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడారు. 'తెలుగుదేశం పార్టీ సూపర్ పవర్.. ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను చూసి ఓర్వలేకే గొడ్డలి పార్టీ దుష్ప్రచారం చేస్తోంది. ఏ పేదవాడి ఇంటికి వెళ్లి చూసినా సూపర్ సిక్స్ పవర్ తెలుస్తుంది. ప్రతినెలా ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ అందజేస్తున్న సమయంలో వాళ్ల కళ్లల్లో ఆనందం చూస్తే అర్థమవుతుంది. ప్రతి విద్యార్థికీ 'తల్లికి వందనం' ద్వారా రూ.15వేలు ఇస్తున్నాం. 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు 67.27 లక్షల మందికి రూ.10,090 కోట్లు ఆర్థిక సాయం అందజేశాం. గత ప్రభుత్వం 42 లక్షల మందికి ఈ పథకం అందజేసింది. "అన్నదాత సుఖీభవ" కింద 46.85 లక్షల రైతులకు రూ.8,985 కోట్ల ఆర్థిక సాయం అందించి వారి కుటుంబాలకు అండగా నిలిచాం. రైతులకు ఏడాదికి రూ.20వేల సాయం... వ్యవసాయ పెట్టుబడుల కోసం మూడు విడతల్లో నేరుగా ఖాతాల్లో జమ చేస్తున్నాం. "దీపం-2" ద్వారా ఇప్పటికే 4 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్లు అందజేశాం. "స్త్రీశక్తి" పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో 63కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి మహిళా సాధికారతకు పెద్దపీట వేశాం. "యువగళం" ద్వారా రాష్ట్రానికి రూ.23లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి సుమారు 24 లక్షల ఉద్యోగ అవకాశాల సృష్టికి బాటలు వేశాం. డీఎస్సీ నియామకాలు, పరిశ్రమల విస్తరణ, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా యువతకు భవిష్యత్‌పై నమ్మకం కల్పిస్తున్నాం' అన్నారు.

# గంజాయాంధ్రప్రదేశ్ నుంచి డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ వైపు



అమరావతి (చైతన్య రథం): మహానాడులో క్యాడర్ సి చైతన్య మాట్లాడుతూ ఏ దేశ భవిష్యత్తైనా ఆ దేశ యువత, విద్యార్థులపై ఆధారపడి ఉంటుందని, యువతను దేశ సంపదగా భావించిన దూరదృష్టి నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైటెక్ విప్లవానికి నాంది పలికిన చంద్రబాబు ఐటీ, సెజ్‌లు, పారిశ్రామికరంగాల అభివృద్ధితో లక్షలాది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించారని ఆయన వివరించారు.

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం రాక్షస పాలనను చూసిందని, గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యం విచ్చలవిడిగా పెరిగాయని ఆయన తీవ్రంగా ఆరోపించారు. జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్‌ను 'గంజాయాంధ్రప్రదేశ్'గా మార్చి యువత భవిష్యత్తు నాశనం చేశారని ఆయన అన్నారు. ఒకే కుటుంబంలో కల్తీ మద్యంతో భర్తను, గంజాయి మత్తుతో కుమారుడిని కోల్పోయిన దుర్భర పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌లో పట్టుబడ్డ రూ.9 వేల కోట్ల హెరాయిన్ కేసు మూలాలు విజయవాడలో బయటపడ్డాయని, విశాఖపట్నం పోర్ట్‌లో బ్రెజిల్ నుంచి వచ్చిన 25 వేల కేజీల డ్రగ్స్ దేశాన్ని షాక్‌కు గురిచేసిందని, సంధ్య ఎక్స్‌పోర్ట్స్ డ్రగ్స్ కేసుపై దేశవ్యాప్తంగా చర్చ జరిగిందని ఆయన వివరించారు. తాడేపల్లి సమీపంలో గంజాయి మత్తులో దళిత బాలిక హత్య రాష్ట్రాన్ని కలచివేసిందని, కావలిలో 8 ఏళ్ల చిన్నారి హత్య ఘటన ప్రజలను భయాందోళనకు గురిచేసిందని ఆయన గుర్తు చేశారు. రంపచోడవరంలో కృష్ణారెడ్డి 300 కేజీల గంజాయితో పట్టుబడిన కేసులో విచారణ కూడా జరిపించింది జగన్ రెడ్డే అని ఆయన నిందించారు. నేరస్తులకు అండగా నిలిచిన పాలనగా వైసీపీ ప్రభుత్వం చరిత్రలో మిగిలిపోయిందని, యువతను కాపాడి భవిష్యత్తు నిర్మించేది అభివృద్ధి పాలనేనని, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన ముగించారు.

# తెలంగాణలో పటేల్-పట్వారీ వ్యవస్థ రద్దు నుంచి

***నేటి వరకు టీడీపీ అనుబంధం: అరవింద్ కుమార్ గౌడ్***

అమరావతి (చైతన్య రథం): టీడీపీ మహానాడులో తెలంగాణ నేత అరవింద్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి తెలంగాణతో ప్రత్యేకమైన అనుబంధం ఉందని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్టీఆర్ టీడీపీని స్థాపించిన తర్వాత బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వచ్చిన మార్పులే పార్టీ ప్రభావానికి నిదర్శనమని ఆయన అన్నారు. తెలంగాణలో పటేల్-పట్వారీ వ్యవస్థను రద్దు చేసి బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు ఎన్టీఆర్ అని ఆయన గుర్తు చేశారు. గుడిసెల్లో జీవించిన సాధారణ ప్రజలను కూడా మంత్రులస్థాయికి తీసుకెళ్లిన ఘనత తెలుగుదేశం పార్టీకే చెందుతుందని ఆయన పేర్కొన్నారు. నేడు తెలంగాణ ఆర్థికంగా బలంగా నిలవడానికి టీడీపీ పాలనలో వేసిన పునాదులే కారణమని, రాష్ట్ర విభజన తర్వాత సంక్షోభంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని ఆయన వివరించారు. తెలంగాణలో మళ్లీ టీడీపీ అధికారంలోకి రావాలని కార్యకర్తలు, ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారని ఆయన ముగించారు.



## భర్తను కోల్పోయినా.. పార్టీయే

# కుటుంబంలా అండగా నిలిచింది

**'కార్యకర్తే అధినేత' తీర్మానంపై సూదిమళ్ల సునీత**



అమరావతి (చైతన్య రథం): మహానాడు వేదికపై మాట్లాడిన మహిళా కార్యకర్త సూదిమళ్ల సునీత తన వ్యక్తిగత అనుభవాన్ని హృదయ విదారకంగా వివరించారు. ప్రమాదం కారణంగా కొన్నేళ్లుగా ఇంట్లోనే జీవనం సాగిస్తున్న తన భర్త గ్రామపార్టీ, మండల పార్టీ అధ్యక్షుడిగా పని చేశారని ఆమె తెలిపారు. భర్తకు ప్రమాదం జరిగినప్పుడు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వెంటనే స్పందించి ధైర్యం చెప్పారని, పార్టీ భరోసా కల్పించినా భర్త చనిపోయారని ఆమె బాధగా చెప్పారు. నేడు నేతలను చూసి దండేసి దండం పెట్టే రోజుల్లోనూ బోడె ప్రసాద్ తమకు అండగా నిలిచారని, భర్త దహనసంస్కారాలను ఘనంగా జరిపించారని ఆమె కృతజ్ఞతగా చెప్పారు. అన్ని విధాలా ఆర్థిక సహాయం చేయడమే కాకుండా, తన కూతురి చదువు ఖర్చులు కూడా పార్టీ తరపున సాయం చేశారని ఆమె వివరించారు. తెలుగుదేశం పార్టీ కుటుంబంలా అండగా నిలిచిందని, చంద్రబాబుతో ఫోటో దిగే అవకాశం తన భర్తకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని, కార్యకర్తలకు ఇంతటి గౌరవం ఏ పార్టీలోనూ దక్కదని ఆమె అన్నారు.

# మహిళా సాధికారతకు తెలుగుదేశం కృషి

**వైసీపీ ప్రభుత్వ వేధింపులను ఎదిరించి నిలిచిన మహిళా కార్యకర్త కప్పిర రేవతి**



అమరావతి (చైతన్య రథం): మహానాడు వేదికపై నెల్లూరు మహిళా కార్యకర్త కప్పిర రేవతి మాట్లాడుతూ మహిళలను చట్టసభలకు పంపి గౌరవం కల్పించిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. స్త్రీకి అవకాశాలు కల్పిస్తే శక్తిగా ఎదిగి కుటుంబానికి అండగా నిలుస్తుందని చంద్రబాబు భావించారని, స్త్రీ శక్తి ద్వారా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి మహిళా సాధికారతకు కృషి చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో మహిళలను వంచించారని, హామీలు అమలు చేయకుండా మోసం చేశారని ఆమె తీవ్రంగా ఆరోపించారు. నెల్లూరులో మహిళా కార్యకర్తగా పని చేస్తున్న తన భర్తపై గత ప్రభుత్వం 23 కేసులు పెట్టి వేధించారని, తనపై 16 కేసులు పెట్టి కొట్టి వేధించారని ఆమె వెల్లడించారు. ఆ బాధను చంద్రబాబు గుర్తించి తనకు అండగా నిలిచారని ఆమె కృతజ్ఞతలు తెలిపారు. జగన్ సొంత పులివెందులలో మహిళపై అత్యాచారం జరిగినా చర్యలు లేవని, అదే నేడు రాష్ట్రంలో మహిళలపై ఎలాంటి అఘాయిత్యాలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటున్నారని ఆమె వివరించారు. పునర్విక అనే బాలికకు రూ.6 కోట్లు ఇచ్చి రక్షణగా నిలిచిన లోకేష్‌ను ఆమె అభినందించారు. నెల్లూరులో ప్రసన్నకుమార్ రెడ్డి అనే వ్యక్తిని ఎదిరించేందుకు ఉక్కు మహిళ ప్రశాంతి రెడ్డిని నియమించిన చంద్రబాబు చొరవను, మహిళా కాంట్రాక్టర్‌గా తనకు అవకాశం కల్పించిన చంద్రబాబు, లోకేష్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

## స్త్రీ శక్తిని ప్రధాన థీమ్‌గా తీసుకోవడం చారిత్రాత్మక అంశం



**- తెలుగు మహిళ పాలడుగు వినీల**

మంగళగిరి (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో తొలిరోజు మహిళా సాధికారత, స్త్రీ శక్తి అభివృద్ధి అంశాలపై తెలుగు మహిళ విభాగం నాయకురాలు పాలడుగు వినీల.. మహిళల సమస్యలు, గత వైసీపీ పాలనలో మహిళలపై జరిగిన అన్యాయాలు, ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రస్తావించారు. మహానాడులో స్త్రీ శక్తిని ప్రధాన థీమ్‌గా తీసుకోవడం చారిత్రాత్మక అంశమన్నారు. మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడమే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమన్నారు. ఎన్టీఆర్ మహిళలకు సమాన ఆస్తి హక్కు కల్పించి మహిళా శక్తికి పునాది వేశారన్నారు. "డ్వాక్రా సంఘాలద్వారా మహిళా శక్తిని మరింత బలోపేతం చేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు. వైసీపీ పాలనలో మహిళలపై దాడులు 43శాతం పెరిగాయి. 2,000కి పైగా మహిళలు హత్యలకు గురయ్యారు. 25,523 మహిళలపై హింసాత్మక కేసులు నమోదయ్యాయి. జగన్ ఇంటికి కూతవేటు దూరంలోనే రాణి అనే బాలికపై హత్యాచారం జరగడం.. వైసీపీ పాలన క్రూరత్వానికి నిదర్శనం. అమరావతి మహిళలపై 1,600కి పైగా తప్పుడు కేసులు నమోదు చేసిన దుర్మార్గ పాలన వాళ్లది. దళితులపై కూడా ఎస్సీ-ఎస్టీ కేసులు పెట్టిన తుగ్లక్ జగన్‌రెడ్డి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు 6 శాతానికి తగ్గాయి" అని వినీల వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ మహిళా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, రాబోయే రోజుల్లో మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఉద్ఘాటించారు. మహిళలు సురక్షితంగా, స్వేచ్ఛగా జీవించాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండాలి. ఎన్టీఆర్ స్ఫూర్తితో, చంద్రబాబు నాయకత్వంలో మహిళా శక్తి మరింత బలపడుతుంది" అని వినీల వ్యాఖ్యానించారు.

# 23 నెలల్లో 6.28 లక్షల ఉద్యోగాలు

***యువగళం తీర్మానంపై ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ***



అమరావతి (చైతన్య రథం): టీడీపీ మహానాడులో యువగళం తీర్మానంపై ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ మాట్లాడుతూ 226 రోజులపాటు 3,132 కిలోమీటర్లమేర సాగిన నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర అధికార పీఠాన్ని కుదిపేసిందని పేర్కొన్నారు. దాదాపు 4,000 కిలోమీటర్ల ప్రస్థానంలో ప్రతి యువకుడి కష్టాన్ని ప్రత్యక్షంగా చూస్తూ, వారి కన్నీళ్లు తుడుస్తూ లోకేష్ నిజమైన ప్రజా నాయకుడిగా ఎదిగారని ఆమె అన్నారు. కేవలం 23 నెలల స్వల్ప కాలంలోనే 6 లక్షల 28 వేల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుట్టారని, రూ.23 లక్షల కోట్ల పెట్టుబడుల సాధనకు ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఆమె తెలిపారు. భవిష్యత్తులో 24 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారని ఆమె వివరించారు. మెగా డీఎస్సీ ద్వారా 15 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు, పోలీస్ శాఖలో వేలాది నియామకాలు కల్పించారని, జాబ్ ఫెయిర్స్, స్కిల్ డెవలప్‌మెంట్ తదితర కార్యక్రమాల ద్వారా లక్షలాది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారని ఆమె పేర్కొన్నారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మించి ఐటీ ఉద్యోగాలు తీసుకొచ్చి తెలుగు యువత సత్తాను ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత చంద్రబాబుదేనని ఆమె అన్నారు. యువతే పార్టీకి అసలైన మూలస్తంభమని, యువశక్తికి అండగా నిలిచే పసుపు జెండా మాత్రమే భరోసా ఇస్తుందని ఆమె స్పష్టం చేశారు.




చైతన్యరథం

# వైసీపీది ఉద్యోగం.. టీడీపీది ఉద్యమం

**- టీడీపీ సోషల్ మీడియా కార్యకర్త కిరాక్ ఆర్పీ**



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రారంభమైన మహానాడు వేదికపై టీడీపీ కార్యకర్త కిరాక్ ఆర్పీ మాట్లాడారు. '1995లో పార్టీని కాపాడిన తండ్రికి... 2024లో ఓ రాక్షసుడి నుంచి రాష్ట్రాన్ని కాపాడిన తనయుడికి ధన్యవాదాలు. ప్రత్యర్థులు చేసే తప్పుడు ప్రచారాలను, ప్రసారాలను తప్పుడు వీడియోలను సాక్ష్యాలతో తిప్పి కొడుతూ వాస్తవాలను ప్రజల ముందుకు నిలబెడుతోంది టీడీపీ సోషల్ మీడియా.

కొందరు రూపాయి కూడా తీసుకోకుండా టీడీపీ సోషల్ మీడియాను నిర్వహిస్తున్నారు. వైసీపీది ఉద్యోగం అయితే టీడీపీది ఉద్యమం. వైసీపీ తప్పుడు ప్రచారాలు చేసినా, మాట్లాడినా, పోస్టులు పెట్టినా, బూతులు మాట్లాడినా, అవమానించినా మనం స్పందించడం లేదు. నా భార్యపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నా నేను సంయమనంతో ఉంటున్నాను. మన విజన్ తప్పుడు ప్రచారం, బూతులు మాట్లాడటం కాదు. మన పసుపు సైన్యంలో అది లేదని లోకేష్ తెలిపారు. గ్రామ స్థాయి నుంచి ప్రపంచ స్థాయి వరకు సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా టీడీపీ కోసం పని చేస్తున్నారు. గూగుల్ డేటా సెంటర్ డేటాకు మైండ్ అప్లై చేస్తే... మనం సోషల్ మీడియా అప్లై చేశాం. సింగయ్యను అతి కిరాతకంగా చంపింది మనమని చెప్పినప్పుడు మనం ఫుల్ వీడియోలో క్వాలిటీతో చూపిస్తే వాళ్లు తాగి పడిపోయారు. కుప్పంకు నీళ్లు ఇస్తే చంకలు గుద్దుకున్నారు. తర్వాత మనం వైల్డ్ వీడియో పెడితే వైసీపీ వాళ్లకి మైండ్ బ్లాక్ అయింది. చంద్రబాబు ఏదైనా చేశారంటే వైసీపీ బ్యాచ్ తప్పుడు ప్రచారం చేసేందుకు సిద్ధంగా ఉంటుంది. జులాయి సినిమాలో బ్రహ్మానందంలా వైసీపీ వాళ్లు వెంటనే దొరికిపోతారు. ఒకే ఒక్కడు సినిమా చంద్రబాబుని ఆదర్శంగా తీసుకొని తీశారు. పునర్వికి విషయం, పాఠశాలలో ఆహారం బాగోలేదనే పోస్టు, గల్ఫ్ దేశాల్లో మహిళలు ఇబ్బందులు పడుతున్నారనే పోస్టులపై మేం ట్యాగ్ చేస్తే లోకేష్ స్పందించి సమస్యలను పరిష్కరిస్తున్నారు. చంద్రబాబు చేస్తున్న ప్రతి మంచినీ జనాల్లోకి తీసుకెళ్దాం. 2029లో మళ్లీ తెలుగుదేశాన్ని గెలిపించుకుందాం.' అని పిలుపునిచ్చారు.

# సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ టీడీపీ

**కాపులను జగన్ పూర్తిగా వంచించారు: జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయ ఆవరణలో అత్యంత వైభవంగా మొదలైన మహానాడు లో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రసంగించారు. సమాజంలో పేదరికం లేని, శాశ్వత సంక్షేమ రాజ్యస్థాపనే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అడుగులు వేస్తున్నారని ఆయన కొనియాడారు. సంక్షేమానికి నిజమైన బ్రాండ్ అంబాసిడర్ తెలుగుదేశం పార్టీయేనని ఆయన స్పష్టం చేశారు. కాపు సామాజికవర్గానికి చంద్రబాబు చారిత్ర క న్యాయం చేశారు. గతంలో ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే 'కూడు, గూడు, గుడ్డ' నినాదంతో ప్రతి పేదవాడికీ ఆసరాగా నిలిచారని గుర్తు చేశారు. కాపు సామాజికవర్గంపై ఉన్న ప్రత్యేక ప్రేమతో 2016లోనే అసెంబ్లీ సాక్షిగా కాపులకు బీసీ రిజర్వేషన్ కల్పిస్తూ చారిత్రక తీర్మానం చేశారన్నారు. ఆ తర్వాత ఈబీసీ 10 శాతం రిజర్వేషన్‌లో కాపులకు ఏకంగా 5శాతం కేటాయించి చంద్రబాబు పెద్దపీట వేశారని వివరించారు. దీనివల్ల ఎంతోమంది కాపు యువతకు ఉద్యోగాలు లభించాయని, ఆర్థిక ప్రయోజ నాలతో పాటు విదేశీ విద్య ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకున్నారని వెల్లడించారు.

**జగన్ పాలనలో కాపులకు శూన్యం.. వైసీపీపై నిప్పులు**

గత వైసీపీ ప్రభుత్వం కాపు సామాజికవర్గానికి చేసిందేమీ లేదని జ్యోతుల నెహ్రూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "జగన్ మోహన్ రెడ్డికి కాపులను పక్కన కూర్చోబెట్టుకోవడం కూడా ఇష్టం ఉండదు. అలాంటి వ్యక్తి నేడు కాపులపై ఏదో లేని ప్రేమ ఉన్నట్లు నటిస్తూ నాటకాలాడుతున్నారు. జగన్ ఏం చేశారో గత ఎన్నికల్లో ప్రజలే ఓటు ద్వారా సమాధానం చెప్పారు. గొడ్డలి పార్టీలో ఉన్న కొందరు కాపు నేతలు.. తమ స్వార్థం కోసం కులాలను అడ్డుపెట్టుకుని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. కాపులకు రిజర్వేషన్లు ఇవ్వడం దారుణమన్న అంబటి రాంబాబు లాంటి నేతలు.. నిన్నటివరకు తోక ఆడించారు తప్ప ఈ సామాజికవర్గానికి చేసింది శూన్యం" అని ధ్వజమెత్తారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది కాలంలోనే కాపు సామాజికవర్గ సంక్షేమం కోసం కోట్లాది రూపాయల నిధులను నేరుగా లబ్ధిదారులకు చేరవేసిందని జ్యోతుల నెహ్రూ గణాంకాలతో సహా వివరించారు. కూటమి ప్రభుత్వం ద్వారా కాపు సామాజికవర్గానికి చెందిన వృద్ధులు, అర్హులకు ఏకంగా రూ.6,702.51 కోట్లు పింఛన్ల రూపంలో అందించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5 లక్షల మంది కాపు తల్లుల ఖాతాల్లోకి 'తల్లికి వందనం' పథకం నిధులు చేరాయి. కాపు విద్యార్థుల ఉన్నత చదువుల కోసం రూ.724 కోట్లు స్కాలర్‌షిప్‌ల రూపంలో ప్రభుత్వం విడుదల చేసింది. దీపం-2 పథకం ద్వారా కాపు మహిళల ఇళ్లల్లో వెలుగులు నింపుతూ 7 లక్షల మందికి పైగా మహిళలకు రూ.198 కోట్లు లబ్ధి చేకూర్చారు. కాపు సామాజికవర్గానికి చెందిన 25,756 మంది ఆటో డ్రైవర్లకు రూ.38కోట్లు ఆర్థిక సాయం అందించడం జరిగింది. పేద కాపు కుటుంబాల ఆర్థిక, సామాజిక ఎదుగు దలకు టీడీపీ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భవిష్యత్తులో ఈ సంక్షేమ ప్రస్థానం మరింత వేగంగా ముందుకు సాగుతుందని నెహ్రూ తన ప్రసంగంలో భరోసా ఇచ్చారు.

# గిరిజనుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

## రెండేళ్లలోనే రూ.25వేల కోట్లు ఖర్చు

**ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్**



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయ ఆవరణలో బుధవారం మొదలైన మహానాడులో గిరిజన సంక్షేమంపై ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ ప్రసంగించారు. 'రాష్ట్రంలో ఉన్న సుమారు 27 లక్షల గిరిజనుల్లో 70 నుంచి 75 శాతం మంది నిరుపేదలే.

నిరుపేద గిరిజన కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చే దిశగా గతంలోనే చంద్రబాబునాయుడు అదనంగా రూ.75వేల ఆర్థిక సహాయం అందించారు. ప్రస్తుతం ఆ సహాయాన్ని రూ.లక్ష వరకు పెంచుతున్నారు. గిరిజన కుటుంబాలకు 100 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందించిన ఘనత కూడా చంద్రబాబుదే.

200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ఆ మాట నిలబెట్టుకోలేదు. కానీ ఇప్పుడు మనం అన్ని గిరిజన కుటుంబాలకూ 200 యూనిట్లు ఉచితంగా ఇస్తున్నాం. జీవో నెం.3 ద్వారా స్థానిక గిరిజనులకే 100 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న నాయకుడు చంద్రబాబు నాయుడు.

అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో చంద్రబాబు కృషి విశేషమైనది. జీవో నెం.97 రద్దు ద్వారా బాక్సైట్ అక్రమ మైనింగ్‌ను అరికట్టి గిరిజన ప్రాంతాల పరిరక్షణకు చర్యలు తీసుకున్నారు. 2019 నుంచి 2024 వరకు జగన్ పాలనలో గిరిజనవర్గాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. జగన్ హయాంలో సుమారు 16 ఎస్టీ సంక్షేమ పథకాలు రద్దు చేయడమే కాకుండా, రూ.5,000 కోట్ల సబ్‌ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండు సంవత్సరాల్లోనే గిరిజన సంక్షేమం కోసం రూ.25వేల కోట్లకు పైగా ఖర్చు చేయడం అభినందనీయం. ఇటీవల డీఎస్సీ ద్వారా ప్రకటించిన 16వేల ఉపాధ్యాయ ఉద్యోగాల్లో 2 వేలకుపైగా ఉద్యోగాలు గిరిజనులకు దక్కడం ఎంతో సంతోషకరం.' అన్నారు.

# మైనారిటీలకు రూ.6,090 కోట్ల బడ్జెట్ కేటాయించిన ఘనత చంద్రబాబుదే



**టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్**

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రారంభమైన మహానాడు వేదికపై టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్ మాట్లాడారు. 'నాటి ఎన్టీఆర్ హయాం నుంచి నేటి చంద్రబాబునాయుడు హయాం వరకు... కులమతాలకు అతీతంగా అందరినీ సమానంగా చూసిన ఏకైక పార్టీ తెలుగుదేశం. టీడీపీ పుట్టకముందు ముస్లింలకు రాజకీయ గుర్తింపు ఎక్కడుంది? ఎంతో మంది మైనార్టీ సోదరులను చేరదీసి, వారికి రాజకీయ జీవితాన్ని, ఉన్నత పదవులను కల్పించిన ఘనత ముమ్మాటికీ తెలుగుదేశానిదే. కూటమి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి రికార్డు స్థాయిలో నిధులు కేటాయించింది. 2025-26 బడ్జెట్‌లో రూ.5,334 కోట్లు ఇస్తే... 2026-27 బడ్జెట్‌లో దాన్ని మరింత పెంచుతూ ఏకంగా రూ.6,090 కోట్లు కేటాయించిన ఘనత చంద్రబాబుది. గత వైసీపీ ప్రభుత్వం జీవో నెం.47 అడ్డుపెట్టుకుని వక్ఫ్ బోర్డు ఆస్తులను కాజేయాలని చూస్తే... నేడు కూటమి ప్రభుత్వం ఆ ఆస్తులను పకడ్బందీగా కాపాడుతోంది. వైసీపీ హయాంలో అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిన కడప హౌస్ అభివృద్ధికి మన ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయించింది... నేడు దాన్ని సర్వాంగసుందరంగా నిర్మించి ప్రారంభానికి సిద్ధం చేసింది. గత వైసీపీ ప్రభుత్వం ఉర్దూ అకాడమీకి కేవలం రూ.2.5 కోట్లు విదిలిస్తే... నేడు మన కూటమి ప్రభుత్వం ఏడాదికి ఏకంగా రూ.10 కోట్లు మంజూరు చేసి ఉర్దూ భాషను గౌరవించింది. రాష్ట్రంలో 4.38 లక్షల మంది ముస్లిం అవ్వాతాతలకు పింఛన్ల రూపంలో కూటమి ప్రభుత్వం ఏడాదికి ఏకంగా రూ.3,511 కోట్లు నేరుగా అందిస్తోంది. దాదాపు 4.5 లక్షల మంది మైనార్టీ విద్యార్థుల తల్లులకు ఈ పథకం వర్తింపజేశాం. గత ప్రభుత్వంలా కాకుండా... ఒకే కుటుంబంలో ఐదారుగురు పిల్లలున్నా చదువుకునే ప్రతి బిడ్డకూ 'తల్లికి వందనం' ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మనది. మన పిల్లల చదువులు ఆగిపోకూడదని... 19,215 మంది విద్యార్థులకు రూ.264 కోట్లను పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ రూపంలో విడుదల చేసిన ఘనత మన కూటమి ప్రభుత్వానిది. తెలుగుదేశం హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 342 షాదీఖానాలు నిర్మిస్తే... ఐదేళ్ల కాలంలో ఆ వైసీపీ ప్రభుత్వం నిర్మించింది కేవలం రెండంటే రెండే. నెల్లూరు బారా షాహీద్ రొట్టెల పండుగ నిర్వహణకు రూ.10 కోట్లు విడుదల చేయడమే కాకుండా... దాన్ని అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటించి ముస్లింల సంస్కృతిని గౌరవించింది టీడీపీనే. వెనుకబడిన నూర్ బాషా/దూదేకుల కులస్థుల ఆర్థికాభివృద్ధి కోసం రూ.100 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. హజ్ యాత్రకు వెళ్లే ప్రతి ముస్లిం సోదరునికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందిస్తున్నాం. ఈ ఏడాది (2026)లోనే 2,001 మంది యాత్రికులను ప్రభుత్వ ఖర్చులతో పవిత్ర హజ్ యాత్రకు పంపించింది. మైనార్టీల ఆర్థిక, సామాజిక, రాజకీయ ఎదుగుదలకు తోడ్పడేది కేవలం తెలుగుదేశం పార్టీ మాత్రమే.




చైతన్యరథం

# సామాజిక న్యాయానికి కట్టుబడిన ఏకైక పార్టీ టీడీపీయే

**- మాజీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు**



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రారంభమైన మహానాడు వేదికపై ఎస్సీ సంక్షేమంపై మాజీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడారు. 'పేదవాడికి కూడు, గుడ్డ, నీడ" అనే లక్ష్యంతో స్థాపించబడిన పార్టీ తెలుగుదేశం. సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తున్న ఏకైక రాజకీయ పార్టీ టీడీపీ. నాడు మహానేత ఎన్టీఆర్ నాటిన 'టీడీపీ' అనే మొక్కను నేడు చంద్రబాబునాయుడు మహావృక్షంగా తీర్చిదిద్దారు. దళితులకు కీలక పదవులు కల్పించి వారిని ఉన్నత స్థానాల్లో నిలబెట్టిన నాయకుడు చంద్రబాబు. దళితుల్లోని 59 కులాలకు అంతర్గత సామాజిక న్యాయం జరగాలనే సంకల్పంతో వర్గీకరణకు మద్దతు ఇచ్చిన పార్టీ టీడీపీయే. దళితుల స్థితిగతులను మెరుగుపర్చేందుకు జస్టిస్ పున్నయ్య కమిటీని ఏర్పాటు చేసి, ఆ కమిటీ సూచనలను అమలు చేసిన ఘనత చంద్రబాబుదే. రాష్ట్రంలో తొలిసారిగా ఎస్సీ కమిషన్ ఏర్పాటు చేసి, దళితుల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకున్నారు. 29 ఎస్సీ హాస్టళ్ల నిర్మాణంతో పాటు వాటిల్లో మౌలిక వసతుల అభివృద్ధికి భారీ నిధులు కేటాయించాం. టీడీపీ అధికారంలో ఉన్న ప్రతిసారీ దళిత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య, విదేశీ విద్య అవకాశాలు కల్పించింది. దళితవాడల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి మౌలిక వసతులను మెరుగుపరిచాం. జగన్‌మోహన్ రెడ్డి పాలనలో దళితులపై దమనకాండ కొనసాగింది. ఎవరి పాలనలో దళితులకు నిజమైన అభివృద్ధి, అవకాశాలు, గౌరవం లభించాయో దళిత సోదరులు ఆలోచించుకోవాలి.' అన్నారు.

# మా బతుకుల్లో చంద్రబాబు వెలుగులు నింపారు

**- ట్రాన్స్‌జెండర్ల ప్రతినిధి వర్షిణి**



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయ ఆవరణలో జరిగిన మహానాడు చారిత్రాత్మక ఘట్టానికి వేదికైంది. సమాజంలో ఎన్నో వివక్షలను ఎదుర్కొనే ట్రాన్స్‌జెండర్ల వర్గానికి ఇంత పెద్ద వేదికపై మాట్లాడే అవకాశం కల్పించడం పట్ల ట్రాన్స్‌జెండర్ల ప్రతినిధి వర్షిణి తీవ్ర భావోద్వేగానికి లోనవుతూ హర్షం వ్యక్తం చేశారు. చీకటి రాజ్యంలో మగ్గిపోతూ సమాజంలో గుర్తింపు లేక నలిగిపోయిన మా బతుకుల్లో వెలుగులు నింపిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నో ప్రభుత్వాలు మారినా ట్రాన్స్‌జెండర్ల గురించి ఏ ఒక్కరూ ఆలోచించలేదని వర్షిణి ఆవేదన వ్యక్తం చేశారు. కానీ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే తమకు సమాజంలో ఒక గుర్తింపు లభించిందని స్పష్టం చేశారు. కేవలం గుర్తింపు ఇవ్వడమే కాకుండా తలదాచుకోవడానికి సొంత ఇల్లు, జీవనభృతి కోసం పింఛను మంజూరు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమకు కొండంత ఆర్థిక భరోసా కల్పించారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఏ రాష్ట్ర ప్రభుత్వమూ చేయని విధంగా టీడీపీ ప్రభుత్వం 'స్టేట్ వెల్ఫేర్ ట్రాన్స్‌జెండర్ బోర్డు' ఏర్పాటు చేసిందని వర్షిణి తెలిపారు. ఈ బోర్డు ద్వారా కేవలం పథకాలు ఇవ్వడమే కాకుండా తమ వర్గానికి చెందిన వారికే సభ్యులుగా అవకాశం కల్పించి అధికారంలో భాగస్వాములను చేయడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. తెలుగుదేశం హయాంలోనే ట్రాన్స్‌జెండర్ల జీవితాలు నిజమైన అభివృద్ధి పథంలోకి దూసుకెళ్లాయని ఆమె పేర్కొన్నారు. మా జీవితాలు వెలుగులు చూస్తున్న తరుణంలో గత ప్రభుత్వం మళ్లీ చీకట్లు నింపాలని చూసింది. పథకాలను నిర్వీర్యం చేసింది. కానీ 2024లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావడంతో మా జీవితాల్లో శుభపరిణామాలు, మార్పులు మళ్లీ మొదలయ్యాయి అని వర్షిణి ఆనందం వ్యక్తం చేశారు. తనకు పీఏగా పనిచేసే గొప్ప అవకాశాన్ని కల్పించి, జీవితానికి ఒక మార్గం చూపిన గుంటూరు ఎమ్మెల్యే గల్లా మాధవికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి జీవితాంతం రుణపడి ఉంటానని చెప్పింది.

# స్కిల్ ఆంధ్ర'ను 'గ్లోబల్ ఆంధ్ర'గా మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం

**తెలుగు యువత నాయకుడు పొట్లూరి దర్శిత్**



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రారంభమైన మహానాడు వేదికపై యువ నాయకుడు పొట్లూరి దర్శిత్ మాట్లాడారు. గత వైసీపీ పాలనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లీడర్‌షిప్ స్టైల్‌ను కొనియాడుతూ.. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ యువతకు దక్కబోయే సువర్ణావకాశాలను తన ప్రసంగంలో ఆవిష్కరించారు. 2014 రాష్ట్ర విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు ఒక్కరే ఏకైక ఆశాదీపంగా నిలిచారని స్పష్టం చేశారు. 'యువతకు నైపుణ్యాలు అందిస్తే ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు వస్తాయని నమ్మిన నాయకుడు చంద్రబాబు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా లక్షలాది మంది యువతకు ఉపాధి కల్పించిన ఘనత టీడీపీదే. నాడు చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలతోనే 'ఇండియా స్కిల్ రిపోర్ట్'లో ఏపీ అగ్రస్థానంలో నిలిచింది. గత వైసీపీ ప్రభుత్వ ప్రతీకార రాజకీయాల వల్ల స్కిల్ సెంటర్లు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. ఉద్యోగాలు కల్పించకపోవడం వల్లే జగన్ పాలనలో 2,400 మంది నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకున్నారు. యువత ఆత్మహత్యలు జగన్‌కు కేవలం సంఖ్యే కావచ్చు. కానీ అవి 2,400 మంది తల్లుల కడుపు కోత. చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టినా.. ఆయన విజన్‌ను, పట్టుదలను నిర్బంధించలేకపోయారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ప్రపంచవ్యాప్తంగా 79 దేశాల్లో యువత రోడ్లపైకి వచ్చి మద్దతు తెలిపారు. 'మాకు రివెంజ్ పాలిటిక్స్ వద్దు.. రిజల్ట్స్ ముఖ్యం' అంటూ 2024లో యువత స్పష్టమైన తీర్పునిచ్చింది. కూటమి ప్రభుత్వం రాగానే యువత కోసం ప్రవేశపెట్టిన మొట్టమొదటి విప్లవాత్మక నిర్ణయం 'స్కిల్ సెన్సస్'. యువతను 'జాబ్ సీకర్స్'గా కాకుండా.. 'జాబ్ క్రియేటర్స్'గా మార్చడమే చంద్రబాబు లక్ష్యం. స్కిల్ ఆంధ్రాను 'గ్లోబల్ ఆంధ్రా'గా మార్చడమే మా యువ నాయకుడి సంకల్పం. ఉత్తరాంధ్రను డిజిటల్ గేట్‌వేగా మార్చి గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, డెలాయిట్ వంటి సంస్థలను తెస్తున్నారు. యువత చేతుల్లో సర్టిఫికెట్లతో పాటు శాలరీ స్లిప్పులు కూడా ఉండాలని నారా లోకేష్ శ్రమిస్తున్నారు. రాయలసీమను కేవలం ఫ్యాక్షన్ సీమగా, రాళ్ల సీమగా మాత్రమే జగన్ ప్రపంచానికి చూపించారు. ఐదు పైసల పని చేయకుండా.. 500 రూపాయల ప్రచారార్భాటం చేసుకునే మనస్తత్వం జగన్‌ది. రాయలసీమను ఫ్యాక్షన్ సీమగా కాకుండా.. రాయల్ ఎన్‌ఫీల్డ్, డిఫెన్స్ హబ్‌గా 'రాయల్ సీమ'గా మారుస్తున్నారు. నాడు టెన్త్ క్లాస్ ఫలితాల్లో విద్యార్థుల నవ్వులనే ప్రచారంగా భావించిన గొప్ప మనస్తత్వం లోకేష్‌ది. ఆలోచనల్లో చంద్రబాబు, నాయకత్వ శైలిలో నారా లోకేష్ ఇద్దరూ 'జెన్–జీ' (Gen-Z) లాంటివారే. రాజధాని అమరావతి ప్రాంతంలో క్వాంటం వ్యాలీ స్థాపనతో సరికొత్త అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. వయసుపై మాట్లాడుతూ చంద్రబాబుకు జగన్ పెడుతున్న శాపనార్థాలు పిల్లి శాపనార్థాల్లాంటివే. నాడు కౌరవ సభలో చంద్రబాబును, భువనేశ్వరిని అవమానించినప్పుడు ఎవరికీ ధర్మం గుర్తుకు రాలేదా? ఎవడి కర్మకు వాడే బాధ్యుడని శ్రీకృష్ణుడు చెప్పినట్టు ఇప్పుడు లోకేష్ అన్న ప్రజాస్వామ్యబద్ధంగా ధర్మాన్ని అమలు చేస్తారు.' అని దర్శిత్ చెప్పారు.

# దళితులకు రాజకీయ అవకాశాలు కల్పించింది టీడీపీయే: ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రారంభమైన మహానాడు వేదికపై ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ప్రసంగించారు. 'రాజ్యాధికారానికి దళితులు దూరంగా ఉన్న రోజుల్లో అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి దళితులకు రాజకీయ అవకాశాలు కల్పించారు. దళితుల ఆత్మగౌరవం ఢిల్లీలో నిలిపేలా బాలయోగిని స్పీకర్ చేసిన ఘనత చంద్రబాబుది. దళితుల సంక్షేమం, ఆర్థిక పురోగతికి అనేక సంస్కరణలు తీసుకొచ్చిన పార్టీ టీడీపీ. జస్టిస్ పున్నయ్య కమిషన్ అమలు చేసి.. వివక్షతను రూపుమాపిన పార్టీ కూడా టీడీపీయే. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుపేద దళితులకు భూములు, ఇన్నోవా కార్లు ఇచ్చి యజమానులు చేసిన ఘనత చంద్రబాబుదే. ఎస్సీ వర్గీకరణ అమలు చేసి దళితుల్లో సమానత్వం తీసుకొచ్చాం. గత గొడ్డలి పార్టీ హయాంలో దళితులపై అనేక దాడులు జరిగాయి. జగన్ ఐదేళ్ల దళితుల దమన కాండపై చర్చకు నేను సిద్ధం. డాక్టర్ సుధాకర్‌ను పిచ్చోడిని చేసి ఆత్మహత్య చేసుకునేలా చేశారు. దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసినప్పుడు నోరు మెదపని మేధావులు ఇప్పుడు మాట్లాడటం సిగ్గు చేటు.' అన్నారు.

## నాడు చంద్రబాబు తెచ్చిన విద్యా విప్లవమే

# నేటి తెలంగాణ ఐటీ పురోగతికి మూలం

**టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జ్యోత్స్న**



మంగళగిరి (చైతన్యరథం): ఈ మహానాడు కేవలం ఒక సభ మాత్రమే కాదు, ఇది తెలుగు జాతి ఆలోచనలను పంచుకునే ఒక గొప్ప వేదిక. తెలంగాణ విద్యారంగ సంస్కరణల కోసం ఈ సభలో ప్రత్యేకంగా ఒక విద్యా తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను అని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జ్యోత్స్న పేర్కొన్నారు. 'తెలుగుదేశం పార్టీకి విద్య అనేది ఒక ప్రభుత్వ శాఖో లేదా మంత్రిత్వ శాఖో కాదు అది ఒక సామాజిక న్యాయం, ఒక ఉద్యమం. విద్య అనేది పేద బిడ్డలకు గౌరవాన్ని, గ్రామీణ యువతకు మంచి భవిష్యత్తును, ఆడపిల్లల జీవితాల్లో వెలుగును నింపుతుందని పార్టీ నమ్ముతుంది. అధికారం కొందరి చేతుల్లో ఉంటే సమాజం మారదని, చదువు ప్రతి పేదవాడి ఇంటికీ చేరినప్పుడే నిజమైన మార్పు వస్తుందని నాడు ఎన్టీఆర్ నిరూపించారు. అన్నగారు విద్యను ధనికుల హక్కుగా కాకుండా.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, రైతు, కార్మిక కుటుంబాల పిల్లలందరి హక్కుగా మార్చారు. చదువును ఎవరికీ దానంగా ఇవ్వలేదు. ప్రతి ఒక్కరికీ దానిని హక్కుగా నిలబెట్టి సామాజిక న్యాయానికి పునాది వేశారు. ఎన్టీఆర్ వేసిన సామాజిక న్యాయం పునాదిపై చంద్రబాబునాయుడు విద్య–ఉపాధిని అనుసంధానిస్తూ అభివృద్ధి గోపురాన్ని నిర్మించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యా రంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబునాయుడుదే. నాడు చంద్రబాబు తెచ్చిన విద్యా విప్లవం నేడు తెలంగాణ ఐటీ పురోగతికి ఎంతో దోహదం చేసింది. కిలోమీటర్‌కు ఒక ప్రైమరీ స్కూల్, 3 కిలోమీటర్లకు అప్పర్ ప్రైమరీ, 5 కిలోమీటర్లకు హైస్కూల్, ప్రతి మండలానికీ ఒక ఇంటర్ కాలేజీ తెచ్చిన ఘనత చంద్రబాబుదే. చంద్రబాబు కాలానికి ముందు హైదరాబాద్ కేవలం చరిత్రకు, సంస్కృతికి మాత్రమే పరిమితం. ఆయన వచ్చాక అది గ్లోబల్ ఐటీ హబ్‌గా మారింది. హైటెక్ సిటీ, ట్రిపుల్ ఐటీ, కంప్యూటర్ విద్యల ద్వారా కేవలం ప్రాజెక్టులు మాత్రమే కాకుండా తెలంగాణ యువతకు ప్రపంచవ్యాప్త అవకాశాల వంతెనను నిర్మించారు. నాటి చంద్రబాబు దిశానిర్దేశం వల్లే నేడు తెలంగాణలోని ఏటూరునాగారం వంటి మారుమూల గిరిజన ప్రాంతాల యువకులు కూడా అమెరికాలో ఉద్యోగాలు సాధిస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో విద్యా విప్లవం రావాల్సింది పోయి.. ఉస్మానియా, కాకతీయ వంటి గొప్ప వర్సిటీలు కనీసం ర్యాంకింగ్స్‌లో కూడా చోటు దక్కించుకోలేకపోతున్నాయి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మాటలు పెద్దవిగా ఉన్నా ఫలితాలు మాత్రం శూన్యం. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కరువయ్యాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా విద్యా రంగానికి సంబంధించి స్పష్టమైన, సమగ్రమైన టైమ్ బౌండ్ రోడ్ మ్యాప్ కనిపించట్లేదు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యా రంగానికి నారా లోకేష్ లాంటి ఒక డైనమిక్ మినిస్టర్ ఉంటే.. తెలంగాణలో విద్యా శాఖకు ప్రత్యేకంగా ఒక స్పెసిఫిక్ మినిస్టరే లేకపోవడం దౌర్భాగ్యం. ఏపీలో నారా లోకేష్ నేతృత్వంలో స్కూల్స్ విద్యార్థులను భవిష్యత్తుకు ప్రిపేర్ చేస్తున్నాయి. కాలేజీలు కెరియర్ డైరెక్షన్ ఇస్తున్నాయి. యూనివర్సిటీలు ఇన్నోవేషన్ వైపు నడిపిస్తున్నాయి. క్లాస్ రూమ్ టు కెరియర్, "ఎడ్యుకేషన్ మస్ట్ లీడ్ టు ఎంప్లాయబిలిటీ" (చదువు ఉపాధిని ఇవ్వాలి) అనే లోకేష్ ఆలోచనా విధానం నేడు తెలంగాణకు ఎంతో అవసరం. టీచర్ పోస్టులను ఒక పారదర్శకమైన క్యాలెండర్ ద్వారా భర్తీ చేయాలి. అధికారంలో లేకపోయినా 22 సంవత్సరాలుగా పసుపు జెండాను గుండెల్లో మోస్తూ ప్రజల కోసం పోరాడుతున్న వారే తెలంగాణ టీడీపీ కార్యకర్తలు. ఎన్టీఆర్ సామాజిక న్యాయం, చంద్రబాబు అవకాశాలు, లోకేష్ స్కిల్ సెట్.. ఇవన్నీ నేడు తెలంగాణ యువతకు కావాలి. అందుకే తెలంగాణకు టీడీపీ తిరిగి రావడం అత్యంత ఆవశ్యకం. ఎటువంటి రాజకీయ నేపథ్యం లేని ఒక సాధారణ మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన తనకు జాతీయ కమిటీలో చోటు కల్పించి మహానాడు వంటి గొప్ప వేదికపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు చంద్రబాబునాయుడుకి, లోకేష్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు.




చైతన్యరథం

# విద్యుత్ అంతరాయాల నివారణకు ప్రత్యేక చర్యలు

- అంతరాయాలపై ప్రజలకు సమాచారమివ్వాలి
- ప్రజలను, విద్యుత్‌శాఖనూ కాల్ సెంటర్లు సమన్వయం చేయాలి
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి



అమరావతి (చైతన్య రథం): ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ అంతరాయాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అధిక వేడి, అకాల గాలివానలతో ఫీడర్లు తెగిపోయి విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్న పరిస్థితిపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ బుధవారం ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అధిక ఉష్ణోగ్రతలు, గాలివానల ప్రభావంతో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్న నేపథ్యంలో పరిస్థితిని సమీక్షిస్తూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అధిక వేడి, ఈదురు గాలులు, భారీ వర్షాల కారణంగా ట్రాన్స్‌మిషన్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., విద్యుత్ అంతరాయాలపై ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఇందుకు గానూ.. మీడియా, బల్క్ మెసేజ్ వ్యవస్థలను సమర్థంగా వినియోగించాలని సూచించారు. కాల్ సెంటర్లు విద్యుత్ శాఖకు, వినియోగదారులకు సమన్వయ వ్యవస్థగా పని చేయాలన్నారు. 24 గంటలు పనిచేసే 1912 కాల్ సెంటర్లు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులు, క్షేత్రస్థాయి సిబ్బంది మధ్య 1912 కాల్ సెంటర్లు సమన్వయ వేదికలుగా పని చేయాలని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో మెరుగైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా.. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ట్రాన్స్‌కో సబ్ స్టేషన్ల పనులను మరింత వేగవంతం చేయాలని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని సబ్ స్టేషన్లు, ఫీడర్ల సామర్థ్యాన్ని పెంచుతూ అప్‌గ్రేడ్ చేయాలని సూచించారు. దీని వలన రాబోయే పదేళ్ల వరకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా ట్రాన్స్ మిషన్ నష్టాలను తగ్గించవచ్చన్నారు. దీనితో పాటు దీర్ఘకాలిక విద్యుత్ సమస్యల పరిష్కారంపైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయాల సమయంలో వేగంగా స్పందించేందుకు అదనపు సీపీటీ గ్యాంగులను ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర సేవల విభాగాల్లో కింద స్థాయి సిబ్బంది అప్రమత్తత కూడా చాలా కీలకమని మంత్రి గుర్తు చేశారు. అన్ని జిల్లాల ఎస్‌ఈలు ప్రతి రోజూ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించాలని కోరారు. దీనితో క్షేత్రస్థాయిల సిబ్బందిలోనూ జవాబుదారీ వస్తుందన్నారు. ఇటువంటి చర్యలతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు లభిస్తాయన్నారు. ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశానికి విద్యుత్ శాఖ స్పెషల్ సీఎస్ విజయానంద్ వర్చువల్ విధానంలో హాజరయ్యారు. ట్రాన్స్‌కో జేఎండీ, డిస్కంల సీఎండీలు, డైరెక్టర్లు, సీఈలు, క్షేత్రస్థాయి ఎస్‌ఈలు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నెల్లూరులో మత్స్యకారుల మృతిపై

### మంత్రి అచ్చెన్నాయుడు దిగ్భ్రాంతి





*అమరావతి (చైతన్య రథం): నెల్లూరు జిల్లా తీరప్రాంతంలో జరిగిన విషాదకర పడవ ప్రమాద ఘటనపై రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొంటూ, మృతుల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బోగోలు మండలం, జువ్వలదిన్నె గ్రామ పరిధిలోని అలిచెర్ల బంగారుపాళెం హ్యాంలెట్‌కు చెందిన మత్స్యకారులు వేట కోసం సముద్రంలోకి వెళ్లిన సందర్భంగా ఈ విషాద ఘటన చోటుచేసుకుందని అధికారులు మంత్రికి వివరించారు. భారీ ఈదురుగాలులు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పడవలు ప్రమాదానికి గురైనట్లు తెలిపారు. సముద్రంలోకి వెళ్లిన ఐదుగురు మత్స్యకారుల్లో ఒకరు సురక్షితంగా తిరిగి రాగా, ఇద్దరు మత్స్యకారులు మృతి చెందినట్లు అధికారులు నిర్ధారించారు. మరో ఇద్దరు మత్స్యకారులు గల్లంతయ్యారని, వారి కోసం ముమ్మర గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. గల్లంతైన మత్స్యకారులను క్షేమంగా గుర్తించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.*

*పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తున్నారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికి రూ. 10 లక్షల నష్టపరిహారం అందజేస్తామని మంత్రి ప్రకటించారు. బాధిత మత్స్యకార కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు వాతావరణ హెచ్చరికలను తప్పనిసరిగా గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ప్రమాదకర వాతావరణ పరిస్థితుల్లో సముద్రంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరణించిన వారిలో తూపిలి బాలమురళి, కుమారి గోవిందు, కనిపించకుండా ఉన్నవారిలో తులసింగారి గణేష్, తులసింగారి రాజా ఉన్నారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.*

## నిషేధిత జంతువుల వధ,

# అక్రమ రవాణాపై కఠిన చర్యలు

- బక్రీదు సందర్భంగా చట్టాలను పాటించాలి
- జంతు హింసకు పాల్పడితే క్రిమినల్ కేసులు
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హెచ్చరిక




అమరావతి (చైతన్య రథం): బక్రీదు పండుగ సందర్భంగా జంతువుల వధ, రవాణా, సంరక్షణకు సంబంధించిన ప్రభుత్వ చట్టాలు, నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర వ్యవసాయ పశుసంవర్ధక శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా జంతువుల రవాణా, సంరక్షణ , వధకు సంబంధించి ప్రత్యేక చట్టాలు అమలులో ఉన్నాయని, ఇవి జాతీయ స్థాయిలో రూపొందించబడినప్పటికీ, అనుమతులు , నిషేధాలు రాష్ట్రానికొక విధంగా ఉంటాయని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాంసాహార అవసరాల కోసం మేకలు, గొర్రెలు, పందులు, కోళ్లు, బాతులు, చేపలు , పునరుత్పత్తికి వినియోగించని గేదెలను మాత్రమే వధించేందుకు అనుమతి ఉందన్నారు. అయితే ఆవులు, దూడలు , ఒంటెల వధను రాష్ట్రంలో పూర్తిగా నిషేధించినట్లు స్పష్టం చేశారు. పశువులను రవాణా చేసే సమయంలో వాటికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జంతు సంరక్షణ చట్టాలకు అనుగుణంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిమితికి మించి వాహనాల్లో పశువులను తరలించడం, నిషేధిత జంతువులను వధించడం వంటి చర్యలు చట్టవిరుద్ధమని హెచ్చరించారు. ఎవరైనా ఆవులు, దూడలు, ఒంటెలను వధించినా లేదా నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేసినా, జంతు హింస నివారణ చట్టం, ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధం , పశుసంరక్షణ చట్టం ప్రకారం కఠిన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు. బక్రీదు సందర్భంగా క్షేత్రస్థాయిలోని పశువైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలతో సమన్వయం చేసుకుని అనధికార పశువుల వధను అరికట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ చట్టాలు, నిబంధనలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం సమీప పోలీస్ అధికారులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. జంతు సంరక్షణ, గోవధ నిషేధ చట్టాలను ప్రతి ఒక్కరూ గౌరవించి, చట్టబద్ధంగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రజలకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

## రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు 24 లక్షల ఉద్యోగాలు లక్ష్యం

### 'యువగళం' తీర్మానంపై ఎన్ అమర్నాథ్ రెడ్డి



అమరావతి (చైతన్య రథం): టీడీపీ మహానాడులో సీనియర్ నాయకుడు ఎన్ అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర విభజన తర్వాత రాజధాని, పరిశ్రమలు, ఆర్థిక వనరులు లేక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించిన నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెట్టుబడిదా రులు భయపడే పరిస్థితి ఉండగా, రాష్ట్రంపై మళ్లీ నమ్మకం తీసుకొచ్చారు చంద్రబాబు, లోకేష్ అని ఆయన అన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం 20లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, రెండేళ్లలో రూ.23లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి ఎంఓయూలను కార్యరూపంలోకి తీసుకొస్తున్నారని ఆయన వివరించారు. గూగుల్, టీసీఎస్, మిత్తల్, కాగ్నిజెంట్, రాయల్ ఎన్‌ఫీల్డ్‌వంటి ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకొచ్చాయని ఆయన తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం కియా అనుబంధ సంస్థలు, అదానీ డేటా సెంటర్లు, రిలయన్స్, టైటాన్, ఫాక్స్‌కాన్ వంటి పరిశ్రమలను భయపెట్టి తరిమేసిందని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ పెట్టుబడులు తెచ్చి 24 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా పనిచేస్తోందని ఆయన అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉద్యోగాలు, 6,100 కానిస్టేబుల్ పోస్టులు, 414 ఎస్సై పోస్టులు భర్తీ చేస్తున్నారని, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన ముగించారు.

## టీడీపీ అంటేనే పేదల పార్టీ

- తల్లి-బిడ్డ పేగు బంధం కన్నా బలమైనది
- రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రారంభమైన మహానాడు వేదికపై రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడారు. 'టీడీపీ అంటేనే పేదల పార్టీ. తల్లి, బిడ్డకు పేగు బంధం ఎంత బలమైనదో పేదలకు తెలుగుదేశం పార్టీకి ఉన్న బంధం అంతకంటే బలమైనది. పేదల సేవలో కార్యక్రమం ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నాం. పేదల సేవలో రూ. 4వేల నుంచి రూ. 15వేలు పింఛన్ పంపిణీ చేస్తున్నాం. కుటుంబానికి భారమైన వ్యక్తులు నేడు అదే కుటుంబానికి భరోసా అయ్యారు. పింఛన్ పంపిణీలో దేశంలోని ఆదర్శంగా రాష్ట్రం నిలిచింది. దేశానికి ఆదర్శంగా గృహ నిర్మాణ శాఖ నిలిచింది. మూడు డీఎస్సీల ద్వారా 1.90 లక్షల ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించిన ఘనత చంద్రబాబుదే. పేదలకు విద్యను దూరం చేసిన దుర్మార్గులకు విద్య గురించి మాట్లాడే అర్హత లేదు. 15 సంవత్సరాలు చంద్రబాబునాయుడు నాయకత్వం ఈ రాష్ట్రానికి అవసరం' అన్నారు.




# గోదావరిని కాలుష్య రహితంగా తీర్చిదిద్దుతాం

- 'మహా పుష్కరాల'కు రూ.8,500 కోట్లతో ప్రణాళికలు
- డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పర్యటన విజయవంతం
- కాలుష్యంపై 'స్పెషల్ టాస్క్‌ఫోర్స్' ఏర్పాటుకు జీవో జారీ
- నిబంధనలు ఉల్లంఘించే కంపెనీలకు జైలు శిక్షే
- నంది అవార్డుల పునరుద్ధరణకు కసరత్తు
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రెండు రోజుల రాజమహేంద్రవరం పర్యటన విజయవంతమైందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని హుకుంపేటలో గల జనసేన కార్యాలయంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. డిప్యూటీ సీఎం పర్యటనతో అధికార, స్థానిక యంత్రాంగం ఒక్కసారిగా అలెర్ట్ అవ్వడమే కాకుండా అందరిలో ఒక సరికొత్త స్ఫూర్తి, జవాబుదారీతనం వచ్చాయని హర్షం వ్యక్తం చేశారు. రాబోయే 2027 గోదావరి పుష్కరాలను ఎంత సమర్థవంతంగా నిర్వహించాలనే అంశంపై పూర్తి స్పష్టతతో కూడిన కచ్చితమైన రోడ్ మ్యాప్ సిద్ధమైందని, కాలుష్య రహితంగా పుష్కరాలను నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

**ట్రోలర్లకు ఘాటు సమాధానం**

ప్రజల ఆరోగ్యం, గోదావరి పవిత్రత విషయంలో కూటమి ప్రభుత్వానికి అత్యంత బాధ్యత ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు.. ఆ బాధ్యతతోనే డిప్యూటీ సీఎం కొన్ని కీలక సూచనలు చేశారు. నాయకుడి ఆలోచనకు తగ్గట్టుగా, శాఖా మంత్రిగా ఆ సూచనలను క్షేత్రస్థాయిలో అమలు చేసే బాధ్యత నాది. మా మధ్య ఉన్నది ప్రజా సంక్షేమ సంకల్పం మాత్రమే... రాజకీయ కాలుష్యం కాదు!" అని ట్రోలర్స్‌కు మంత్రి దుర్గేష్ ఘాటుగా సమాధానమిచ్చారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ తమ నాయకుడని, ఆయన సలహాలు, సూచనలను తానే కాకుండా స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర రాజకీయ నాయకత్వం సమర్థవంతంగా పాటిస్తామని, అది తమ బాధ్యత అన్నారు.

**కాలుష్యంపై 'స్పెషల్ టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు**

నల్లా ఛానల్ నుంచి గోదావరిలోకి విడుదలవుతున్న కలుషిత నీటిని డిప్యూటీ సీఎం స్వయంగా పరిశీలించారని మంత్రి తెలిపారు. నది కాలుష్యాన్ని చూసిన ఆయన తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారని, ఈ క్రమంలోనే గోదావరి కాలుష్య నివారణకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డును నోడల్ ఏజెన్సీగా చేస్తూ వివిధ శాఖల అధికారులతో కూడిన 'స్పెషల్ టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని ఆదేశించారన్నారు. ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే పేరుతో సంబంధిత జీవో కూడా విడుదలైనట్టు మంత్రి వెల్లడించారు. నదిని కలుషితం చేస్తున్న కారకాలను గుర్తించేందుకు త్వరలోనే సమగ్రమైన 'పొల్యూషన్ ఆడిట్' నిర్వహిస్తామని, ఇదొక నిరంతర ప్రక్రియగా సాగుతుందని స్పష్టం చేశారు.

**పరిశ్రమల యాజమాన్యాలకు లాస్ట్ వార్నింగ్.. రూ.13 కోట్ల బకాయిలపై ఆగ్రహం**

స్థానిక వనరులను ఉపయోగించుకుంటూ లాభాలు అర్జిస్తూ పర్యావరణాన్ని దెబ్బతీస్తున్న కంపెనీలపై మంత్రి దుర్గేష్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా 'ఆంధ్రా పేపర్ మిల్స్' (కడియం పేపర్‌మిల్లు) వ్యర్థాల తీవ్రతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఫెక్టివ్ ట్రీట్మెంట్ చేసిన నీటినే గోదావరిలోకి వదులుతున్నామని దొంగమాటలు చెబుతున్నారని, కానీ నిన్న స్వయంగా చెక్ చేసినప్పుడు జూం విలువ 7 కంటే ఎక్కువగానే ఉందని మండిపడ్డారు. లాభాలు పొందుతూ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. మున్సిపాలిటీకి ఆంధ్రా పేపర్ మిల్లు కట్టాల్సిన రూ.13 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని, ఇకపై నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు ఉంటాయని, అవసరమైతే నేరుగా జైలుకు పంపించేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు.

**రూ.8,500 కోట్లతో గోదావరి మహా పుష్కరాల ప్రణాళిక**

13 నెలల్లో గోదావరి పుష్కరాలు రానున్నాయని, వర్షాకాలం మినహాయిస్తే కేవలం 9నెలల సమయం మాత్రమే అందుబాటులో ఉందని మంత్రి తెలిపారు. పుష్కరాలు జరిగే ఆరు జిల్లాల పరిధి కోసం దాదాపు రూ.8,500 కోట్లతో భారీ ప్రతిపాదనలను సిద్ధం చేశామన్నారు. అన్ని శాఖల పనులను శరవేగంగా, నాణ్యతతో పూర్తి చేస్తామన్నారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చొరవతో పంచాయతీరాజ్ శాఖ తరపున రూ. 100 కోట్ల నిధులు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని, దాదాపు 10కోట్ల మంది వచ్చే భక్తులకు ప్లాస్టిక్ రహిత పవిత్ర స్నానాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. కుంభమేళా తరహాలో టెంట్ సిటీలు, హోమ్ స్టేలను ఏర్పాటు చేయబోతున్నట్టు ప్రకటించారు.

**రూ.66 కోట్లతో విజ్జేశ్వరం-సిద్ధాంతం ఏటిగట్టు రహదారి అభివృద్ధి**

ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న 33 కిలోమీటర్ల విజ్జేశ్వరం–సిద్ధాంతం ఏటిగట్టు రహదారి అభివృద్ధికి రూ.66 కోట్లతో డిప్యూటీ సీఎంకు ప్రతిపాదనలు ఇచ్చామని మంత్రి తెలిపారు. దీనివల్ల నిడదవోలు, పెరవలి మండలాల ప్రజలకు రవాణా పరంగా ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఏటిగట్టును వెడల్పు చేసి ఫ్లడ్ బ్యాంక్‌లా తయారుచేసి రోడ్డు వేస్తామన్నారు. కేంద్రం సహాయంతో 'అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు' సాధించామని, ఇందులో భాగంగా హేవలాక్ బ్రిడ్జి ఆధునికీకరణ, కాటన్ బ్యారేజీ, కడియం నర్సరీలు, రాజమహేంద్రవరం ప్రాంతాలను అనుసంధానిస్తూ పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

**సినిమా రంగం అభివృద్ధి, నంది అవార్డుల పునరుద్ధరణ**

ఆంధ్రప్రదేశ్‌లో సినిమా రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, పరిశ్రమ అభివృద్ధికి డిప్యూటీ సీఎం ఇచ్చిన సలహాలను పాటిస్తామన్నారు. ఇటీవల ఎఫ్‌డీసీకి ఛైర్మన్, బోర్డు మెంబర్లను నియమించామని.. నంది అవార్డులు, నంది నాటకోత్సవాల నిర్వహణ, ఫిల్మ్ ఫెస్టివల్స్‌పై ఒక ప్రత్యేక టీమ్ పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

**జనసేన పార్టీ బలోపేతానికి వినూత్న వ్యూహం**

కూటమి ధర్మాన్ని పాటిస్తూనే క్షేత్రస్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. పవన్‌కల్యాణ్ ఆదేశాల మేరకు జనసేన కమిటీలను తాను, మంత్రి నాదెండ్ల మనోహర్ సారథ్యంలో ఏర్పాటు చేయబోతున్నట్టు దుర్గేష్ తెలిపారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక అబ్జర్వర్, ముగ్గురు సాధకులతో కూడిన టీమ్ క్షేత్రస్థాయికి వెళ్లి నివేదిక ఇస్తుందని, దాని ఆధారంగా కమిటీలను ఫైనల్ చేస్తామన్నారు. త్వరలోనే 175 నియోజకవర్గాలకు ఇన్చార్జిలను, జిల్లాలకు అధ్యక్షులను నియమిస్తామన్నారు.

## నదీ కాలుష్య నివారణకు ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ టాస్క్ ఫోర్స్'



అమరావతి (చైతన్యరథం): గోదావరి పుష్కరాలు–2027 దృష్ట్యా గోదావరి నది సహా రాష్ట్రంలోని ప్రధాన నదుల్లో కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం "ఎన్విరాన్ మెంట్ ప్రొటెక్షన్ టాస్క్ ఫోర్స్"ను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాజమహేంద్రవరం వద్ద గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్టు ప్రభుత్వం తెలిపింది. పర్యావరణ, అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటైన టాస్క్ ఫోర్స్‌లో మున్సిపల్ పరిపాలన, పంచాయతీరాజ్, పరిశ్రమలు, వ్యవసాయం, మత్స్యశాఖ, పర్యాటక, దేవాదాయ, నీటిపారుదల, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఉన్నతాధికా రులతో పాటు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కాకినాడ, కోనసీమ, పోలవరం జిల్లాల కలెక్టర్లు సభ్యులుగా ఉంటారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. టాస్క్ ఫోర్స్ ప్రతిపక్షం సమావేశమై గోదావరి, ఇతర ప్రధాన నదుల్లో కాలుష్యానికి దారితీసే అంశాలను గుర్తించి, వాటి నివారణకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు పురోగతిని సమీక్షించనుంది. పుష్కరాల సందర్భంగా భక్తులకు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు.

## నిజమైన స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ టీడీపీ



**బక్కని నరసింహులు**

అమరావతి (చైతన్య రథం): టీడీపీ మహానాడులో తెలంగాణ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు మాట్లాడుతూ తెలంగాణలో పటేల్–పట్వారీ వ్యవస్థను నందమూరి తారకరామారావు రద్దు చేశాకే నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని పేర్కొన్నారు. కొంతమంది స్వార్థపరులు ప్రాంతీయ విభేదాలు తీసుకొచ్చి కష్టపడేవారి జీవితాలకు మన్ను పోశారని ఆయన అన్నారు. భారతదేశంలోనే గొప్ప ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఆయన కొనియాడారు. ప్రజల సంక్షేమం కోసం అన్ని వసతులను ప్రజల గుమ్మం దగ్గరకే తీసుకొచ్చారని, చదువుల పండుగ పథకం ద్వారా అందరికీ నాణ్యమైన విద్యనందించిన ఘనత చంద్రబాబుదని ఆయన వివరించారు. తాత, తండ్రి అడుగుజాడల్లో యువ నాయకుడు లోకేష్ చేసిన కార్యక్రమాలు అనేకమని, కార్యకర్త సంక్షేమం టీడీపీ అజెండాగా కొనసాగుతుందని ఆయన తెలిపారు.

### రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టుల పురోగతిపై
## ప్రధాని మోదీకి సీఎస్ నివేదిక



అమరావతి (చైతన్య రథం): ముద్ఖేడ్– మెడ్చల్– మహబూబ్‌నగర్– ధోన్ రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పరిధిలో భూసేకరణ, ప్రభుత్వ భూముల బదలాయింపు తదితర అంశాలపై ప్రభుత్వం వేగవంతమైన చర్యలు చేపట్టినట్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సాయిప్రసాద్ భారత ప్రధాని నరేంద్ర మోదీకి వివరించారు. బుధవారం ఢిల్లీనుంచి ప్రధాని మోదీ అధ్యక్షతన నిర్వహించిన ప్రగతి వీడియో కాన్ఫరెన్స్‌లో దేశవ్యాప్తంగా వివిధ కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులు, జాతీయ పథకాల అమలు పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ మాట్లాడుతూ ధోన్– మహబూబ్‌నగర్ రైల్వే ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 23.07 హెక్టార్ల ప్రైవేట్ భూమి సేకరణ అవసరమైందని, దీనికి సంబంధించిన సెక్షన్ 20(ఏ) నోటిఫికేషన్ 25.09.2025న జారీ చేసినట్టు వెల్లడించారు. కర్నూలు జిల్లాలో 18.21 హెక్టార్ల భూమి 4 మండలాల్లోని 16 గ్రామాల్లో అవసరమైందని, అందులో 8 గ్రామాల్లో రైల్వే అధికారుల సహకారంతో పెగ్ మార్కింగ్ పూర్తైందని, మిగిలిన గ్రామాల్లో ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. మరో రెండు వారాల్లో 20(ఇ) నోటిఫికేషన్ జారీ చేయనున్నట్టు పేర్కొన్నారు. అదేవిధంగా నంద్యాల జిల్లాలో అవసరమైన 4.86 హెక్టార్ల భూమికి సంబంధించిన పెగ్ మార్కింగ్ పూర్తి కాగా, 20(ఇ) నోటిఫికేషన్ ఇప్పటికే జారీ చేసినట్టు ప్రధాన కార్యదర్శి వివరించారు. అలాగే మొత్తం 4.05 హెక్టార్ల ప్రభుత్వ భూమి బదలాయింపుకు సంబంధించి, రైల్వే అధికారులు అధికారిక రిక్విజిషన్ సమర్పించిన వెంటనే ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్లు అడ్వాన్స్ పొజెషన్ ఇవ్వనున్నట్టు ప్రధాని మోదీకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ వివరించారు. సమావేశంలో వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో ప్రధాని మోదీ సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఢిల్లీనుండి కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ టీవీ సోమనాథన్, రైల్వే బోర్డు ఛైర్మన్, సీఈవో సతీష్‌కుమార్‌తోపాటు రాష్ట్రంనుండి రవాణా, రహదారులు, భవనాల శాఖ స్పెషల్ సీఎస్ ఎంటి కృష్ణబాబు, సీసీఎల్ఏ జయలక్ష్మీ, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక

# ఎన్టీఆర్

> మహాత్ముల అవసరం ఈ సమాజానికి నిజంగా ఉన్నప్పుడు మాత్రమే చాలా అరుదుగా మానవ రూపంలో ఎన్టీఆర్ లాంటివారు ఈ భూమ్మీద అవతరిస్తారు. తెలుగు ప్రజల మనసుల్లో చెరగని చిరునామా నందమూరి తారక రామారావు. ప్రజా శ్రేయస్సును శిరస్సును దాల్చి జాతి హితం కోరి రాజకీయ రంగప్రవేశం చేశారు. తెలుగువాడిలో పౌరుషాన్ని రగిలించి, జనాన్ని అదిలించి, కదిలించి కేవలం 9 నెలల్లో అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లోకి ఎక్కారు. ఐదు దశాబ్దాల సినీ, సామాజిక రంగాల్లో తెలుగు జాతి ఆశలను, ఆలోచనను, ఆశయాలను బాగా ప్రభావితం చేశారు. ఎన్టీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజా హితమే... అదో సంచలనం. సంక్షేమ రాజ్యాన్ని స్థాపించి, సామాజిక న్యాయాన్ని చిత్తశుద్ధితో అమలుచేసిన ప్రజా నాయకుడిగా దేశ చరిత్రలో నిలిచిపోయారు.



## నేడు అన్న ఎన్టీఆర్ జయంతి సందర్భంగా...

మే 28 అనేది కేవలం ఎన్టీఆర్ పుట్టినరోజు మాత్రమే కాదు. తెలుగు జాతి ఆత్మగౌరవం మేల్కొన్న రోజు. రాజకీయాల్లో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన రోజు. ఢిల్లీ అహంకారానికి ఎదురు నిలబడి, చరిత్ర గర్జించిన రోజు. కావున ప్రతి సంవత్సరం తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడు ఒక సాధారణ పార్టీ సమావేశం మాత్రమే కాదు. ఇది కార్యకర్తల ఆత్మీయ కలయిక. పసుపు జెండా వెనుక ఉన్న కోటి మంది ఆశయాల ప్రతిధ్వని. మే 28న ఎన్టీఆర్ జన్మదినం కావడంతో ఆ రోజుకు ప్రత్యేక చారిత్రక ప్రాధాన్యం ఏర్పడింది. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు జరుపుకునే ఒక పండుగలా మారింది. పార్టీ సిద్ధాంతాలపై చర్చలు, రాష్ట్ర రాజకీయాలపై అనేక తీర్మానాలు చేయడం ఆనవాయితీ. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా నెలకొన్న ద్రవ్యోల్బణం, తెలంగాణలో పార్టీ బలోపేతం, సూపర్ సిక్స్ తదితర పథకాలపై ఈ ఏడాది మహానాడులో చర్చించనున్నారు. ప్రజా సమస్యలపై కార్యాచరణ, కార్యకర్తలకు దిశానిర్దేశం, భవిష్యత్ రాజకీయ వ్యూహాలు ప్రకటించబడతాయి.

### ఈ ఏడాది ఆన్‌లైన్‌లోనే...

మనవడు లోకేష్ తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించడంతో ఈ మహానాడు ప్రాధాన్యత సంతరించుకుంది. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్, అభివృద్ధి, అమరావతి, పోలవరం నిర్మాణం, యువతకు ఉపాధి, సంక్షేమం, అభివృద్ధి, సమతుల్యత, పార్టీ భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంటుంది. లోకేష్ చొరవతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలివచ్చాయి. దీనిపై మహానాడులో విస్తృత చర్చ జరగనుంది. ఏటా మే 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. కానీ ఈ ఏడాది పశ్చిమాసియాలో యుద్ధ ఉద్రిక్తతల నేపథ్యంలో పొదుపు చర్యల్లో భాగంగా మహానాడు ఆన్‌లైన్‌కే పరిమితమైంది. గతంలో కోవిడ్ కారణంగా రెండుసార్లు ఈ తరహాలోనే నిర్వహించారు. మొత్తంగా చూస్తే పార్టీ ఆవిర్భవించిన ఈ 44 ఏళ్లలో 38సార్లు మహానాడు నిర్వహించారు.

### ఒకే ఆశయం... ఒకే లక్ష్యంతో వెలుగుదేశంగా...

ఉమ్మడి రాష్ట్రంలో ఒక ప్రభంజనంలా మొదలైన తెలుగుదేశం పార్టీ పాలన ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసింది. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ.. నారా చంద్రబాబునాయుడు దూరదృష్టితో అభివృద్ధి దిశగా విస్తరించింది. ఇప్పుడు యువ నేత నారా లోకేష్ కొత్త తరం నాయకత్వంతో మరింత ఆధునిక దిశగా అడుగులు వేస్తోంది. సమకాలీన సవాళ్లకు సమాధానాలు అందించే బలమైన శక్తిగా రూపాంతరం చెందుతోంది. ఈ మూడు తరాల ప్రయాణం, స్థాపన, స్థిరీకరణ సరికొత్త దిశగా మార్పు చెందింది. తాత, తండ్రి, మనవడు మూడు తరాల కాలక్రమంలోనూ ఒకే ఆశయం, ఒకే లక్ష్యంతో వెలుగు దేశంగా విరాజిల్లుతోంది. ఇప్పటివరకు ఎన్టీఆర్ 8 సంవత్సరాలు, చంద్రబాబు 16 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ప్రస్తుతం చంద్రబాబు కొనసాగుతున్నారు.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 ఏళ్లే కావచ్చు.. కానీ ఆ పార్టీ తెలుగుజాతి చరిత్రను తిరగరాసింది. ఓ కథా నాయకుడిని మహా నాయకునిగా మార్చిన చరిత్ర తెలుగుదేశానిదే. ఆ పార్టీ 44 ఏళ్లను నామమాత్రంగా పూర్తి చేసుకోలేదు, సాధారణంగా గడపలేదు. 24ఏళ్లు అధికారపక్షంలో, 20ఏళ్లు ప్రతిపక్షంలో ఉంది. ఏ పక్షంలో ఉన్నా ప్రజల కోసమే పనిచేసింది. కేంద్రంలో కనీసం ఆరు ప్రభుత్వాలు ఏర్పడ్డానికి, మనగలగడానికి కారణమైంది. జాతీయ స్థాయిలో వందేళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీని ఢీకొని దేశ రాజకీయాలను, ఢిల్లీ పీఠాన్ని కుదిపేసింది. ఒక ప్రాంతీయ పార్టీ పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా నిలిచిన ఘనత కూడా తెలుగుదేశానిదే. జాతీయ పార్టీల్లో లేని సైద్ధాంతిక నిబద్ధత, బలమైన వర్తమానం, ఆశావాహ దృక్పథం, రాజకీయ పరిణితి తెలుగుదేశంలో ఉన్నాయి. అందుకే దేశంలోని అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీలు తెలుగుదేశం విధానాలను, పథకాలను అనుకరిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ప్రజా జీవితంలో రాణిస్తున్న ఎందరో నాయకులకు రాజకీయాల్లో ఓనమాలు నేర్పింది. తెలుగుదేశం పార్టీ భవిష్యత్ నాయకులను తయారు చేసే పాఠశాల. కొంగొత్త రాజకీయ ఆవిష్కరణలకు, నూతన సంస్కరణలకు ప్రయోగశాలగా మారింది.

### తెలుగు రాజకీయాల్లో ధ్రువతార...

దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలకు అద్దంపట్టేలా ఆచరణలో చూపిన మహోన్నత మానవతావాది ఎన్టీఆర్. నాలుగు దశాబ్దాలకు పైగా తెలుగు గడ్డపై కులమతాలకు అతీతంగా, పేదవాడి సంక్షేమం నుంచి ఆధునిక సాంకేతిక శిఖరాల వరకు తెలుగుదేశం వెలుగు ప్రస్థానం అద్భుతం. సంక్షేమాన్ని హక్కుగా మార్చి జనరంజక పాలన అందించారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అనే మూల సిద్ధాంతంతో ఎన్టీఆర్ ప్రారంభించిన తెలుగుదేశం ప్రయాణం.. నాలుగున్నర దశాబ్దాల తర్వాత కూడా తెలుగు రాజకీయాల్లో ఒక ధ్రువతారగా వెలుగుతూనే ఉంది. తెలుగుదేశం కేవలం రాజకీయ పార్టీ కాదు.. ఒక ప్రజా విశ్వాసం. రైతుల నుంచి విద్యార్థుల వరకు, మహిళల నుంచి వృద్ధుల వరకు ప్రతి వర్గానికీ చేరువై తన ప్రత్యేకతను నిలబెట్టుకుంది. ఇది పార్టీ మహానాడు మాత్రమే కాదు.. తెలుగు జాతి రాజకీయ పునర్నిర్మాణ ప్రస్థానంలో మైలురాళ్లు.

### పేదల గుండెల్లో దేవుడు ఎన్టీఆర్...

సంక్షేమంలో నూతన యుగానికి శ్రీకారం చుట్టిన ఎన్టీఆర్ నిర్ణయాలు.. భారతదేశ సంక్షేమ పథకాల రూపురేఖలను పూర్తిగా మార్చివేశాయి. సంక్షేమ రాజ్యానికి బలమైన పునాదులు వేసి పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన దేవుడు ఎన్టీఆర్. పాలనా సంస్కరణల్లో కొత్త ఒరవడి తెచ్చి అభివృద్ధికి బాటలు వేసిన దార్శనికుడు. పార్టీ పెట్టిన సందర్భంలో కొందరు మీ సిద్ధాంతం ఏమిటని అడిగితే.. పేదవాడికి పట్టెడన్నం పెట్టడం, నిలువనీడ కల్పించడం, ఒంటి నిండా బట్టకప్పుకుని ఆత్మగౌరవంతో జీవించే పరిస్థితులు కల్పించడమే నా సిద్ధాంతం అన్నారు. రాజకీయాలు కొన్ని వర్గాలకు, కుటుంబాలకు పరిమితమైన రోజుల్లో బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ భాగస్వామ్యం కల్పించారు. వారిని చట్టసభలకు పంపి రాష్ట్రంలో రాజకీయ, ఆర్థిక, సామాజిక విప్లవం తెచ్చారు.

తెలుగుదేశం కోట్లాది తెలుగు ప్రజల ఆశల ప్రతిరూపం. మూడు తరాల వెలుగు ప్రస్థానం. మొదటితరం ఆత్మగౌరవం, సంక్షేమ రాజ్యం, సామాజిక న్యాయంతో తెలుగు జాతికి ఒక గుర్తింపు తెచ్చారు. ఎన్టీఆర్ ఆత్మగౌరవ నినాదం ఈనాటికీ తెలుగు ప్రజల గుండెల్లో జాతీయ గీతంలా మార్మోగుతూనే ఉంది. రెండో తరంలో చంద్రబాబు.. ఎన్టీఆర్ వేసిన పునాదిపై అభివృద్ధి అనే మహా సౌధాన్ని నిర్మించారు. తన దార్శనికతతో ఐటీ విప్లవాన్ని తీసుకొచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టారు. తెలుగుదేశంలో మూడో తరం నాయకత్వం తెరపైకి వచ్చింది. ఎన్టీఆర్ వారసత్వాన్ని నిలబెట్టగలడన్న నమ్మకాన్ని నారా లోకేష్ కలిగించారు. ఆధునిక ప్రపంచంలో సాంకేతికతను ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు తండ్రి బాటలో పయనిస్తున్నారు. తాత, తండ్రి నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకుని తనదైన శైలిలో దూసుకుపోతూ తెలుగుదేశానికి ఆశాకిరణంలా మారారు. పార్టీలో కోటి మంది సభ్యులను చేర్చి వారికి బీమా సౌకర్యం కల్పించారు. వినూత్న కార్యక్రమాలతో కార్యకర్తలకు చేరువయ్యారు. యువగళం పాదయాత్ర ఆయన రాజకీయ జీవితాన్ని మలుపుతిప్పి వెలుగు నింపింది.

### అజేయమైన శక్తిగా తెలుగుదేశం

తెలుగుదేశం పార్టీ ప్రయాణం ఒక తరానికే కాదు తరతరాలకు బాటలు వేసే విశ్వాస యాత్ర. అభివృద్ధి, సంక్షేమ రాజ్యాలతో ప్రగతి పథంలో నడిపించడంతో తెలుగుదేశం ఒక శక్తివంతమైన ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుంది. ఈ సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో, ఎన్నెన్నో ఆటుపోట్లు, మరెన్నో సంక్షోభాలు, కుట్రలు, కుతంత్రాలు తట్టుకుని సమున్నతంగా నిలబడింది. సంక్షోభం ఎదురైనప్పుడల్లా కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు చేరువయ్యారే తప్ప ఎక్కడా అదరలేదు, బెదరలేదు. మారుతున్న కాలానికి అనుగుణంగా మారుతూ, అభివృద్ధి లక్ష్యాన్ని మరువకుండా ఎన్టీఆర్ సిద్ధాంతాలు, ఆశయాలను కొనసాగిస్తూనే ఉంది. ప్రజలతో మమేకమై అజేయమైన శక్తిగా ఎదుగుతూనే ఉంది.

**మన్నవ సుబ్బారావు**

గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్








# వెండి తెర ఇలవేల్పు...

# అన్న ఎన్టీఆర్

1923 మే 28న కృష్ణా జిల్లా నిమ్మకూరు అనే చిన్న గ్రామంలో జన్మించిన ఎన్టీఆర్... చిన్నప్పటి నుంచే కష్టాలను ఎదుర్కొన్నారు. ఈరోజు చాలా మంది చిన్న సమస్యకే నిరాశపడిపోతారు. కానీ ఎన్టీఆర్ జీవితం మొత్తం పోరాటమే. ఇంటర్ చదివేటప్పుడు కుటుంబానికి సహాయం చేయడానికి సైకిల్‌పై తిరిగి హోటళ్లకు పాలు పోశారు. కొన్నాళ్లు పొగాకు వ్యాపారం చేశారు. ప్రింటింగ్ ప్రెస్ నడిపి నష్టపోయారు. ప్రభుత్వ ఉద్యోగం వచ్చినా... అక్కడి పరిస్థితులతో రాజీపడలేక ఉద్యోగాన్ని వదిలేశారు. అంటే ఆయనకు డబ్బుకంటే విలువలు ముఖ్యం. అక్కడి నుంచి సినిమాల్లోకి అడుగుపెట్టారు. ఈరోజు సినిమాల్లో అవకాశం కోసం ఎంత పోటీ ఉంటుందో అందరికీ తెలుసు. ఆ కాలంలో అయితే ఇంకా కష్టం. కానీ ఎన్టీఆర్ కష్టపడ్డారు... నేర్చుకున్నారు... తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. 1949లో వచ్చిన "మన దేశం" సినిమాతో ఆయన సినీ ప్రయాణం ప్రారంభమైంది. ఆ తర్వాత "పల్లెటూరి పిల్ల", "పాతాళభైరవి", "మాయాబజార్", "లవకుశ", "దానవీరశూరకర్ణ" లాంటి చిత్రాలతో తెలుగు సినిమా చరిత్రను మార్చేశారు. ఇప్పుడు CGI, VFX, AI టెక్నాలజీ ఉన్న కాలం ఇది. కానీ అప్పట్లో కేవలం నటనతోనే ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు ఎన్టీఆర్. రాముడిగా కనిపిస్తే ప్రజలు నిజంగానే శ్రీరాముడిని చూసినట్టు భావించేవారు. కృష్ణుడిగా కనిపిస్తే ఇళ్లలో ఆయన ఫొటోలకు పూజలు జరిగేవి. వేంకటేశ్వరస్వామిగా నటించిన తర్వాత థియేటర్ల దగ్గర హుండీలు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఎందుకంటే ఆయన కేవలం పాత్రలు చేయలేదు... ఆ పాత్రలుగా జీవించారు. అందుకే ఆయన్ను "విశ్వ విఖ్యాత నట సార్వభౌమ" అని పిలిచారు.

## సమాజ సేవకుడు

కానీ ఎన్టీఆర్ గొప్పతనం కేవలం సినిమాల్లోనే కాదు. సమాజం కోసం ఆయన చేసిన సేవలో ఉంది. రాయలసీమలో కరువు వస్తే తోటి కళాకారులతో కలిసి నిధులు సేకరించారు. భారత్-చైనా యుద్ధ సమయంలో జాతీయ రక్షణ నిధికి విరాళాలు సేకరించారు. దివిసీమ ఉప్పెన బాధితుల కోసం వీధుల్లో జోలె పట్టారు. ప్రజలు కష్టాల్లో ఉంటే... స్టార్ ఇమేజ్ గురించి కాదు, వారికి ఎలా సహాయం చేయాలి అని ఆలోచించారు. ఈరోజు చాలా మంది సెలబ్రిటీలు ట్వీట్లు చేస్తే వార్త అవుతుంది. కానీ ఎన్టీఆర్ ప్రజల కోసం రోడ్లపైకి వచ్చేవారు. అందుకే ప్రజలు ఆయన్ను "అన్న" అని పిలిచారు. అయితే ఆయన జీవితంలో అత్యంత గొప్ప అధ్యాయం రాజకీయ ప్రవేశం. 1980ల్లో తెలుగు ప్రజల్లో ఒక బాధ ఉండేది. "మనకు ఢిల్లీలో గౌరవం లేదు" అన్న భావన ఉండేది. ఆ సమయంలో ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నారు. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించారు. ఆ రోజు కేవలం ఒక పార్టీ పుట్టలేదు. తెలుగు ఆత్మగౌరవ ఉద్యమం ప్రారంభమైంది. "నేను తెలుగువాడిని... నాది తెలుగుదేశం పార్టీ" అని ఆయన చెప్పిన మాటలు ప్రజల్లో అగ్ని రగిలించాయి. ఆ రోజుల్లో రాజకీయాల్లో పెద్ద కుటుంబాలే ఆధిపత్యం చెలాయించేవి. సామాన్యుడికి అవకాశం ఉండేది కాదు. కానీ ఎన్టీఆర్ రాజకీయాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఒక పాత చెవ్రొలెట్ వ్యాన్‌ను "చైతన్య రథం"గా మార్చి గ్రామ గ్రామాన తిరిగారు. రోడ్లపైనే నిద్రించారు. చెట్టు నీడలో విశ్రాంతి తీసుకున్నారు. ప్రజల సమస్యలు విన్నారు.



## పాలనలో సంచలన నిర్ణయాలు

"తెలుగుదేశం పిలుస్తోంది రా... కదలిరా!" అన్న ఆయన పిలుపు తెలుగు ప్రజల్లో విప్లవం తీసుకొచ్చింది. కేవలం 9 నెలల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడం భారత రాజకీయ చరిత్రలోనే అద్భుతం. 1983లో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఎన్టీఆర్ పాలనలో ఎన్నో సంచలన నిర్ణయాలు వచ్చాయి. రూ.2కే కిలో బియ్యం పథకం, పేదలకు ఇళ్లు, స్త్రీలకు తండ్రి ఆస్తిలో సమానహక్కు, మండల వ్యవస్థ, బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు... ఇవి అన్నీ ఆ కాలానికి విప్లవాత్మక నిర్ణయాలు.

ఇప్పుడు మహిళా సాధికారత గురించి అందరూ మాట్లాడుతున్నారు. కానీ మహిళలకు సమాన ఆస్తి హక్కు ఇచ్చిన తొలి నాయకుడు ఎన్టీఆర్. ఇప్పుడు గ్రామ స్థాయి పరిపాలన గురించి మాట్లాడుతున్నారు. కానీ మండల వ్యవస్థ తీసుకువచ్చి అధికార వికేంద్రీకరణ చేసిన నాయకుడు ఎన్టీఆర్. ఇప్పుడు సంక్షేమం గురించి మాట్లాడుతున్నారు. కానీ పేదల ఆకలి గురించి ఆలోచించి రూ.2 బియ్యం పథకం ప్రారంభించిన నాయకుడు ఎన్టీఆర్. అందుకే ప్రజలు ఆయన్ను కేవలం ముఖ్యమంత్రిగా కాదు... ప్రజా నాయకుడిగా గుర్తుంచుకున్నారు.

## తెలుగు భాషపై ప్రేమ

ఎన్టీఆర్ జీవితంలో మరో గొప్ప విషయం ఏమిటంటే... ఎంత ఎత్తుకు ఎదిగినా తెలుగు సంస్కృతిని ఎప్పుడూ మర్చిపోలేదు. తెలుగు భాషపై ఆయనకు అపారమైన ప్రేమ. తెలుగు ప్రజలపై అపారమైన గౌరవం. ఆయన ప్రసంగాలు వింటే ఈరోజుకీ గర్వంగా అనిపిస్తుంది. "తెలుగువాడి తల ఎప్పుడూ వంగకూడదు" అన్నది ఆయన సిద్ధాంతం. ఈరోజు యువతకు ఎన్టీఆర్ జీవితం ఒక గొప్ప పాఠం చెబుతుంది. కష్టాలు వచ్చినప్పుడు వెనక్కి తగ్గకూడదు. విజయం వచ్చినప్పుడు అహంకారం వద్దు. ప్రజల ప్రేమ సంపాదించాలి అంటే నిజాయితీగా ఉండాలి. లీడర్ కావాలి అంటే ప్రజల కోసం బతకాలి. ఈరోజు చాలా మంది రాజకీయాలను కేవలం పదవుల కోసం చూస్తున్నారు.

**తెలుగు యువత ఈరోజు "సక్సెస్" అంటే సోషల్ మీడియాలో వైరల్ అవ్వడం అనుకుంటోంది...**
**"హీరో" అంటే స్టైల్, ఫ్యాన్ ఫాలోయింగ్, మాస్ ఇమేజ్ అనుకుంటోంది...**
**కానీ ఒక మనిషి సినిమాల్లో దేవుడిలా కనిపించి... నిజ జీవితంలో కోట్లాది ప్రజలకు దేవుడిలా నిలిస్తే?**
**ఒక నటుడు ప్రజల గుండెల్లో నాయకుడిగా మారితే?**
**ఒక వ్యక్తి జీవితమే ఒక ఉద్యమంగా మారితే?**
**అదే నందమూరి తారక రామారావు... మన ఎన్టీఆర్.**
**ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు కేవలం ఒక పేరు కాదు...**
**తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక.**
**మొన్నటి తరానికి సినీ కథా నాయకుడు.**
**నిన్నటి తరానికి ప్రజా నాయకుడు.**
**నేటి తరానికి యుగ పురుషుడు.**
**ఈరోజు యువతకు ఎన్టీఆర్ గురించి పూర్తిస్థాయిలో తెలియకపోవచ్చు.**
**కానీ ఆయన జీవితం గురించి చదివితే... "లీడర్ అంటే ఎవరు?", "ప్రజల కోసం బతకడం అంటే ఏమిటి?" అనేది అర్థమవుతుంది.**

కానీ ఎన్టీఆర్ రాజకీయాలను సేవగా చూశారు. సినిమాల్లో కోట్లాది అభిమానులు ఉన్న సమయంలో కూడా... అన్నీ వదిలేసి ప్రజల కోసం రాజకీయాల్లోకి రావడం చిన్న విషయం కాదు. అందుకే ఈరోజు కూడా ఎన్టీఆర్ గురించి మాట్లాడితే తెలుగు ప్రజల కళ్లలో భావోద్వేగం కనిపిస్తుంది.

## ఎన్టీఆర్... ఒక ఆలోచన, ఒక విప్లవం

ఆయన నిర్మించిన తెలుగుదేశం పార్టీ తర్వాత చంద్రబాబునాయుడు నాయకత్వంలో అభివృద్ధి రాజకీయాలకు ప్రతీకగా మారింది. హైదరాబాద్ ఐటీ అభివృద్ధి నుంచి ఆంధ్రప్రదేశ్ విజన్ వరకు చంద్రబాబు ఆ ఆశయాలను ముందుకు తీసుకెళ్లారు. ఇప్పుడు అదే సిద్ధాంతాలను యువతకు దగ్గర చేస్తూ నారా లోకేష్ కొత్త తరం నాయకత్వాన్ని నిర్మిస్తున్నారు. యువగళం పాదయాత్ర ద్వారా యువత సమస్యలు వినడం... టెక్నాలజీ, ఉద్యోగాలు, స్టార్టప్స్ గురించి మాట్లాడడం... కొత్త తరానికి రాజకీయాలపై ఆసక్తి కలిగిస్తోంది. కానీ ఈ ప్రయాణానికి పునాది మాత్రం ఎన్టీఆర్ వేసింది. ఎందుకంటే ఎన్టీఆర్ కేవలం ఒక వ్యక్తి కాదు... ఒక ఆలోచన. ఒక విప్లవం. ఒక భావోద్వేగం. తెలుగు ప్రజలకు ఆత్మగౌరవం అంటే ఏమిటో నేర్పిన నాయకుడు. పేదవాడికి ప్రభుత్వం కూడా తనదే అన్న నమ్మకం ఇచ్చిన నాయకుడు. సినిమాల్లో దేవుడిగా కనిపించి... నిజ జీవితంలో ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచిన మహా నేత. ఈరోజు సోషల్ మీడియాలో "లెజెండ్" అనే పదం చాలా సులభంగా వాడేస్తున్నారు. కానీ నిజమైన లెజెండ్ అంటే కాలం మారినా ప్రజల ప్రేమ తగ్గకుండా ఉండే వ్యక్తి. ఆయనే ఎన్టీఆర్.

తెలుగు జాతి ఉన్నంత వరకు...
తెలుగు భాష ఉన్నంత వరకు...
తెలుగు ఆత్మగౌరవం ఉన్నంత వరకు...
ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది.
ఎందుకంటే కొందరు చరిత్రలో భాగమవుతారు...
కానీ ఎన్టీఆర్‌లాంటి వారు చరిత్రనే మార్చేస్తారు.
అన్న ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా ఘన నివాళులు....

**దుత్తలూరు శశికుమార్**
**తెలుగుదేశం సైనికుడు**








# స్వర్ణాంధ్ర విజన్ 2047 సాదిద్దాం...
## సైకిల్‌పై మహానాడు పండుగకు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



ఎచ్చెర్ల (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకమైన పసుపు పండగ మహానాడు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ విధానంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఎచ్చెర్ల నియోజకవర్గంలో 10 క్లస్టర్లలో జరుగుతున్న హైబ్రిడ్ మహానాడు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ ప్రధమంగా రణస్థలం మండలం జె. ఆర్.పురం హెడ్ క్వార్టర్‌లోని కళ్యాణ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... నాయకులకు, కార్యకర్తలకు అందరికీ మహానాడు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహానాడు అనేది ముఖ్యంగా మనందరి కార్యకర్తల పండగని, పార్టీ అధిష్టానం ముఖ్యంగా కార్యకర్త అధినేత అనే నినాదాన్ని తీసుకొని కార్యకర్తల సంక్షేమం, వారికి పార్టీలో సముచిత కల్పించే విధంగా మహానాడు వేదికగా తీర్మానాలు చేయటం బహుశా ప్రపంచంలో మరేయితర పార్టీకి ఉండకపోగా, ప్రధానంగా కార్యకర్తలను ఉద్దేశించి ఇటువంటి కార్యక్రమాలు చేయడం తెలుగుదేశంపార్టీకి కార్యకర్తలపై ఉన్న విశ్వసనీయతకు నిదర్శనమన్నారు. డిజిటల్ మహానాడు– 2026 యొక్క ప్రధాన థీమ్ "స్త్రీ శక్తి "అనే నినాదాన్ని తీసుకొని పార్టీ అధిష్టానం మహిళల రక్షణ, సాధికారత, అభ్యున్నతకై తీర్మానాలను ఆమోదించి మహిళల హక్కులు, చట్ట సభల్లో రిజర్వేషన్లు, మరియు రాజకీయ ఎదుగుదలకు తీసుకుంటున్న చర్యల గురించి మహానాడు వేదికగా ప్రత్యేకంగా చర్చలు జరపడం అనేది తెలుగుదేశం పార్టీకి మహిళల అభ్యున్నతి పట్ల ఉన్న అంకిత భావానికి నిదర్శనమన్నారు. ఈ రెండు రోజులు పాటు నాయకులు, కార్యకర్తలు అందరూ మరింత ఉత్సాహంతో ముందుకొచ్చి హైబ్రిడ్ మహానాడు – 2026 కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేసి రికార్డు సృష్టించాలని, అలాగే 44 ఏళ్ల టీడీపీ చరిత్ర సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం సాంకేతిక ప్రగతికి మారుపేరుగా నిలిచిందన్నారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తిని, మన జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు స్థితి ప్రజ్ఞతను, యువ నాయకులు నారా లోకేష్ పోరాట పటిమతో ముందుకు సాగి చంద్రబాబునాయుడు, లోకేష్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధిద్దామని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు శ్రేణులు పిలుపునిచ్చారు.

# కేడర్‌లో సరికొత్త ఉత్సాహాన్ని నింపిన హైబ్రీడ్ మహానాడు

**● విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఘనంగా 'మహానాడు 2026' వేడుకలు**



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో 'మహానాడు 2026' వేడుకలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో ప్రారంభమయ్యాయి. గోపాలపట్నంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు పి.జి.వి.ఆర్. నాయుడు, యువనేత పెతకంశెట్టి మౌర్య సింహ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గణబాబు, మౌర్య సింహాలు తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, కేడర్‌లో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు.

**12 క్లస్టర్లలో 'వర్చువల్ మహానాడు' ప్రత్యక్ష ప్రసారం:**

విశాఖ పశ్చిమ నియోజకవర్గ చరిత్రలోనే సరికొత్తగా, సాంకేతికతను జోడించి ఈసారి మహానాడును ప్రతి కార్యకర్తకూ డిజిటల్ పద్ధతిలో చేరువ చేశారు. గోపాలపట్నంలోని ప్రధాన కార్యాలయంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 12 క్లస్టర్లలోని 12 ప్రత్యేక వేదికలలో ఈ వర్చువల్ మహానాడు వేడుకలు ఏకకాలంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయం నుండి జరుగుతున్న ఈ ప్రతిష్టాత్మక మహానాడు కార్యక్రమాన్ని, ఆయా క్లస్టర్ వేదికలలో ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్ల ద్వారా స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ప్రధాన కార్యాలయంలో ప్రభుత్వ విప్ గణబాబు, మౌర్య సింహాలు శ్రేణులతో కలిసి లైవ్ స్క్రీనింగ్‌ను వీక్షించారు. అనంతరం గణబాబు అని క్లస్టర్ల వేదికల వద్దకు వెళ్ళి అక్కడ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గణబాబు మాట్లాడుతూ... పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ఇంధన పొదుపులో భాగంగా, కార్యకర్తలు ఎక్కడికక్కడ క్లస్టర్ల పరిధిలోనే డిజిటల్ వేదికల ద్వారా మహానాడులో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు.

# విజయవాడ పార్లమెంట్‌లో తొలిరోజు మహానాడు గ్రాండ్ సక్సెస్



విజయవాడ( పార్లమెంట్) విజయవాడ పార్లమెంట్ పరిధిలో తొలిరోజు మహానాడు కార్యక్రమం కార్యకర్తల కోలాహలంతో గ్రాండ్ సక్సెస్ గా ముగిసింది తొలిరోజు మహానాడులో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని సుడిగాలి పర్యటన చేపట్టారు ఏకంగా ఒక్కరోజే నాలుగు నియోజకవర్గాల్లో లోని 11 చోట్ల వర్చువల్ మహానాడులో ఆయన పాల్గొని కార్యకర్తల్లో జోష్ నింపారు విజయవాడ తూర్పు , సెంట్రల్, పశ్చిమ, మైలవరం నియోజకవర్గం ఎంపీ చిన్ని పర్యటించారు ఈ కార్యక్రమాలలో తూర్పు నియోజకవర్గం నుండి టిడిపి సీనియర్ నాయకులు బొప్పన భవ కుమార్ సెంట్రల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బోండా ఉమ మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌తో కలిసి నియోజకవర్గాల్లో జరిగిన మహానాడులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ తెలుగుజాతి గర్వించదగ్గ వ్యక్తి తెలుగు వారు ఎక్కడున్నా చిరస్మరణీయమైనటువంటి వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు అని అన్నారు. నందమూరి తారక రామారావు ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు .ఇప్పటివరకు జరిగిన మహానాడులు అన్నిటిలోనూ ఈ మహానాడు చాలా ప్రత్యేకమైనదని ప్రతి నియోజకవర్గం లో ఉన్న క్లస్టర్ పరిధిలో మహానాడు జరగడం కార్యకర్తలు అందరూ అక్కడికి వచ్చి మహానాడు ను జయప్రదం చేయడం చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు.ముఖ్యంగా స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే పెంచిందని గుర్తు చేశారు. మహానాడు తెలుగువారి అందరి పండుగ అని భారత దేశంలోనీ అన్ని ప్రాంతీయ పార్టీలన్నింటిలో నెంబర్ వన్ గా నిలబడింది కేవలం తెలుగుదేశం పార్టీ అని చిన్ని తెలిపారు.కార్యకర్తల వల్లే ఈరోజు తెలుగుదేశం పార్టీ ఈ స్థాయిలో ఉందని కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.

# టీడీపీలో పనిచేసే వారికి తగిన గుర్తింపు



విజయనగరం రూరల్: తెలుగుదేశం పార్టీలో కష్టపడి, అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే అదితి గజపతిరాజు అన్నారు. బుధవారం విజయనగరం నియోజకవర్గంలో మెసానిక్ టెంపుల్ వద్ద దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, మహానాడును ఆమె ప్రారంభించారు. స్వర్గీయ ఎన్టీఆర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాన్య కార్యకర్తలు, నాయకులను స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఎమ్మెల్యేలు, ఎంపీలుగా మహోన్నత పదవులు ఇచ్చి గౌరవించారని చెప్పారు. అనంతరం నియోజకవర్గంలో 5 వేదికల్లో క్లస్టర్ స్థాయిల్లో జరుగుతున్న మహానాడు కార్యక్రమాలను ఆమె పరిశీలించారు.

# మై టీడీపీ యాప్‌తో కింది స్థాయి కార్యకర్తకూ గుర్తింపు

**●మహానాడులో తీర్మానం ప్రవేశపెట్టిన కిమిడి నాగార్జున**




విజయనగరం (చైతన్యరథం): సాంకేతిక పరిజ్ఞానాన్ని కింది స్థాయి కార్యకర్త వరకు తీసుకెళ్లవచ్చని 'మై టీడీపీ' యాప్ నిరూపించిందని విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షులు కిమిడి నాగార్జున పేర్కొన్నారు. బుధవారం గుంటూరులోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన హైబ్రిడ్ మహానాడు కార్యక్రమంలో 'మై టీడీపీ' యాప్‌పై తీర్మానాన్ని నాగార్జున ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ... 'మై టీడీపీ' యాప్ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు పార్టీ కార్యకర్తలు నిర్వహిస్తున్న కార్యక్రమాలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తే రాష్ట్రవ్యాప్తంగా అందరూ వీక్షించే అవకాశం కలిగిందన్నారు. పార్టీ కార్యకర్తల పనితీరుకు గుర్తింపు లభించేలా ఈ యాప్ ఉపయోగపడుతోందని చెప్పారు. ఐటీ రంగాన్ని తొలి నుంచే ప్రోత్సహించిన నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి వల్లే రాష్ట్రంలో సాంకేతిక అభివృద్ధికి పునాది పడిందన్నారు. అనంతరం ఐటీ శాఖ బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ కూడా సమాచార సాంకేతిక రంగానికి ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. ఈ ప్రభావంతో విశాఖపట్నంలో గూగుల్, కాగనిజాంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వంటి సంస్థలు స్థాపించబడ్డాయని తెలిపారు. దీంతో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. తనకు విజయనగరం డీసీసీబీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సహకార రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు.

# రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమమే టీడీపీ లక్ష్యం

**●ఆముదాలవలస మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే కూన రవికుమార్**



ఆముదాలవలస (చైతన్యరథం): నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం ఘనంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే, అన్ని క్లస్టర్లలో జరుగుతున్న ఏర్పాట్లు, కార్యకలాపాలు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తల సమన్వయాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన ఎమ్మెల్యే కూన రవికుమార్ మహానాడు కార్యక్రమం తెలుగుదేశం పార్టీకి ఎంతో ప్రతిష్టాత్మకమైందని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అన్ని మండలాల్లో కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో పాల్గొంటుండటం ఆనందంగా ఉందని, మహానాడు ద్వారా పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి లక్ష్యాలు ప్రజల్లోకి మరింత బలంగా వెళ్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... "తెలుగుదేశం అంటే తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక. 44 ఏళ్ల తెలుగుదేశం పార్టీ ప్రస్థానంలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. రాష్ట్ర అభివృద్ధికి పునాది వేసిన పార్టీ తెలుగుదేశమే. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు అభివృద్ధి ఫలాలు అందించిన ఘనత టీడీపీదే" అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అత్యద్భుతంగా అభివృద్ధి చేసిన నాయకత్వం తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు. అలాగే భవిష్యత్తులో కూడా ప్రజల సంక్షేమం, రాష్ట్ర పురోగతే పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహానాడు ద్వారా పార్టీ చరిత్ర, సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు స్పష్టమైన దిశానిర్దేశం లభిస్తోందన్నారు.




చైతన్యరథం

## జోన్ - 2 (కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)

# ఏలూరులో హైబ్రీడ్ మహానాడుకు విశేష స్పందన

ఏలూరు (చైతన్యరథం): పార్టీ అధినేతలిచ్చిన ఆదేశాలేవైనా తూచా తప్పకుండా పాటించే క్రమశిక్షణ కలిగిన క్షేత్రస్థాయి కార్యకర్తలే తెలుగు దేశం పార్టీకి కంచుకోట అని టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అభివర్ణించారు. తెలుగుదేశం పార్టీ రెండు రోజుల మహానాడు పండుగను క్లస్టర్‌ల పరిధిలో, ప్రత్యేక వేదికల్లో నిర్వహించుకోవడం ఎంతో సంతోషదాయకమని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీ అధినేతలిచ్చే సందేశాలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి కార్యకర్తా సంసిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే హైబ్రిడ్ మహానాడు కార్యక్రమానికి ప్రత్యేకంగా ముస్తాబైన ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం, క్లస్టర్‌ల వారీగా పసుపు వర్ణాన్ని సంతరించుకుంది. దీనిలో భాగంగానే నియోజకవర్గంలోని మొత్తం 11 క్లస్టర్‌ల పరిధిలోనూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలపై హైబ్రిడ్ మహానాడు కార్యక్రమాన్ని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆధ్వర్యంలో బుధవారం పండుగ వాతావరణంలో ప్రారంభించారు. ఇదేక్రమంలో 4వ క్లస్టర్ పరిధిలో ఏలూరు అమీనా పేటలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్‌లోని టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే, మేయర్, ఇతర నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం పార్టీ కార్యాలయం చేరుకుని 4వ క్లస్టర్ సమావేశంలో పాల్గొన్నారు. హైబ్రిడ్ మహానాడుకు కార్యకర్తలే అధినేతలనే నవ్యాలోచనలతో ముందుకెళ్ళడం ఆదర్శనీయం.

# మహానాడు.. తెలుగు ప్రజల భావోద్వేగం : ప్రత్తిపాటి పుల్లారావు

**●పార్టీలో మహిళల ప్రాతినిధ్యం పెంచాలన్న లోకేశ్ నిర్ణయంపై హర్షాతిరేకాలు**

చిలకలూరిపేట (చైతన్యరథం): మహానాడు కేవలం పార్టీ కార్యక్రమం కాదని.. తెలుగుప్రజలు అనుభవించే గొప్ప భావోద్వేగమని, టీడీపీ పండగ నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆనందోత్సాహాల మధ్య జరుగుతోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మహానాడు నిర్వహణలో భాగంగా హైబ్రిడ్ మోడ్‌లో చిలకలూరిపేట పట్టణ పరిధిలోని క్లస్టర్లలోని కార్యక్రమాలను నరసరావుపేట పార్లమెంట్ కో ఆర్డినేటర్ బీ.టీ.నాయుడు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి స్వయంగా పరిశీలించారు. 5 క్లస్టర్ల ఇన్‌ఛార్జులు, పార్టీ శ్రేణులతో ఇరువురు నేతలు స్వయంగా మాట్లాడారు. తొలుత పలు క్లస్టర్లలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులు అర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రత్తిపాటి పార్టీ సీనియర్ కార్యకర్తల్ని సన్మానించి, వారి ఆలోచనలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం ఇరువురు విలేకరులతో మాట్లాడారు.

**జిల్లాలో తొలిస్థానం...రాష్ట్రంలో 12వ స్థానం : బీ.టీ.నాయుడు**



హైబ్రిడ్ మోడ్ మహానాడుపై చిలకలూరిపేట పార్టీ శ్రేణులు మంచి అవగాహన, ఆసక్తితో పనిచేశాయని, సీనియర్ నాయకులు ప్రత్తిపాటి నాయకత్వంలో క్రమశిక్షణ, పట్టుదలతో తొలిరోజు కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని నరసరావుపేట పార్లమెంట్ కో ఆర్డినేటర్ బీ.టీ.నాయుడు పేర్కొన్నారు. హైబ్రిడ్ మోడ్ మహానాడు డిజిటల్ అటెండెన్స్‌లో చిలకలూరిపేట నియోజకవర్గం జిల్లాలో ప్రథమస్థానంలో నిలవగా, రాష్ట్రంలో 12వ స్థానంలో నిలిచినట్టు నాయుడు చెప్పారు.

**లోకేశ్ ప్రకటనపై మహిళల్లో హర్షాతిరేకాలు**

తాజా మహానాడు సాక్షిగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారాలోకేశ్ చేసిన ప్రకటనపై యావత్ మహిళా లోకం నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవతున్నాయని ప్రత్తిపాటిచెప్పారు. స్వర్గీయ ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, ప్రత్యేక విద్యావ్యవస్థలు ఏర్పాటుచేస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నారీలోక ఆర్థిక శక్తి, వారి ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పాడన్నారు. అన్నిరంగాల్లో ముందున్న స్త్రీమూర్తులను రాజకీయాల్లోనూ ఉన్నతస్థానాల్లో నిలపడం ద్వారా ప్రజలకు మరింత మేలు చేయాలన్నయువనేత లోకేశ్ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు.

# లోకేష్ 33% రిజర్వేషన్ అభినందనీయం : కేంద్ర మంత్రి పెమ్మసాని

**●గుంటూరు పార్లమెంట్‌లోని పలుచోట్ల డిజిటల్ మహానాడు కార్యక్రమాలకు హాజరు**

**●కార్యకర్తలతో కలిసి క్లస్టర్ స్థాయి డిజిటల్ మహానాడు కార్యక్రమాలను వీక్షించిన పెమ్మసాని**



గుంటూరు (చైతన్యరథం): నగరంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లోని పలు డివిజన్లలో ఏర్పాటు చేసిన మహానాడు – 2026 డిజిటల్ క్లస్టర్ కార్యక్రమాల్లో గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు పశ్చిమ తూర్పు నియోజకవర్గాలలో బుధవారం పాల్గొన్నారు. మొదటగా టీడీపీ సీనియర్ నాయకులు ఉల్లి గోపాల్‌రావు, నీలం ప్రసాదరావు ఆధ్వర్యంలో స్థానిక 18, 20వ డివిజన్ల పరిధిలో నల్లచెరువు సమీపంలోని సంపత్ నగర్‌లో ఏర్పాటు చేసిన డిజిటల్‌గా క్లస్టర్ స్థాయిలో మహానాడు జరిగిన కార్యక్రమానికి, అలాగే గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 35, 19 డివిజన్లు, అలాగే 33, 36, 37 డివిజన్లు కలిపి ఏర్పాటు చేసిన డిజిటల్ మహానాడు క్లస్టర్ కార్యక్రమాల్లో... అనంతరం 42, 43 డివిజన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ మహానాడు కార్యక్రమానికి.. తదుపరి భారత్‌పేటలోని మదర్ తెరిసా కమిటీ హాల్‌లో 23, 49 డివిజన్ల పరిధిలో ఏర్పాటు చేసిన మహానాడు – 2026 క్లస్టర్ కార్యక్రమంలో... అనంతరం టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ మహానాడు కార్యక్రమానికి పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులకు మహానాడు ఒక మహా పండుగ లాంటిదని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇంధన పొదుపు పిలుపునకు అనుగుణంగా ఈసారి మహానాడును క్లస్టర్ విధానంలో డిజిటల్ రూపంలో నిర్వహించడం జరిగిందన్నారు. పార్టీలో ప్రధాన బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్ నాయకత్వంలో మహానాడు కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి వచ్చినా, రాకపోయినా 2029 ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని నారా లోకేష్ ప్రకటించడం మహిళా సాధికారత దిశగా చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి అనే ద్వంద్వ లక్ష్యంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తూ తన మార్కు పరిపాలనను చూపిస్తున్నారన్నారనీ వివరించారు. అలాగే పబ్లిక్ వైఫై ద్వారా ప్రజలకు అందుబాటు ధరల్లో అవసరమైన ఇంటర్నెట్ సేవలు అందించడమే లక్ష్యమని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు పెమ్మసాని సమాధానమిచ్చారు. హోటళ్లు, బస్టాండ్లు, ఇతర ప్రజా ప్రదేశాలకు వెళ్లిన ప్రతి ఒక్కరికీ ఉపయోగపడేలా ఈ తరహా ఇంటర్నెట్ అందుబాటులోకి తీసుకురావడమే పబ్లిక్ వైఫై ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమాల్లో పలువురు టీడీపీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డిజిటల్ మహానాడుతో టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం

## : ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వెల్లడి



కొత్తపేట (చైతన్యరథం): నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ 44వ మహానాడును డిజిటల్ విధానంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా క్లస్టర్ల వారీగా జరుగుతున్న ఈ మహానాడులో భాగంగా కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని 10 క్లస్టర్లలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మహానాడు కార్యక్రమాలకు ప్రాధాన్యతను చాటిచెప్పేలా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఈవీ వాహనంపై వాడపాలెంలోని తన నివాసం నుంచి బయలుదేరి కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన 6వ క్లస్టర్ సమావేశానికి చేరుకున్నారు. అక్కడ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహానాడు రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమం ప్రారంభంలో పార్టీ గీతాన్ని ఆలపిస్తూ కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపారు. మహానాడు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టీడీపీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే, పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తలకు ఎన్టీఆర్ అందించిన ప్రేరణను గుర్తు చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తే టీడీపీకి అసలైన బలం అని అన్నారు. ఎల్ఈడి స్క్రీన్‌ల ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రసంగాలను కార్యకర్తలతో కలిసి వీక్షించిన ఎమ్మెల్యే, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సమర్థంగా పనిచేస్తోందన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని వివరించారు. మీడియాతో మాట్లాడిన ఆయన, ఇంధన పొదుపు మరియు సాంకేతిక వినియోగాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈసారి మహానాడును డిజిటల్ రూపంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు క్లస్టర్ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం వల్ల గ్రామ స్థాయి కార్యకర్తల్లోనూ పాల్గొనాలనే ఆసక్తి పెరిగిందన్నారు. తాను తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తగా కొనసాగుతూ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేసే అవకాశం పొందడం గర్వంగా ఉందన్నారు. ప్రజల ఆశీర్వాదం, పార్టీ నాయకత్వం నమ్మకం వల్లే ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు.


# ఎమ్మెల్యే రోషన్‌కుమార్ ఆధ్వర్యంలో వర్చువల్ మహానాడు



చింతలపూడి (చైతన్యరథం): లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలోని ప్రసాద్ కళ్యాణమండపంలో నిర్వహించిన వర్చువల్ మహానాడు 2026 పండుగ వేడుకల్లో చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్, పరిశీలకులు రావి వెంకటేశ్వరరావు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చింతలపూడి ఆర్కే ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వర్చువల్ మహానాడు 2026 కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం, లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో జరుగుతున్న వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే రోషన్ కుమార్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా పాల్గొని పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపారు.

# పేదల సేవే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

## : మహానాడులో ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానాడు వేదికపై “పేదల సేవలో” అనే కీలక తీర్మానం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... పేదల సేవ కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, “సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు” అనే సిద్ధాంతాన్ని నినాదంగా కాకుండా జీవన విధానంగా మార్చుకున్న నేత ఎన్టీఆర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వంటి నాయకుల ఆలోచనలే పార్టీకి బలమని పేర్కొన్నారు. పేదలకు సేవ చేయడం మాత్రమే కాదు, సమాజంలో “పేదవాడు” అనే పదమే లేకుండా చేయాలనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతోందని గళ్ళా మాధవి అన్నారు. విలువలు, త్యాగాలు, సామాజిక బాధ్యతలకు నిలయంగా టీడీపీ నిలిచిందని చెప్పారు. ప్రజల సాధికారత, తెలుగు జాతి ఆత్మగౌరవ పరిరక్షణ దిశగా పార్టీ నాయకత్వం చేస్తున్న కృషిని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు.

చైతన్యరథం




## జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

# మంగళగిరి సిటిజన్స్ ఫోరమ్ పోస్ట్‌కు పట్టాభిరామ్ స్పందన

**●గంటల వ్యవధిలోనే ఆర్టీసీ డిపో రోడ్డులోని చెత్త తొలగింపు**



మంగళగిరి (చైతన్యరథం): గుంటూరు జిల్లాలోని మంగళగిరి–తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్(ఎంటీఎంసీ) సిటిజన్స్ ఫోరమ్ గ్రూపులో పోస్ట్ చేసిన చెత్త సమస్యపై స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ వెంటనే స్పందించారు. సమస్య ఆయన దృష్టికి వెళ్లిన నాలుగు గంటలలో పరిష్కారమయింది. మంగళగిరిలోని గౌతమబుద్ధ రోడ్డు నుంచి ఆర్టీసీ డిపోకు వెళ్లే దారిలో రోడ్డుపైన, కాలవలోనూ పేరుకుపోయిన చెత్త ఫొటోతోపాటు వివరాలను నగరంలోని ప్రముఖ సమాజసేవకులు, ఎంటీఎంసీ సిటిజన్స్ ఫోరమ్ సభ్యులు నన్నపనేని నాగేశ్వరరావు ఫోరం గ్రూపులో మంగళవారం పోస్ట్ చేశారు. ఆ రోడ్డులో నిధిభవన్, ఏపీఐఐసీ, అటవీ శాఖ తదితర పలు ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయని, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పలువురు ఈ రోడ్డున వెళుతూ, ఇక్కడ పారిశుధ్యం ఇంత అధ్వాన్నంగా ఉన్నదేమిటి? అన్న వారి మాటలను తాను విన్నట్లు ఆ పోస్టులో పేర్కొన్నారు. ఈ సమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ స్పందించి, రోడ్డుపైన, కాలవలోనూ పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించే ఏర్పాటు చేయమని ఎంటీఎంసీ కమిషనర్‌ని, మంగళగిరి ఆటోనగర్ ఇండస్ట్రియల్ లోకల్ అథారిటీ(ఐఏఎల్ఏ) జోనల్ మేనేజర్(జడ్ఎం)ని ఆదేశించారు. అలాగే, వారితో కాంటాక్ట్‌లో ఉండి, ఆ పని జరిగేట్లు చూడమని ఓఎస్‌డీ ఆదిపూడి వెంకటరత్నంను పట్టాభిరామ్ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు నాగేశ్వరరావు సమస్యని పోస్ట్ చేశారు. సాయంత్రం 5 గంటలకు అక్కడ చెత్త మొత్తం క్లీన్ చేశారు. అక్కడ చెత్తని తొలగించినట్లు ఐఏఎల్ఏ జడ్ఎం చైర్మన్ పట్టాభిరామ్‌కు తెలియజేస్తూ, ఫొటో కూడా పంపారు. గంటల వ్యవధిలోనే స్పందించి నగర పౌరులకు ఇబ్బందిగా ఉన్న చెత్తని తొలగించినందుకు పట్టాభిరామ్ వారిని అభినందించారు.

# చారిత్రాత్మకం "మహానాడు 2026 వేడుకలు" : జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక అయిన మహానాడు ప్రాముఖ్యతను, దాని నిరంతర ఆవశ్యకతను వివరిస్తూ వినుకొండ గంగినేని కళ్యాణ మండపంలో జరుగుతున్న వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ప్రసంగించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమర్థ సారథ్యం, మంత్రి నారా లోకేష్ యువ నాయకత్వం, మరియు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పర్యవేక్షణలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న ఈ మహానాడు వేడుకలను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ, సామాజిక పరిణామాలకు అద్దం పట్టే మహానాడు ప్రధాన ఉద్దేశాన్ని, పార్టీ ప్రవేశపెడుతున్న కీలక రాజకీయ, ఆర్థిక, సంక్షేమ తీర్మానాల వివరాలను ఆయన శ్రేణులకు వివరించారు. సాంకేతికతను జోడిస్తూ పార్టీ శ్రేణులను మరింత అనుసంధానం చేసేందుకు రూపొందించిన "డిజిటల్ మహానాడు" ప్రత్యేకతలను తెలియజేస్తూ, ఈ పండుగ జ్ఞాపకార్థం ప్రచురించిన "మహానాడు ప్రత్యేక సంచిక"ను జీవి ఆంజనేయులు ముఖ్య నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ... పార్టీకి అసలైన బలం, ఊపిరి కార్యకర్తలేనని కొనియాడారు. కష్టకాలంలోనూ జెండాను గుండెలకు హత్తుకుని, పార్టీ విజయం కోసం అహర్నిశలు శ్రమించిన ప్రతి కార్యకర్తకూ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని, రాబోయే రోజుల్లో వారి కష్టానికి తగిన గుర్తింపు, గౌరవం దక్కుతాయని స్పష్టం చేశారు. చారిత్రక తీర్మానాలతో, డిజిటల్ హంగులతో సాగుతున్న ఈ రెండు రోజుల మహానాడు పండుగలో ప్రతి ఒక్కరూ పసుపు కండువాలతో తరలివచ్చి భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.

# తెలుగు ప్రజల అతిపెద్ద రాజకీయ పండుగ మహానాడు

**●వినూత్న వర్చువల్ విధానానికి విశేష స్పందన : టీడీపీ నేత గద్దె క్రాంతి కుమార్**



విజయవాడ (చైతన్యరథం): నారా లోకేష్ నాయకత్వంలో తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానాడు రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణాన్ని తలపిస్తోందని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. బుధవారం నాడు తూర్పు నియోజకవర్గ పరిధిలో జరిగిన 1, 3, 4, 5, 6, 7 క్లస్టర్లలో జరిగిన డిజిటల్ మహానాడు కార్యక్రమాలలో టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ... పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నారా లోకేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న తొలి మహానాడుకు కార్యకర్తలు, అభిమానులు, తెలుగు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. దేశవ్యాప్తంగా యుద్ధ పరిస్థితుల ప్రభావంతో డీజిల్, పెట్రోల్ కొరత ఏర్పడిన నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ప్రతి కార్యకర్త కూడా మహానాడులో భాగస్వామి కావాలనే లక్ష్యంతో పార్టీ ఈసారి వినూత్నంగా వర్చువల్ విధానాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ప్రజలకు చేరువయ్యేలా తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయంగా నిలుస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 1875 క్లస్టర్లలో మహానాడు నిర్వహించడం చారిత్రాత్మక ఘట్టమని, ఇంత భారీ స్థాయిలో సమన్వయంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్ రికార్డు గుర్తింపు కూడా ఇవ్వాలని కోరారు.

# నందిగామలో వర్చువల్ మహానాడు

**● ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



నందిగామ (చైతన్యరథం): నందిగామలో టీడీపీ వర్చువల్ మహానాడును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నేతృత్వంలో శ్రేణులు ఘనంగా చేపట్టారు. ముందుకు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నేతలు అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తిలకించారు. అనంతరం తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... "అన్న నందమూరి తారకరామారావు తెలుగువాడి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలలా తెలియజేసిన మహనీయుడు. ఆయన చేసిన సేవలు అన్నీ కొనియాడదగ్గవి. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మన కర్తవ్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, పోలింగ్ బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ ఫ్యాన్స్ సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగు రాజకీయాల్లో టీడీపీది ప్రత్యేక స్థానం

**● గన్నవరంలో ఘనంగా మహానాడు కార్యక్రమం... ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, పరిశీలకులు మన్నవ మోహనకృష్ణ**



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గం క్లస్టర్–5 పరిధిలోని పాత గన్నవరం తిరుపతమ్మ తల్లి కళ్యాణ మండపంలో క్లస్టర్ ఇంచార్జ్ తంగిరాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన హైబ్రీడ్ మహానాడు–2026 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, మహానాడు పరిశీలకులు మన్నవ మోహనకృష్ణ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి ముందు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహానికి బీఎల్ఏలు, స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న సీనియర్ నాయకులను వేదికపై ఘనంగా సత్కరించారు. అనంతరం చంద్రబాబు ప్రసంగాన్ని స్క్రీన్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా మహానాడును సంక్రాంతి పండుగలా జరుపుకుంటున్నాయని తెలిపారు. రైతులకు ధాన్యం, డబ్బులు ఇంటికి వచ్చే సమయంలో జరుపుకునే సంక్రాంతి ఎంత వైభవంగా జరుపుకుంటారో, అదే రీతిలో కార్యకర్తలు మహానాడును జరుపుకుంటున్నారని అన్నారు. ఈసారి హైబ్రిడ్ మోడల్‌లో 1857 క్లస్టర్ల పరిధిలో ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తున్నారని, గన్నవరం నియోజకవర్గంలోని 11 క్లస్టర్లలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీకి ప్రత్యేక చరిత్ర ఉందని, 1289 మంది ఎమ్మెల్యేలను, 149 మంది ఎంపీలను, 9 మంది కేంద్ర మంత్రులను, ఒక గవర్నర్‌ను, ఒక లోక్‌సభ స్పీకర్‌ను అందించిన పార్టీ ఇదని గుర్తు చేశారు.

**అనంతరం మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ...** గన్నవరం మహానాడుకు పరిశీలకుడిగా రావడం సంతోషంగా ఉందన్నారు. చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో మహానాడును వినూత్నమైన హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తున్నామని, లక్షలాది మంది వర్చువల్‌గా కనెక్ట్ అవ్వడం గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో చంద్రబాబు మైక్రోసాఫ్ట్, హైటెక్ సిటీ, జీనోమ్ వ్యాలీ వంటివి తెచ్చి హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టారని, ఇప్పుడు లోకేష్ వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలు అందించడమే కాకుండా గూగుల్ వంటి దిగ్గజ సంస్థలను రాష్ట్రానికి రప్పిస్తున్నారని తెలిపారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఎకో సిస్టం సిద్ధమవుతోందని చెప్పారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి : ఎమ్మెల్యే భాష్యం



పెదకూరపాడు (చైతన్యరథం): నియోజకవర్గం అమరావతి మండలంలోని ధరణికోట, అత్తలూరు క్లస్టర్లు (8, 9)తో పాటు పెదకూరపాడు మండల పరిధిలోని క్లస్టర్– 7, 75 తాళ్లూరు ప్రాంతాల్లో నిర్వహించిన తెలుగు దేశం పార్టీ డిజిటల్ మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులతో ఎమ్మెల్యే సమగ్రంగా చర్చించారు. వర్చువల్ విధానంలో నియోజకవర్గంలోని పది క్లస్టర్లలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని ఆయన సమీక్షించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కట్టుబడి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడం అవసరమని, నాయకులు మరియు కార్యకర్తల ఐక్యతే పార్టీ విజయానికి ప్రధాన బలం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే మహానాడు వేదికగా ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు దేగల ప్రభాకర్, ఐదు మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చైతన్యరథం






# క్లస్టర్లలో కదంతొక్కిన కార్యకర్తలు

ఒంగోలు (చైతన్యరథం): శాసనసభ్యుడు, దామచర్ల జనార్దన్ రావు, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, కనిగిరి శాసనసభ్యుడు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు నగరం ఒంగోలు మండల పరిధిలోని 10 క్లస్టర్ల పరిధిలో తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించడంతో పాటు ఎన్టీఆర్ కు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు జనార్దన్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పక్షపాతి ఎన్టీఆర్ అని కొనియాడారు. సంక్షేమ పథకాల ఆవిర్భావానికి ఎన్టీఆర్ ఆద్యుడని, పేద ప్రజల హృదయాలను గెలుచుకున్న మహానేత అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతున్నాయని తెలిపారు. టీడీపీకి అసలైన బలం కార్యకర్తలేనని, తరాలు మారినా పసుపు జెండా మారదని జనార్దన్ స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తల రుణం ఎన్నటికీ తీర్చలేమని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా కార్యకర్తల వెంటే నిలబడే నాయకుడు చంద్రబాబు నాయుడేనని అన్నారు. ఏపీ అభివృద్ధికి దిక్సూచి చంద్రబాబు నాయుడేనని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. నవ్యాంధ్ర సృష్టికర్త చంద్రబాబేనని, కార్యకర్తల త్యాగాల వల్లే పార్టీ, ప్రభుత్వాల్లో పదవులు దక్కుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో టీడీపీ కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా కుటుంబ సభ్యుల్లా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ పరిశీలుకులు శివ ప్రసాద్ , పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ సీతారామయ్య గారు, నగర అధ్యక్షులు బండారు మదన్, క్లస్టర్ ఇంచార్జిలు, డివిజన్ /గ్రామ కమిటీ నాయకులు, మాజీ కార్పొరేటరు అనుబంధ కమిటీ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, ఐటీడీపి సభ్యులు ప్రజలకు పెద్ద ఏత్తున పాల్గొన్నారు.





# ఘనంగా టీడీపీ డిజిటల్ మహానాడు

నెల్లూరు (చైతన్యరథం):టీడీపీ డిజిటల్ మహానాడు 2026ను నెల్లూరు నగరంలోని 47, 48 క్లస్టర్లలో ఘనంగా నిర్వహించారు. మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో భారీ ఎత్తున కార్యక్రమాలు చేపట్టారు. మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యకర్తల ఉత్సాహాన్ని అభినందించారు. చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, పరిశ్రమల స్థాపన వేగంగా కొనసాగుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తాహీస్ఆన్ ఇంతియాజ్, షేక్ జాఫర్, డాక్టర్ గణేష్ కుమార్, చెంగయ్య, వేలూరు పెంచలయ్య, మదనంబేటి మునిశేఖర్, కలవకుంట భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ జెండా ఆవిష్కరణ, ఎన్‌టీఆర్ ఘాట్ వద్ద నివాళులు, డిజిటల్ సభ్యత్వ నమోదు, వీమణూ యాప్ ప్రచారం, పోలింగ్ వార్ రిజిస్ట్రేషన్, ప్రజా సమస్యల సేకరణ, మహానాడు ప్రత్యక్ష ప్రసారం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు, క్లస్టర్ నాయకత్వంతో ముఖాముఖి చర్చలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముందు "ఆపరేషన్ క్లీన్ డ్రైవ్" నిర్వహించి మహానాడు ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. సంప్రదాయ వాయిద్యాలు, సాంస్కృతిక నృత్యాలు, యువత ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పసుపు జెండాలతో నగర వీధులు కళకళలాడాయి.





తెలుగుదేశం పార్టీ మహానాడు సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో క్లస్టర్ 3కి సంబంధించిజీపీఆర్ కళ్యాణమండపంలో వర్చువల్‌గా జరిగిన మహానాడులో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, క్లస్టర్ ఇంచార్జి మదన్ మోహన్ రెడ్డి తదితరులు

## హైబ్రిడ్ మహానాడుకు

# పోటెత్తిన తమ్ముళ్లు!

కోవూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక పసుపు పండుగ 'మహానాడు' వేడుకల్లో భాగంగా కోవూరు నియోజకవర్గం చరిత్ర సృష్టించింది. ఇంధన పొదుపు, ఖర్చుల నియంత్రణ కోసం అధిష్టానం పిలుపు మేరకు ఈ ఏడాది తొలిసారిగా ప్రవేశపెట్టిన 'హైబ్రిడ్ మహానాడు' విధానానికి నియోజకవర్గంలో భారీ స్పందన లభించింది. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి జరిగిన ఈ కార్యక్రమాన్ని వర్చువల్ పద్ధతిలో వీక్షించేందుకు కార్యకర్తలు 11 క్లస్టర్లలో జరిగిన హైబ్రిడ్ మహానాడు కార్యక్రమానికి భారీగా తరలివచ్చారు. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి క్షేత్ర స్థాయిలో తెలుగుదేశం పార్టీ శ్రేణులకు మహానాడుపై దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న11 క్లస్టర్లలో ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్లు, డిజిటల్ వ్యవస్థల ద్వారా సుమారు 11 వేల మందికి పైగా తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఏకకాలంలో ఈ మహానాడులో పాల్గొన్నారు. అధినేత నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ ప్రసంగాలను ఉత్సాహంగా వీక్షించారు. ఒకే నియోజకవర్గం నుంచి ఈ స్థాయిలో వర్చువల్ విధానంలో ఇంత పెద్ద సంఖ్యలో కేడర్ పాల్గొనడం రాష్ట్రస్థాయిలోనే సరికొత్త రికార్డుగా నిలిచిందని పార్టీ వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. "సరికొత్త టెక్నాలజీతో డిజిటల్ పద్ధతిలో నిర్వహించిన ఈ మహానాడుకు కార్యకర్తల నుంచి వచ్చిన రెస్పాన్స్ అద్భుతం. 11 వేల 200 మంది భాగస్వామ్యంతో కోవూరు నియోజకవర్గం రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా నిలిచింది" అని స్థానిక నేతలు పేర్కొన్నారు.నియోజకవర్గంలోని ప్రతి క్లస్టర్ పసుపు తోరణాలు, ఫ్లెక్సీలతో పండుగ వాతావరణాన్ని తలపించింది. మహిళా సాధికారతకు అద్దం పట్టేలా 'స్త్రీ శక్తి' థీమ్‌తో జరిగిన ఈ వేడుకల్లో మహిళా కార్యకర్తలు కూడా భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ఇంతటి భారీ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, రాష్ట్రస్థాయిలో రికార్డు సాధించడంతో కోవూరు టీడీపీ శ్రేణుల్లో సరికొత్త జోష్ నెలకొంది.



మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గంలో యర్రగొండపాలెం మండలం క్లస్టర్ 3 పరిధిలో బోయలపల్లి గ్రామం వద్ద శ్రీ భవన స్కూల్ నందు ఘనంగా జరుగుతున్న డిజిటల్ మహానాడు వేదికలు



ఢిల్లీలో కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, కనిగిరిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించిన కనిగిరి శాసనసభ్యుడు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి. ఈ సందర్భంగా జూన్ 6న కార్యక్రమానికి హాజరవుతానని ఆయన తెలిపారు.

చైతన్యరథం








# ఘనంగా, ప్రతిష్టాత్మకంగా మొదటి రోజు మహానాడు

## పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని, జోనల్ ఇంచార్జ్ శ్రీనివాసరెడ్డి



అనంతపురం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి అత్యంత కీలకమైన పసుపు సోదరులకు ప్రతిష్టాత్మకమైన పండుగ మహానాడుకు ఈ సారి వర్చువల్ విధానములో అది కూడా క్లస్టర్లలో నిర్వహించడం గొప్ప విశేషం..ఇలాంటి గొప్ప వర్చువల్ మహానాడుకు అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి గ్రామంలో జరిగిన వేడుకకు ముఖ్యఅతిథులుగా తెలుగుదేశం పార్టీ జోనల్ ఇంచార్జ్ రెడ్డప్ప గారి శ్రీనివాస రెడ్డి, పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పూల నాగరాజు, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొహిద్దీన్, కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, క్లస్టర్ నాగరాజులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నేటి సాయంత్రం పాల్గొన్నారు..ఈ సందర్బంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కళ్యాణదుర్గం ప్రాంతానికి ఎమ్మెల్యేగా సురేంద్ర బాబు రావడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు..కేంద్ర ప్రభుత్వం పూర్వోదయ పథకం ద్వారా బీటీపీ పథకానికి నిధులు కేటాయించారని, బీటీపీ కాలువలు పూర్తి చేసి మీ ఎమ్మెల్యే చేతుల మీదుగానే కృష్ణా జలాలు తీసుకువస్థారన్నారు..ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న ఒక్క అభివృద్ధి కూడా చేయలేని జగన్ మాటలను ఇక నమ్మకూడదని, మరో పదిహేను ఏళ్లపాటు టీడీపీ ప్రభుత్వం, ఇక్కడ ఎమ్మెల్యే అమిలినేని గారు నిర్మాణ రంగంలో అపార అనుభవం కలిగిన వారని అలాంటి వారు ఎమ్మెల్యేగా ఉంటే తప్పకుండా నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు..44 వసంతాల టీడీపీ పార్టీకి 30 ఏళ్ళు చంద్రబాబు నాయుడు అధ్యక్షుడిగా, నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్నారని నేడు మూడవ తరం నాయకుడు నారా లోకేష్ గారు ఆ బాధ్యతలు చేపట్టారని మరింత ఉత్సాహం కార్యకర్తల్లో వచ్చిందన్నారు..ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ ఎప్పుడు ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పనిచేయాలని మా ముఖ్యమంత్రి గారు దిశా నిర్దేశం చేస్తుంటారని, ఎలాంటి తప్పు చేసిన వెంటనే చెప్పి తిరిగి పొరపాట్లు జరగకుండా చూస్తారని అన్నారు, మాజీ మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఒక్క రోజు కూడా అభివృధి గురించి పట్టించుకోకుండా కేవలం ఆమె సంపాదన, అక్రమార్జన, దోచుకోవడానికే ఐదేళ్లు సరిపోయిందన్నారు.. మా యువ నాయకుడు ప్రస్తుతం దేశంలోనే అత్యంత శక్తివంతమైన నాయకుడు నారా లోకేష్ చెప్పిందే చేస్తారు, చేసేదే చెబుతారని, తిమ్మసముద్రంలో పెద్ద పరిశ్రమలు రాబోతున్నాయని, కన్నెపల్లి బ్రిడ్జిని 14 నుంచి 16 నెలల్లో పూర్తి చేసి ఆగ్రామాల ప్రజల చిరకాల కోరిక నెరవేరుస్తామని, ఇంకొకటి వేపలపర్తి గుమ్మగట్ట బ్రిడ్జి ఏర్పాటు కోసం రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, పార్లమెంట్ అధ్యక్షడు పూల నాగరాజు సహకారంతో బ్రిడ్జి మంజూరు చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు..రేపటి రోజున తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ గారి జయంతి వేడుకలను మరింత వైభవంగా నిర్వహించి ఆయనకు ఘన నివాళులు అర్పిద్దామని తెలిపారు.

# మహానాడుకు అనూహ్య స్పందన

తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో టీడీపీ మహానాడు నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆ మూడు జిల్లాల టీడీపీ కో ఆర్డినేటర్, ఏపీ మారిటైమ్ బోర్డ్ ఛైర్మన్ దామచర్ల సత్య వెల్లడించారు. తిరుపతిలో ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. ఇటీవలే మూడు జిల్లాల పార్టీ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు చేపట్టిన తాను మహానాడు క్లస్టర్ స్థాయి సమావేశాలు వంటి బృహత్ కార్యక్రమాన్ని సవాల్‌గా తీసుకున్నామన్నారు. రెండు రోజుల వ్యవధిలోనే మూడు జిల్లాల్లో పర్యటించి ఆయా పార్లమెంటు కమిటీల ఛైర్మన్లు, పార్టీ ఎమ్మెల్యేలు, ఇంఛార్జులతో సమావేశాలు నిర్వహించామన్నారు. తిరుపతి, చిత్తూరు, రాజంపేట పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని మొత్తం 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహానాడు సమావేశాలను క్లస్టర్ల స్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు. క్లస్టర్ సమావేశాల వేదికలను ఇప్పటికే గుర్తించడం, అక్కడ సమావేశాలకు ఏర్పాట్లు చేయడం పూర్తయిందన్నారు. వేదికల వద్ద భారీ పరిమాణంలో ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి క్లస్టర్ సమావేశానికీ కనీసం 300 నుంచీ గరిష్టంగా 500 మంది కార్యకర్తలను ఆహ్వానించాలని పార్టీ ఆదేశించిందన్నారు. సమావేశాలకు హాజరయ్యే కార్యకర్తలకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ ఏర్పాటు చేస్తున్నామని, వేసవి ఎండలను దృష్టిలో వుంచుకుని తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటివి అందుబాటులో వుంచుతున్నామన్నారు. మహానాడులో చర్చించే అంశాలు, చేపట్టే తీర్మానాలకు సంబంధించిన మెటీరియల్ కూడా ఇప్పటికే క్లస్టర్ స్థాయి సమావేశాల ప్రాంగణానికి చేర్చడం జరిగిందన్నారు.



# క్లస్టర్ల వారీగా సందడి సందడిగా మహానాడు



## తప్పని క్రమశిక్షణ, తరగని ఉత్సాహం

**కళ్యాణదుర్గం మున్సిపాలిటీలోని రెండు క్లస్టర్ ల పరిధిలో సిరి కన్వెన్షన్ లో జరిగిన పసుపు సైనికుల మహా పండుగ వర్చువల్ మహానాడుకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, రాయలసీమ జోనల్ ఇంచార్జ్ రెడ్డప్ప గారి శ్రీనివాస రెడ్డి, అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు పూల నాగరాజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొహిద్దీన్, కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకుడు వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ వైపీ రమేష్, సీనియర్ నాయకుడు చౌలం మల్లికార్జున, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ల వెంకటేషులు, పట్టణ అధ్యక్షులు మాదినేని మురళి స్థానిక నాయకులతో కలసి పాలొన్నారు.**

నెల్లూరు, ఒంగోలు, అనంతపురం చిత్తూరు, కర్నూలు (చైతన్యరథం): తెలుగు దేశం పార్టీ శ్రేణుల్లో మహానాడు జోష్ కనిపి స్తోంది. నెల్లూరు మహానాడు రద్దు అయినప్ప టికీ ప్రత్యామ్నాయంగా క్లస్టర్ స్థాయిలో నిర్వ హణకు అధినేత నిర్ణయించడంతో ద్వితీయ, తృతీయశ్రేణి నేతలు రంగంలోకి దిగారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల పరిధిలో 67 క్లస్టర్లు ఉండగా క్లస్టర్ యూనిట్‌గా మహానాడును నిర్వహించడానికి పూనుకున్నారు. ఇందుకోసం ఆయా ప్రాంతాల్లో పార్టీ స్థానిక నేతలు భారీ ఏర్పాట్లను చేశారు. సాధారణంగా నియోజకవర్గ, పార్లమెంట్ లేదా జిల్లాస్థాయిలో మినీ మహానాడులు, అనంతరం రాష్ట్రంలోని ఏదో ఒక ప్రాంతంలో మూడు లేదా రెండు రోజులు మహానాడును టీడీపీ నిర్వహిస్తోంది. ఈ ప్రక్రియలో నియోజకవర్గ స్థాయిలో కీలక నేతలైన ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌చార్జిలు ప్రధాన భూమి క పోషిస్తారు. అలాగే ఈసారి కూడా షెడ్యూ ల్‌ను తొలుత పార్టీ ప్రకటించింది. అందులో భాగంగా ఈనెల 27 నుంచి 29వ తేదీ వరకు నెల్లూరులో మహానాడు నిర్వహణకు సన్నా హాలు చేశారు. ఇదేసమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని అన్ని విష యాల్లోనూ, ప్రత్యేకించి ఆయిల్ వాడకంలో పొదుపు పాటించాలని ప్రధాని మోదీ పిలుపు నిచ్చారు. దానిపై స్పందించిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మినీ మహానాడులు అన్నింటినీ రద్దుచేశారు. మహానాడును కూడా మూడు రోజులకు బదులుగా రెండు రోజులకు కుదించడంతోపాటు నెల్లూరులో భారీగా కాకుండా పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వం పొలిట్‌బ్యూరో సభ్యులు మాత్రమే అక్కడి నుంచి పాల్గొననున్నారు. జిల్లాస్థాయి, నియోజకవర్గాల్లో ఎక్కడికక్కడ పార్టీశ్రేణులు డిజిటల్ మహానాడులో భాగస్వాములు కావాలని సూచించారు.

### క్రియాశీలకంగా క్లస్టర్ విధానం

ప్రస్తుతం టీడీపీ సంస్థాగత నిర్మాణంలో గ్రామ, వార్డు కమిటీలు.. మండల, పట్టణ కమిటీలకు మధ్య క్లస్టర్ విధానం క్రియాశీ లకంగా పనిచేస్తుంది. 20నుంచి 25 వేల ఓట ర్లకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేశారు. డిజిటల్ మహానాడు నిర్వహణకు నిర్ణయించుకున్న అధిష్ఠానం దానికి క్లస్టర్ స్థాయిలో పార్టీశ్రే ణులు హాజరయ్యేలా చర్యలు తీసుకుంది. ఒక్కో క్లస్టర్‌కు ఒకచోట సభా ప్రాంగణాలు ఏర్పాటు చేసి జెండావిష్కరణ, సభల నిర్వహణతోపాటు కేంద్ర



కార్యాలయ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేలా ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయనున్నారు. ఆ క్లస్టర్ పరిధిలోని గ్రామ, వార్డుల్లో ఉండే క్రియాశీల కార్యకర్తలు, నాయకులు అందులో పాల్గొనేలా చూడాలని అధిష్టానం ఆదేశించింది. తదనుగుణ చర్యలపై జిల్లాలోని పార్టీ నేతలు దృష్టి సారించారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో మొత్తం 67 క్లస్టర్లు ఉండగా ఒక్కో దానికి ఒక చోట ఈ తరహా ఏర్పాట్లు చేస్తున్నారు. ఒంగోలు నగరంలో 9 క్లస్టర్లు ఉండగా ఒక్కో దానికి కల్యాణ మండపం లేదా ఆస్థాయి హాళ్లను ఇప్పటికే బుక్ చేశారు. ఇతర నియోజకవర్గాల్లోనూ అలాగే చేస్తున్నారు. కొన్ని క్లస్టర్లకు అలాంటి ఇండోర్ హాళ్లు అందుబాటులో లేకపోవడంతో స్థానికంగా ఉండే గోడౌన్లు, ఇతరత్రా వాటిలో అవసరమైన ఏర్పాట్లు చేశారు.




చైతన్యరథం

# వైబ్రెంట్‌గా హైబ్రిడ్ మహానాడు... మరో సరికొత్త అధ్యాయం


చీరాలలో అన్‌లైన్ మహానాడులో ఎమ్మెల్యే ఎం.ఎం.కే


నందికొట్కూరులో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న చిత్రం


కళ్యాణదుర్గంలో ఘనంగా హైబ్రీడ్ మహానాడు


ఒంగోలు వర్చువల్ మహానాడులో పాల్గొన్న నేతలు


ర్యాలీగా మహానాడు కార్యక్రమానికి పరిటాల సునీత


నర్సాపురం పార్లమెంట్ పరిధిలో మహానాడు


నెల్లూరు నగరంలో సందడిగా మహానాడు


కనిగిరిలో కార్యకర్తలకు నేతల సందేశం


పాతపట్నంలో శ్రేణుల సంబురం


ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి


కోవూరులో శ్రేణులతో ఎమ్మెల్యే వీక్షణ


పెనమలూరులో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆధ్వర్యంలో


దర్శిలో ప్రసంగాలను వింటున్న గొట్టిపాటి లక్ష్మీ


రాజమహేంద్రవరంలో శ్రేణులతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి


కంబదూరు మండల కేంద్రంలో శ్రేణుల ఉత్సాహం


అమలాపురంలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ


నూజివీడులో శ్రేణులతో మంత్రి పార్థసారథి


కైకలూరులో మహానాడును తిలకిస్తున్న శ్రేణులు


దెందులూరులో ఎమ్మెల్యే చింతమనేని


చింతలపూడిలో ఎన్టీఆర్‌కు ఘన నివాళి


పార్వతీపురంలో పార్టీ జెండా ఆవిష్కరణ


శింగనమల నార్పల మండలంలో



అనంతపురంలో ఎన్టీఆర్‌కు ఘన నివాళులు


పోలవరం నియోజకవర్గంలో శ్రేణుల సందడి

# యుగ పురుషుడు 'అన్న ఎన్టీఆర్'

## బే ఏరియాలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి, మినీ మహానాడు వేడుకలు

**కాలిఫోర్నియా:** ఎన్టీఆర్ లాంటి మహనీయుడు తెలుగు నేలపై పుట్టడం యావత్ తెలుగు జాతికి గర్వకారణం, అన్న ఎన్టీఆర్ యుగ పురుషుడు అని నార్త్ అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం అన్నారు. బే ఏరియాలో ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలో మహానాడుతో పాటు ఎన్టీఆర్ 103వ జయంతి, మినీ మహానాడులను వైభవంగా నిర్వహించారు. ఎన్నారై టీడీపీ నాయకుడు జయరాం కోమటి ఆధ్వర్యంలో మిల్పిటాస్‌లోని బిర్యానీ జంక్షన్ (స్వాగత్)లో జరిగిన ఈ వేడుకలకు టీడీపీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా జయరాం కోమటి మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, ఆయన ఆశయాలను ప్రస్తుత ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు కొనసాగిస్తున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్ కూడా అవిశ్రాంతంగా పని చేస్తున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో మహానాడు జరుగుతున్న సమయంలోనే ఇక్కడ కూడా వేడుకలు నిర్వహించడం సంతోషంగా





ఉందని జయరాం అన్నారు. మహానాడు రెండవ రోజు మెయిన్ స్క్రీన్‌పై జయరాం కోమటి ఎన్నారైల భాగస్వామ్యంపై ప్రసంగిస్తారు.

కార్యక్రమంలో ఎన్టీఆర్‌తో కొన్ని సినిమాల్లో నటించిన ప్రముఖ రంగస్థల నటుడు అక్కిరాజు సుందరరామకృష్ణ పాల్గొనడం హైలైట్‌గా నిలిచింది. ఆయన ఎన్టీఆర్‌తో తన అనుభవాలను పంచుకున్నారు. అలాగే దానవీరశూరకర్ణ సినిమాలో ఎన్టీఆర్ హావభావాలను నటించి అందరినీ ఆకట్టుకున్నారు. 78 సంవత్సరాల వయసు గల ఆయన గతంలో జమునతో కలిసి శ్రీకృష్ణరాయబారం నాటకాలను పలుచోట్ల ప్రదర్శించారు. ఎన్నారై టీడీపీ నాయకుడు వెంకట్ కోగంటి ఈ వేడుకల నిర్వహణలో కీలకపాత్ర పోషించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కేక్ కట్ చేయించారు. తర్వాత జూమ్ మీటింగ్ ద్వారా మెయిన్ మహానాడును వీక్షించారు.

ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ తాడపనేని, విజయ్ గుమ్మడి, వీరు ఉప్పల, విజయ్‌సాగర్‌రెడ్డి, సీతారాం కొడాలి, అంబటి సతీష్, వాసు బండ్ల, భాస్కర్ అన్నె, సురేంద్ర కారుమంచి, శ్రీనివాస్ వల్లూరిపల్లి, జగదీష్ గింజుపల్లి, హరి బొప్పూడి, రమేష్ మల్లారపు, నరహరి మార్నేని, ధీరజ్ కావూరి, అశోక్ మైనేని, కోన నరేంద్రనాథ్ రెడ్డి, మోహన్ మల్లంపాటి, వెంకట్ పరిమి, రవికిరణ్ ఆలేటి, రాఘవయ్య, రాజశేఖర్ పర్వతనేని, చంద్రశేఖర్ తిరుమలపుత్ర, రాంబాబు మానుకొండ, మోహన్ శ్రీకాంత్ పచవ, కళ్యాణ్ వీరపనేని, వీరబాబు పత్తిపాటి, లోకేష్, ధీరజ్ కావూరి, మురళీ, కృష్ణ చెరుకుళ్ళ, మునిరెడ్డి, శివ అద్దంకి, నవీన్ కొడాలి, అనిల్‌రెడ్డి దప్పిలి, సుధీర్ నెల్లూరు, శ్రీనివాస్ వెలగపూడి, సురేష్‌బాబు రాగలపల్లి, మధుసూదన్ రెడ్డివారి, బిల్ల భగవాన్, ఎన్ఆర్ఐ ప్రముఖుడు సీవీ సుబ్బారావు, శివ దువ్వూరు తో పాటు మహిళా ప్రముఖులు సునీత రాయపనేని, శిరీష నెక్కలపూడి, విలేఖ్య వెనిగళ్ళ, శైలజ వెల్లంకి, ప్రభావతి కొప్పుల్లి, మానస పరిమి, శ్రీదేవి శిరియాలు నెల్లూరి, దివ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.





## సింగపూర్‌లో ఉత్సాహంగా మినీ మహానాడు

### ఎన్టీఆర్‌కు ప్రవాసాంధ్రుల ఘన నివాళి

**సింగపూర్:** తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి, మినీ మహానాడు వేడుకలను ఎన్నారై టీడీపీ సింగపూర్ విభాగం అత్యంత వైభవంగా నిర్వహించింది. మాతృభూమికి దూరంగా ఉన్నప్పటికీ అన్న ఎన్టీఆర్‌పై ఉన్న గౌరవంతో ప్రవాసాంధ్రులు ఈ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత ఎన్ఆర్ఐ టీడీపీ నేతలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తెలుగు సమాజానికి ఎన్టీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, తెలుగు సంస్కృతికి ఆయన తెచ్చిన గుర్తింపును ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యులు కొనియాడారు. ఈ వేడుకకు ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యులు, తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రవాసాంధ్రులు హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ మహానాడును పురస్కరించుకుని సభ్యులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి, పార్టీ బలోపేతంలో ఎన్నారైల పాత్రపై ఈ సందర్భంగా సభ్యులు చర్చించారు.

నిర్వాహకులు మాట్లాడుతూ... ఎన్టీఆర్ ఆశయాలను విశ్వవ్యాప్తం చేయడంలో సింగపూర్ ఎన్నారై టీడీపీ ఎల్లప్పుడూ ముందుంటుందని, మాతృభూమి ప్రగతికి తమ వంతు సహకారం అందిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. స్వల్ప వ్యవధిలో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యులందరికీ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.



## ఖతార్ వ్యాపారవేత్తలతో మంత్రి పార్థసారధి భేటీ

### ఏపీలో పెట్టుబడుల అవకాశాలపై చర్చలు

**ఖతార్ (దోహా):** అన్న ఎన్టీఆర్ జయంతి, మినీ మహానాడు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఖతార్ వెళ్లిన రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి... దోహాలోని పలువురు వ్యాపార వేత్తలతో బిజినెస్ మీట్‌లో పాల్గొన్నారు. దోహాలోని వ్యాపారవేత్తలు, తెలుగు పారిశ్రామికవేత్తలు, స్థానిక ఖతార్ బిజినెస్ ప్రతినిధులు, ఎన్నారై ప్రముఖులతో మంత్రి సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పెట్టుబడి అవకాశాలు, పారిశ్రామిక అభివృద్ధి, ఐటీ రంగ విస్తరణ, డేటా సెంటర్ల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, భవిష్యత్ పారిశ్రామిక విధానాలను ఆయన సమగ్రంగా వివరించారు. రాయలసీమ ప్రాంతంలో హార్టికల్చర్ రంగానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అమరావతిలో ప్రతిష్టాత్మక "క్వాంటమ్ వ్యాలీ" ప్రాజెక్ట్ ద్వారా అత్యాధునిక టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌ను అభివృద్ధి చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. విశాఖపట్నంలో ఐటీ అభివృద్ధి, భారీ డేటా సెంటర్ల ఏర్పాటు, గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్స్ ఆకర్షణ దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని వివరించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు అల్టిమేట్ గ్రూపు జనరల్ మేనేజర్ శక్తివేల్, రైజ్ గ్రూప్ ప్రతినిధులు సహా పలువురు ప్రముఖ వ్యాపారవేత్తలు ఆసక్తి కనబరిచారు. ఖతార్–ఆంధ్రప్రదేశ్ మధ్య వ్యాపార, పారిశ్రామిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మద్దిపోటి నరేష్, గోపాలకృష్ణ చౌదరి, విక్రమ్ సుఖవాసి, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. తెలుగు సంఘాల ప్రతినిధులు, ఎన్నారై టీడీపీ నాయకులు, వ్యాపార వేత్తలు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు.





# అనంత పద్మనాభుని ఆలయంలో ఆభరణాల అదృశ్యం

## నిర్వహణలో నిర్వాహకుల నిర్లక్ష్యంపై భక్తుల ఆగ్రహం



తిరువనంతపురంలోని ప్రసిద్ధ శ్రీ పద్మనాభస్వామి ఆలయంలో బంగారం, వజ్రాల ఆభరణాలు అదృశ్యం కావడం సంచలనం సృష్టిస్తోంది. ఈ విషయాన్ని సాక్షాత్తూ కేరళ డీజీపీ వెల్లడించడంతో ఆలయ భద్రతపై భక్తుల్లో అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. స్వామివారి ఆభరణాలు కనిపించకుండా పోయాయని కేరళ హోం శాఖ సెక్రటరీకి డీజీపీ సమర్పించిన నివేదిక చర్చనీయాంశమైంది. డీజీపీ నివేదిక ప్రకారం.. ఆలయం నుంచి సుమారు 78 గ్రాముల బంగారు, వజ్రాల ఆభరణాలు అదృశ్యమయ్యాయి. వాటిలో వైరమ్ నామంగా పిలువబడే వజ్రాల ఆభరణం కూడా ఉంది. అధికారిక రికార్డుల ప్రకారం వైరమ్ నామాన్ని మరమ్మతుల కోసం కొన్ని నెలల కిందట ఆలయం నుంచి బయటకు తీసుకెళ్లారు. కానీ, ఆ తర్వాత దానిని తిరిగి తీసుకురాలేదు. అదే విధంగా ఆరు నెలల కిందట ఆలయం నుంచి తీసుకెళ్లిన బంగారు దీపం కూడా కనిపించకుండా పోయింది. దీంతో ప్రస్తుతం ఉన్న భద్రతా ఏర్పాట్లపై డీజీపీ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టి భద్రతను పటిష్ఠం చేయాలని హోం శాఖ సెక్రటరీని కోరారు. ఈ సందర్భంగా స్వామివారి విలువైన ఆభరణాల నిర్వహణపై డీజీపీ పలు కీలక సూచనలు చేశారు. అన్ని బంగారు, వెండి వస్తువులను సురక్షిత ఖజానాలకు తరలించాలని నివేదికలో పేర్కొన్నారు. సరైన తనిఖీ లేకుండా ఏ వ్యక్తినీ లోపలికి అనుమతించకుండా పటిష్ఠ భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల కానుకలను ప్రత్యేక లాకర్లలో భద్రపరచాలనీ సూచించారు. మరోవైపు స్వామివారి ఆభరణాలు అదృశ్యం కావడంపై భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్రీ పద్మనాభ స్వామివారి శతాబ్దాల నాటి సంపద నిర్వహణలో నిర్లక్ష్యంపై ఆగ్రహిస్తున్నారు.



## ప్రధాని మోదీని కలిసిన సీఎం సీ జోసెఫ్ విజయ్

తమిళనాడు ముఖ్యమంత్రి సీ జోసెఫ్ విజయ్ ఢిల్లీలో తొలిసారి జరుపుతున్న అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సేవతీర్థ్‌లో బుధవారం కలుసుకున్నారు. ఉభయులూ 25 నిమిషాల సేపు సమావేశమయ్యారు. చోళుల కాలం నాటి రాగి శాసనాలకు పోలెండ్ నుంచి భారతదేశానికి రప్పించినందుకు మోదీకి విజయ్ కృతజ్ఞతలు తెలిపారు. కర్ణాటక ప్రకటించిన మేకేదాటు డ్యామ్ ప్రాజెక్టు, దిగువ ప్రాంతాలపై దాని ప్రభావాన్ని విజయ్ ప్రధాని దృష్టికి వెళ్లారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ముందుగా రాష్ట్ర గీతం పాడేందుకు అనుమతించాలని కూడా విజ్ఞప్తి చేశారు. అనంతరం విజయ్ నేరుగా తమిళనాడు హౌస్‌కు చేరుకోవడంతో గౌరవ వందనంతో ఆయనకు సాదర స్వాగతం లభించింది. తమిళనాడు సీఎంగా విజయ్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఢిల్లీకి రావడం ఇదే ప్రథమం. విజయ్ తన పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కూడా కలుసుకోనున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను 10 జన్‌పథ్‌లో కలుసుకోనున్నారు. విజయ్ సమావేశం నేపథ్యంలో జన్‌పథ్ వెలుపల రాహుల్, విజయ్ ఫోస్టర్లు వెలిసాయి. కాగా, వామపక్షాలు, ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీల నేతలు కూడా తమిళనాడు హౌస్‌లో విజయ్‌ను కలుసుకోనున్నారు.

## ఎస్ఐఆర్‌కు సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియకు భారత అత్యున్నత న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సాధారణ సవరణ ప్రక్రియకు భిన్నంగా ఉందన్న కారణంతో ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. బిహార్‌లో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్‌ను సమర్థిస్తూ తీర్పునిచ్చింది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమల్య బాగ్చి నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమల్య బాగ్చి ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950 ప్రకారం ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించేందుకు ఈసీకి అధికారాలు ఉన్నాయని పేర్కొంది. 'ఎస్ఐఆర్ ద్వారా సాధించాలనుకుంటున్న లక్ష్యానికి, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలనే రాజ్యాంగ లక్ష్యానికి ప్రత్యక్ష సంబంధం ఉందని భావిస్తున్నాం. ఈ ప్రక్రియ ప్రస్తుత ఎన్నికల చట్టాలను ఉల్లంఘించడం లేదు. అంతేకాకుండా ఆర్టికల్ 324 కింద రాజ్యాంగ ఆదేశానికి జీవం పోస్తోంది. ఎన్నికల కమిషన్ తన చట్టబద్ధమైన అధికారాలను అతిక్రమించి వ్యవహరించిందని చెప్పలేం' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కాగా, మే 30 నుంచి 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో మూడో విడత, చివరి దశ ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం కానుంది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో ప్రతిపక్ష పార్టీలకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు అయ్యింది.



# ప్రైవేట్ సంస్థలకు ఫైజర్ జెట్స్ అభివృద్ధి బాధ్యత

## స్వావలంబన దిశగా కేంద్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం



అత్యాధునిక ఫైజర్ జెట్స్ అభివృద్ధిలో స్వావలంబన దిశగా కేంద్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. అత్యాధునిక మధ్యశ్రేణి కాంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ (ఏఎమ్‌సీఏ) అభివృద్ధి కోసం తొలిసారిగా ప్రైవేటు సంస్థల నుంచి ప్రతిపాదనలు కోరుతూ రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్ఎఫ్‌పీ) ప్రకటనను విడుదల చేసింది. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, ఎల్అండ్‌టీ బీఈఎల్- డైనమాటిక్ కన్సార్షియంతో పాటు భారత్ ఫోర్జ్, బీఈఎమ్ఎల్, డాటా పాటర్న్స్ కన్సార్షియంకు ఈ 5వ తరం ఫైటర్ జెట్‌కు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించేందుకు కేంద్రం అవకాశం ఇచ్చింది. రూ.15 వేల కోట్ల విలువైన ఈ ప్రభుత్వ కాంట్రాక్ట్ దక్కించుకున్న సంస్థలకు ఏఎమ్‌సీఏకు సంబంధించి ఐదు ప్రొటోటైప్ మోడల్స్ (నమూనా), ఒక ప్రయోగాత్మక ఫైటర్‌జెట్‌ను నిర్మించే అవకాశం దక్కుతుంది. ఫైటర్ జెట్ అభివృద్ధిని వేగవంతం చేసేందుకు, స్వావలంబన సాధించేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టుకు నిధులను కేంద్రం పూర్తిస్థాయిలో సమకూరుస్తుంది. అయితే, ప్రాజెక్టును దక్కించుకున్న ప్రైవేటు సంస్థలు ఎయిరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడీఏ), డీఆర్‌డీఓతో కలిసి పనిచేయాల్సి ఉంటుంది. పుట్టపర్తిలో (ఏపీ) 650 ఎకరాల్లో ఏర్పాటవుతున్న ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ అండ్ ఫ్లైట్ టెస్టింగ్ కాంప్లెక్స్‌లో ఏఎమ్‌సీఏ అభివృద్ధి చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఏడీఏ, డీఆర్‌డీఓ 2025లో ఒక ప్రకటనను విడుదల చేశాయి. ఫైటర్ జెట్ అభివృద్ధిపై ఆసక్తిగల వారు తమను సంప్రదించాలని కోరాయి. ఇందుకు 7 సంస్థలు స్పందించగా మూడు సంస్థలు మలిదశకు ఎంపికయ్యాయి. ఈ సంస్థలు తమ బిడ్స్‌ను సమర్పించేందుకు ప్రభుత్వం మూడు నెలల సమయం ఇచ్చింది. వచ్చే ఏడాది మార్చి నాటికి ప్రాజెక్టు కేటాయింపు పూర్తయ్యే అవకాశం ఉంది.



# కర్ణాటకలో సజావుగా నాయకత్వ మార్పిడి

కర్ణాటకలో నాయకత్వ మార్పుపై కాంగ్రెస్ అధిష్ఠానం చురుగ్గా పావులు కదుపుతోంది. మే 30వ తేదీ శనివారంనాడు కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసే అవకాశాలున్నాయని పార్టీ వర్గాల తాజా సమాచారం. కొత్త మంత్రివర్గంలో ముగ్గురు ఉపముఖ్యమంత్రులకు చోటు కల్పిస్తారని తెలుస్తోంది. వీరిలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఒకరు, ఓబీసీ వర్గానికి చెందిన మరొకరితో పాటు ఒక మహిళ ఉంటారు. కర్ణాటకలో నాయకత్వ మార్పునకు మార్గం సుగమం చేయాలని, జాతీయ స్థాయిలో కీలకమైన సంస్థాగత బాధ్యత చేపట్టాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను పార్టీ అధిష్ఠానం కోరినట్టు విస్తృత ప్రచారం జరుగుతోంది. రాహుల్ గాంధీ నుంచి నేరుగా ఈ సందేశం రావడంతో సిద్ధరామయ్య సైతం పదవి నుంచి తప్పుకునే అవకాశం ఉందని అంటున్నారు. గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరిన సిద్ధరామయ్య

## పకడ్బందీగా కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు

తాజా సమాచారం ప్రకారం, ఈనెల 28న అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్‌ను సిద్ధరామయ్య కోరారు. అదేరోజు తన రాజీనామా పత్రాన్ని అందజేసి, తన డిప్యూటీ డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేస్తారు. 'గురువారం నాడు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్‌ను ముఖ్యమంత్రి కోరిన మాట నిజమే' అని సిద్ధరామయ్య సన్నిహితుడు ఒకరు తెలిపారు.

### మంత్రివర్గంతో బ్రేక్‌ఫాస్ట్ మీట్

సిద్ధరామయ్య పదవి నుంచి తప్పుకోనున్నారనే ఊహాగానాల నేపథ్యంలో తన క్యాబినెట్ మంత్రులతో కీలకమైన బ్రేక్‌ఫాస్ట్ మీట్‌ను ఆయన గురువారం ఉదయం ఏర్పాటు చేయనున్నట్టు అధికారిక వర్గాల సమాచారం. కాగా, ఢిల్లీలో ఉన్న డీకే శివకుమార్ బుధవారం మధ్యాహ్నం బెంగళూరు చేరుకుని తిరిగి గురువారం హస్తినకు వెళ్తారు. ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో జరిగే బ్రేక్‌ఫాస్ట్ సమావేశంలో పాల్గొనే అవకాశం ఉంది.

# సభ్యసమాజం తలదించుకునేలా..

# పారిస్‌లో పసిపిల్లలపై ఘోరాతిఘోరాలు

## కొట్టి.. తిండిపెట్టకుండా వేధింపులు

ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో సభ్యసమాజం తలదించుకునే ఘటన చోటుచేసుకుంది. విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన చోట పసిపిల్లలపై కొందరు మానవమృగాలు అకృత్యాలకు పాల్పడ్డాయి. అభంశుభం తెలియని చిన్నారులకు తిండిపెట్టకుండా హింసించడమేగాక.. వారిని లైంగికంగా వేధించారు. దీంతో పాఠశాలకు వెళ్లాలంటేనే చిన్నారులు భయపడే పరిస్థితి నెలకొంది. దాదాపు 100కుపైగా ప్రాథమిక పాఠశాలల్లో చోటుచేసుకున్న ఈ అమానుష ఘటనలకు సంబంధించిన బ్రిటన్ పత్రిక రాసిన సంచలన కథనంతో ఈ ఘోరాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో చర్యలు చేపట్టిన ఫ్రాన్స్ అధికారులు.. ఈ కేసులపై బహిరంగ విచారణ ప్రారంభించడం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

84 ప్రీ స్కూళ్లు, దాదాపు 20 ప్రైమరీ పాఠశాలలు, 10 డేకేర్ సెంటర్లలో దారుణాలు వెలుగుచూశాయని పారిస్ ప్రాసిక్యూటర్ వెల్లడించారు. ఈ పాఠశాలల్లో గత రెండేళ్లుగా అనేకమంది చిన్నారులపై హింస, లైంగిక వేధింపులు, అత్యాచారాలు జరిగినట్టు పేర్కొన్నారు. బాధితుల్లో చాలామంది 3నుంచి 5 ఏళ్లలోపు పసిపిల్లలే కావడం అత్యంత బాధాకరం. లంచ్ బ్రేక్, నిద్రపోయే సమయం, ఇతర యాక్టివిటీస్‌లో చిన్నారులను పర్యవేక్షించే విధుల్లో ఉండే స్కూల్ మానిటర్లే ఈ ఘోరాలకు పాల్పడినట్టు తెలిసింది.




### స్కూల్ చూడగానే భయంతో వణికి..

ఈ స్కూల్ మానిటర్లు తమ పిల్లల జుట్టులాగి కొట్టేవారని, వారికి తిండి పెట్టకుండా హింసించారని పలువురు తల్లిదండ్రులు తమ ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. వీరి అఘాయిత్యాలకు భయపడిన చిన్నారులు స్కూల్ పేరెత్తితేనే వణికిపోయేవారట. పాఠశాల లోపలికి వెళ్లగానే తమ మూడేళ్ల కుమారుడు వణుక్కుంటూ ఏడ్చేవాడని అతడి తల్లిదండ్రులు వాపోయారు. ఎన్నోసార్లు బుజ్జగించిన తర్వాత ఆ పిల్లాడు తనపై జరిగిన వేధింపుల గురించి తల్లిదండ్రులకు చెప్పడంతో వారు స్కూల్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. మేనేజ్‌మెంట్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. వీరే కాదు.. ఆయా స్కూళ్లలో చదువుతున్న చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఇదేవిధమైన ఫిర్యాదులు చేశారు. అయితే, తమ ఫిర్యాదులను కొన్ని నెలలపాటు పోలీసులు సీరియస్‌గా తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు దీనిపై తల్లిదండ్రులు తీవ్రంగా ఆందోళనలు చేపట్టడంతో ఈ ఏడాది ఆరంభం నుంచి విచారణలు ప్రారంభించారు.

ఈ కేసులకు సంబంధించి తొలి విచారణ ఓ స్కూల్ అటెండెంట్‌పై జరిగింది. 2024 ఆగస్టునుంచి 2025 ఏప్రిల్ మధ్య అతడు మూడునుంచి ఐదేళ్ల వయసున్న ఐదుగురు చిన్నారులను లైంగికంగా వేధించినట్టు దర్యాప్తులో తేలింది. దీంతో పోలీసులు అతడిని అరెస్టు చేశారు. గతంలో అదే స్కూల్లో పనిచేస్తున్న ఇద్దరు మహిళా ఉద్యోగులను కూడా నిందితుడు వేధించినట్టు దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో అతడు దోషిగా తేలితే 10 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. సాధారణంగా ఇలాంటి స్కూళ్లల్లో టీచర్లను నేషనల్ ఎడ్యుకేషన్ సిస్టమ్ కింద నియమిస్తారు. అయితే, స్కూల్ మానిటర్లు, అడెండర్లను మాత్రం స్థానిక అధికారులు విధుల్లోకి తీసుకుంటారు.

### బహిరంగ విచారణలు..

ఈ ఆరోపణలు తీవ్రరూపం దాల్చడంతో పారిస్ మేయర్ ఇమ్మాన్యుయేల్ గ్రెగోయిర్ చర్యలు చేపట్టారు. ఇప్పటికే 78 మంది స్కూల్ మానిటర్లను విధులనుంచి సస్పెండ్ చేశారు. వీరిలో 31మందిపై లైంగిక వేధింపుల ఆరోపణలున్నాయి. రానున్న రోజుల్లో విచారణ జరిపి మరింతమందిని తొలగిస్తామని మేయర్ తెలిపారు. మరోవైపు ఈ కేసులపై పారిస్ కోర్టులో బహిరంగ విచారణ ప్రారంభమైంది. సాధారణంగా ఫ్రాన్స్‌లో చిన్నారులకు సంబంధించిన కేసులు విచారణను రహస్యంగా జరుపుతారు. కానీ, తల్లిదండ్రుల డిమాండ్ల మేరకు ఈ కేసులను బహిరంగంగా విచారిస్తున్నారు. ఆ మధ్య ఫ్రాన్సుకు చెందిన ఓ మహిళకు ఆమె భర్త మత్తుపదార్థాలు ఇచ్చి అనేక మందితో అత్యాచారం చేయించిన ఘటన తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఆ కేసులో బాధితురాలు బహిరంగ విచారణ కోరారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకునే ఈ కేసుల్లోనూ పబ్లిక్‌గా విచారణ జరపాలని తల్లిదండ్రులు కోరారు.

# పాక్ మధ్యవర్తిత్వమే అసలు సమస్య



### ట్రంప్ సన్నిహిత సెనెటర్ గుర్రు

పాకిస్థాన్‌పై అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహం తీవ్రంగా మండిపడ్డారు. అమెరికా–ఇరాన్ మధ్య కొనసాగుతోన్న శాంతి చర్చల్లో పాక్ మధ్యవర్తిత్వం వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఇదే పెద్ద సమస్యంటూ పాక్‌పై విమర్శలు చేశారు. ఇరాన్‌తో శాంతిచర్చల్లో పాల్గొంటున్న దేశాలు అబ్రహాం ఒప్పందాలపై సంతకాలు చేయాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. అయితే, ఇజ్రాయెల్‌తో వైరం నేపథ్యంలో పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ దీన్ని తోసిపుచ్చారు. ఈ క్రమంలోనే లిండ్సే పాక్ వ్యవహారంపై విరుచుకుపడుతూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. పాక్ మధ్యవర్తిగా వ్యవహరించడమే అతిపెద్ద సమస్యని పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌పై సుదీర్ఘకాలంగా అది విద్వేషంతో రగిలిపోతోందన్నారు. టెల్అవీవ్‌కు వ్యతిరేకంగా గతంలో పాక్ ఉన్నతస్థాయి అధికారులు చేసిన వ్యాఖ్యలు ఆందోళనకరంగా ఉన్నాయన్నారు. ఇజ్రాయెల్‌పై నమ్మకం లేనందున అబ్రహాం ఒప్పందంలో పాల్గొనేది లేదని ఖవాజా చేసిన వ్యాఖ్యలను లిండ్సే ప్రస్తావించారు. ఆ వ్యాఖ్యలు తనను భయాందోళనకు గురిచేశాయన్నారు. అబ్రహాం ఒప్పందాలపై సంతకాలు చేయాలంటూ ట్రంప్ ఇచ్చిన పిలుపుపై పాక్ వెంటనే సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇటీవల అమెరికాతో ఘర్షణల నేపథ్యంలో ఇరాన్ తన సైనిక విమానాలను పాక్ ఎయిర్‌బేస్‌లో పార్క్ చేసినట్టు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. దీన్ని లిండ్సే తన పోస్టులో ప్రస్తావిస్తూ.. ఈ విషయం అబద్ధమని కొట్టిపారేయలేమన్నారు.

# ఆమెను 487సార్లు అమ్మేశాడు!

**- ప్రియురాలికి నరకం చూపించి కటకటాలపాలైన బ్యాంకు మేనేజర్**



ఫ్రాన్స్‌లో ఓ అమానుష ఘటన వెలుగుచూసింది. ఒక బ్యాంక్ మేనేజర్ తన ప్రేయసికి ఏడేళ్లు నరకం చూపించాడు. 487మందికి ఆమెను అమ్మేసి వికృతానందం పొందాడు. బాధితురాలు కోర్టుమెట్లు ఎక్కడంతో.. ఆ బ్యాంకర్ కటకటాలపాలయ్యాడు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. బ్యాంకర్ గిల్వామ్ బూచి 2015నుంచి 2022 మధ్య ఓ మహిళతో రిలేషన్ కొనసాగించాడు. ఆ సమయంలో ఆమెను కట్టేసి కొట్టి ఆనందం పొందేవాడు. రానురాను అతడి ప్రవర్తన మరింత క్రూరంగా మారిందని విచారణలో భాగంగా బాధితురాలు వెల్లడించింది. తనను మానసికంగా నియంత్రిస్తూ.. క్రమక్రమంగా వ్యభిచారంలోకి నెట్టేశాడని పేర్కొంది. స్నేహితులు, సహోద్యోగులు, ఆన్‌లైన్‌లో పరిచయమైన వ్యక్తులకు తనను విక్రయించాడని తెలిపింది. "వారిలో కొందరిని 10సార్లకుపైగా చూశాను. 487మంది తర్వాత నేను లెక్కపెట్టడం మానేశాను" అంటూ వాపోయింది. 2017లో ఒక బిడ్డకు జన్మనిచ్చి.. ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన తర్వాత తనను ఒక ట్రక్ డ్రైవర్‌కు అమ్మినట్టు చెప్పింది. "ఆ సమయంలో నాకు లోలోపలే చనిపోయినట్లు అనిపించింది. ఆ హింస కారణంగా ఇప్పుడు శారీరకంగా తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నాను. నేను అతడిని విడిచిపెట్టి వెళ్లిపోతే.. వీడియోలతో బ్లాక్ మెయిల్ చేస్తాడనే భయంతోనే అంతా భరించాను" అని కోర్టుకు వెల్లడించింది. న్యాయస్థానానికి సమర్పించిన పలు టెక్స్ట్, వాయిస్ మెసేజ్‌లలో ఆమెను అతడు బెదిరించినట్లు తేలింది. తన పైశాచిక ఆనందం కోసమే ఆమెను హింసించిన అతడు.. అదంతా తన ప్రేయసికి ఇష్టమేనంటూ బుకాయించడం గమనార్హం. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు.. అతడికి 25 ఏళ్ల జైలు విధించింది.

# సరిహద్దు మూసేసిన ఉగాండా

### కాంగోలో ఎబోలా కలవరమే కారణం

ఆఫ్రికా దేశమైన కాంగోలో అరుదైన రకం ఎబోలా కేసులు కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో పొరుగునే ఉన్న ఉగాండా కీలక నిర్ణయం తీసుకుంది. కాంగోలో ఉన్న సరిహద్దును తక్షణమే మూసేయాలని అధికారులను ఆదేశించింది. సరిహద్దు దాటివచ్చిన కాంగో ప్రజల ద్వారా స్థానిక ఆరోగ్య సిబ్బందికి వైరస్ సోకడం, ఈ కేసుల సంఖ్య పెరుగుతుండటంతో.. ఉపాధ్యక్షురాలు జెస్కా అలుపో నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ ఈ నిర్ణయం తీసుకుంది. తూర్పు కాంగోలో ఎబోలా అనుమానిత కేసుల సంఖ్య వెయ్యికి చేరువలో ఉంది. దాదాపు 220మంది మృతి చెందినట్లు సమాచారం. ఇప్పటివరకు 101 కేసులు నిర్ధారణ అయ్యాయని.. మరో 3,000 మంది కాంటాక్టుల గురించి ఆరా తీస్తున్నట్టు కాంగో ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఉగాండాలో ఏడు ఎబోలా కేసులు నమోదయ్యాయి. మొదటి కేసుగా బయటపడిన 59 ఏళ్ల వ్యక్తి.. మే 14న రాజధాని కంపాలాలో మృతి చెందారు. స్థానికులు అప్రమత్తంగా ఉండాలని.. కరచాలనం మానుకోవాలని, శానిటైజర్ వాడాలని అధికారులు సూచించారు. మరోవైపు భారత్‌లో.. కాంగోనుంచి




వచ్చిన ఓ వ్యాపారవేత్త సహా నలుగురిని గుజరాత్ ప్రభుత్వం ఐసోలేషన్ చేసింది. అహ్మదాబాద్‌లోని వేర్వేరు ఆస్పత్రుల్లో వారిని చేర్చింది. వారి నమూనాలను ఎబోలా పరీక్ష కోసం పంపినట్టు రాష్ట్ర ఆరోగ్య మంత్రి ప్రఫుల్ పాన్షిరియా తెలిపారు. బెంగళూరులోనూ ఉగాండా నుంచి వచ్చిన ఓ మహిళలో ఈ వైరస్ లక్షణాలు కనిపించడంతో.. వైద్య విభాగం ఆమెకు పరీక్షలు నిర్వహించింది. నెగెటివ్ రావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# వైభవ్ సూర్యవంశీ విధ్వంసం

## క్వాలిఫయర్ 2కు రాజస్థాన్- ముగిసిన హైదరాబాద్ జర్నీ




ముల్లాన్పుర్: ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రయాణం ముగిసింది. ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్‌పై రాజస్థాన్ 47 పరుగుల తేడాతో విజయం సాధించి క్వాలి ఫయర్-2కు దూసుకెళ్లింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 243 పరుగుల భారీ స్కోర్ చేసింది. వైభవ్ సూర్యవంశీ పెను విధ్వం సం సృష్టించగా, ధ్రువ్ జురెల్ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అనంత రం 244 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ 19.2 ఓవర్లలో 196 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ జట్టులో నితీశ్ కుమార్‌రెడ్డి (38) టాప్ స్కోరర్. సలీల్ అరోరా (35), ఇషాన్ కిషన్ (33), శివాంగ్ కుమార్ (27) ఫర్వాలేద నిపించారు. అభిషేక్ శర్మ (0), ట్రావిస్ హెడ్ (17), సమ్రాన్ రవిచం ద్రన్ (1), హెన్రిచ్ క్లాసెన్ (18) బ్యాటింగ్ విఫలమయ్యారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో ఆర్చర్ 3, జడేజా 2, నాంద్రే బర్గర్ 2, సుశాంత్ 2, యశ్రిరాజ్ ఒక వికెట్ తీసుకున్నారు. అంతకు ముందు రాజస్థాన్ రాయ ల్స్ బ్యాటర్లలో వైభవ్ సూర్యవంశీ (97; 29 బంతుల్లో, 5 ఫోర్లు, 12 సిక్సులు) సునామీ ఇన్నింగ్స్ ఆడాడు. త్రుటిలో రికార్డ్ సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయాడు. ధ్రువ్ జురెల్ (50; 21 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సులు) హాఫ్ సెంచరీతో సత్తా చాటారు. క్వాలిఫయర్ 2 మ్యాచ్ శుక్రవారం ఇదే వేదికలో గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య జరగనుంది.

# సినిమాను మించిన ట్విస్టులు..

## స్టార్ క్రికెటర్ లవ్ స్టోరీ!




ఆస్ట్రేలియా: ఇటీవలే ఐపీఎల్ 2026 మ్యాచ్ సందర్భంగా స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, ట్రావిస్ హెడ్ మధ్య వివాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఆ తర్వాత కొందరు ట్రావిస్ హెడ్ భార్య జెస్సికా దేవిస్‌ను, ఆమె కుటుంబాన్ని లక్ష్యంగా చేసు కుని అసభ్యకరమైన కామెంట్లు, బెదిరింపు లకు పాల్పడ్డారు. ఈ వేధింపుల గురించి జెస్సికా సోషల్ మీడియాలో స్వయంగా వెల్లడించడంతో ఒక్కసారిగా అందరి దృష్టి ఆమెపై పడింది. ఈ వివాదంతో ట్రావిస్, జెస్సికాల ప్రేమాయణం బయటకు వచ్చింది. వీరి లవ్ స్టోరీ చాలా ట్విస్టులతో సాగింది. ట్రావిస్ హెడ్, జెస్సికా ప్రేమ కథ పక్కా సినిమా స్టోరీలానే ఉంటుంది. ఆస్ట్రేలియాలోని అడిలైడ్ నగరంలో జన్మించిన జెస్సికా.. అక్కడే తన పాఠశాల విద్యను పూర్తి చేసింది. స్కూల్ రోజుల్లోనే వీరిద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. దాదాపు 15 ఏళ్ల పాటు ఒకరికొకరు మంచి స్నేహితులుగా ఉన్న ఈ జంట.. ఆ తర్వాత ప్రేమలో పడ్డా రు. ఆ తర్వాత చాలా కాలం ఈ జంట డేటింగ్ చేసింది. చివరకు 2021 మార్చిలో అధికారికంగా ఎంగేజ్మెంట్ చేసుకున్నారు. ఇక్కడే ఓ ట్విస్ట్ చోటుచేసుకుంది. వీరు పెళ్లి బంధం లోకి అడుగు పెట్టక ముందే తల్లిదండ్రులు అయ్యారు. 2022 సెప్టెంబర్‌లో జెస్సికా ఒక ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఆ పాపకు 'మిలా పేజ్ హెడ్' అని పేరు పెట్టారు. ఏడాది తర్వాత 2023 ఏప్రిల్ 15న అడిలైడ్‌లోని చారిత్రాత్మక పబ్లిక్ మ్యూజియం 'క్యారిక్ హిల్'లో అత్యంత సన్ని హితుల సమక్షంలో వీరిద్దరూ ఘనంగా వివాహం చేసుకున్నారు. పెళ్లి తర్వాత వీరికి ఒక కుమారుడు కూడా జన్మించాడు. పెళ్లికి ముందు జెస్సికా మోడలింగ్ రంగంలో రాణించారు. ఆస్ట్రేలియాలోని పలు టాప్ మోడలింగ్ ఏజెన్సీలతో కలిసి పనిచేసిన ఆమె, తన అద్భుతమైన పర్సనాలిటీతో మోడలింగ్ రంగంలో మంచి గుర్తింపు తెచ్చు కుంది. ఇప్పటికీ ఆమె పాత ఫొటోషూట్లు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతుంటా యి. ప్రస్తుతం జెస్సికా బిజినెస్‌వుమన్‌గా రాణిస్తున్నారు.సిడ్నీ, కాన్‌బెర్రా వంటి పెద్ద నగరాల్లో జెస్సికాకు పలు రెస్టారెంట్లు ఉన్నాయి. ప్రస్తుతం ఆమె ఫుడ్ బిజినెస్‌లో బిజీగా ఉంటూ మంచి లాభాలను ఆర్జిస్తున్నారు.

# ఐపీఎల్ హిస్టరీలోనే ఒకే ఒక్కడు కోహ్లీ




బెంగళూరు: ఐపీఎల్ 2026లో క్వాలిఫయర్ 1లో గుజరాత్ టైటాన్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఘన విజయం సాధించింది. దీంతో వరుసగా రెండోసారి ఫైనల్‌లో అడుగు పెట్టింది. బ్యాటర్లు విధ్వంసం సృష్టించడంతో ఆర్సీబీ ఏకంగా 254 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఈ మ్యాచ్‌లో స్టార్ ఓపెనర్ విరాట్ కోహ్లీ 43 పరుగులు చేసి.. ఈ సీజన్‌లో 600 పరు గులు పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలో విరాట్ ఓ అరుదైన రికార్డు నెలకొల్పాడు. ధర్మశాలలో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 25 బంతుల్లో 43 పరుగులు చేశాడు. ఇందులో ఒక సిక్స్, 5 ఫోర్లు ఉన్నాయి. దీంతో 15 ఇన్నింగ్స్‌లో కోహ్లీ 600 పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలో వరుసగా నాలుగు సీజన్లలో(2023-2026) 600 లేదా 600కి పైగా పరుగులు చేసిన తొలి బ్యాటర్‌గా చరిత్ర సృష్టించాడు. ఇప్పటివరకు ఈ రికార్డు స్టార్ బ్యాటర్లు కేఎల్ రాహుల్, క్రిస్ గేల్ పేరిట సంయుక్తంగా ఉండేది. కేఎల్ రాహుల్ (2020, 2021, 2022), క్రిస్ గేల్(2011, 2012, 2013) సీజన్లలో వరుసగా మూడుసార్లు ఈ ఘనత సాధించ గా.. తాజాగా వారి రికార్డును విరాట్ బ్రేక్ చేశాడు.

# శ్రేయస్ అయ్యర్ ఎక్కడ?

## - కేకేఆర్ ఎక్స్ పోస్ట్‌పై అభిమానుల ఆగ్రహం!




కోల్‌కతా: కోల్‌కతా నైట్ రైడర్స్.. రెండేళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు తమ మూడో ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. దాదాపు పదేళ్ల తర్వాత 2024లో అప్పటి కెప్టెన్ శ్రేయస్ అయ్యర్.. కేకేఆర్‌కు కప్పును అందించాడు. తాజాగా కేకేఆర్ తమ ఎక్స్ ఖాతాలో దానికి సంబంధించిన ఫొటోలను పోస్ట్ చేసింది. అయితే ఇక్కడే ఓ వివాదం తెరపైకి వచ్చింది. కేకేఆర్ చేసిన ఆ పోస్ట్ అభిమానుల ఆగ్రహానికి కారణమైంది. 2024 ఐపీఎల్ సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో కోల్‌కతా నైట్ రైడర్స్..సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో గెలిచి ట్రోఫీని ముద్దాడింది. దాదాపు పదేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత మూడోసారి ఐపీఎల్ కప్పు నెగ్గింది. ఆ విజయానికి రెండేళ్లు అవ్వడంతో కేకేఆర్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. ఫైనల్ మ్యాచ్‌లో కీలక పాత్ర పోషించిన ప్లేయర్ల ఫొటోలను కూడా షేర్ చేసింది. అయితే ఆ టైటిల్ విజయంలో జట్టును ముందుం డి నడిపించిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాత్రం ఏ ఫొటోలోనూ కనిపించలేదు. దీంతో అభిమానులు సోషల్ మీడియాలో కేకేఆర్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. జట్టుకు మూడో ఐపీఎల్ టైటిల్ అందిం చిన కెప్టెన్‌కు తగిన గుర్తింపు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ట్రోఫీ గెలిపించిన కెప్టెన్ ఎక్కడ?, 'శ్రేయస్‌ను ఎందుకు పక్కన పెడుతున్నారు?' అంటూ ప్రశ్నిస్తున్నారు. 2025 మెగా వేలానికి ముందు శ్రేయస్ అయ్యర్‌ను కేకేఆర్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి అభిమానుల్లో అసంతృప్తి కనిపిస్తోంది. టైటిల్ గెలిపించిన నాయకుడిని వదులుకోవడం సరైన నిర్ణయం కాదంటూ అప్పట్లోనూ విమర్శలు వచ్చాయి. అనంతరం అయ్యర్ పంజాబ్ కింగ్స్‌లో చేరాడు. ఇక ఐపీఎల్ 2026లో అజింక్య రహానె నాయకత్వంలో బరిలోకి దిగిన కేకేఆర్.. ఆశించిన ఫలితా లు సాధించలేకపోయింది. 14 మ్యాచ్‌ల్లో కేవలం ఆరు విజయాల తో లీగ్ స్టేజ్‌లోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. మరోవైపు శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో పంజాబ్ కింగ్స్ కూడా ఆశాజనక ఆరంభం చేసినప్పటికీ.. వరుస పరాజయాలతో ప్లే ఆఫ్స్ అవకా శాలు కోల్పోయింది.

# డబ్ల్యూడబ్ల్యూఈని తాకిన వైభవ్ సూర్యవంశీ క్రేజ్




రాజస్థాన్: టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ క్రేజ్ ఇండియాలోనే కాదు విదేశాల్లోనూ మామూలుగా లేదు. ఐపీఎల్ 2026లో అద్భుత ప్రదర్శనలతో వైభవ్ అందరి దృష్టిని ఆకర్షిస్తు న్నాడు. ఇప్పుడు ఈ కుర్రాడికి విదేశాల్లోని సెలబ్రిటీస్ కూడా ఫ్యాన్స్ అవుతున్నారు. తాజాగా వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్ (డబ్ల్యూడబ్ల్యూఈ) స్టార్ డ్రూ మెక్‌ఇంటైర్.. వైభవ్ సూర్యవంశీపై ప్రశంసలు కురిపిస్తూ చేసిన ఓ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. డ్రూ మెక్‌ఇంటైర్.. వైభవ్ జెర్సీని ధరించి జిమ్‌లో కసరత్తులు చేస్తున్న వీడియోను ఇన్‌స్టాలో పోస్ట్ చేశాడు. ఆ వీడియోకి 'చూజెన్ వన్' అని క్యాప్షన్ ఇచ్చాడు. దీంతో ఈ పోస్ట్ క్షణాల్లోనే వైరల్‌గా మారింది. దీనిపై రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ కూడా స్పందించాడు. 'ఓ మై గాడ్..' అంటూ పోస్ట్‌కు కామెంట్ చేశాడు. రాజస్థాన్ రాయల్స్ అధికారిక ఫ్రాంచైజీ కూడా డ్రూ పోస్ట్‌పై స్పందించింది. వైభవ్ ఆటతీరుకు ఇతర స్పోర్ట్స్‌కు చెందిన వారు కూడా ఫ్యాన్స్ అవుతున్నారంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇదిలా ఉంటే రాజస్థాన్ రాయల్స్‌కు వైభవ్ సూర్యవంశీ కీలక ఆటగాడిగా మారాడు. 14 ఇన్నింగ్స్‌ల్లో 583 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ రేసులో కొనసాగు తున్నాడు. కాగా నేడు ముల్లాన్‌పూర్ వేదికగా రాజస్థాన్.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనుంది. ఈ పోరులో నెగ్గిన జట్టు క్వాలిఫయర్ 2కి అర్హత సాధిస్తుంది. ఓడి టీమ్ టోర్నీ నుంచి నిష్క్రమించాల్సిందే. ఈ కీలక పోరు నేపథ్యంలో అందరి కళ్లు వైభవ్ సూర్యవంశీపైనే ఉన్నాయి.

# చెన్నై సూపర్ కింగ్స్ కోచ్‌గా ధోనీ!




చెన్నై: ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లోని కీలకమైన జట్లలో చెన్నై సూపర్ కింగ్స్ ఒకటి. ఈ జట్టు ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిచింది. ఇక్కడ సీఎస్కే జట్టు అనగానే గుర్తుకు వచ్చే పేరు ఎంఎస్ ధోని. సీఎస్కే అంటే ధోని.. ధోని అంటే సీఎస్కే అనే అంతలా మారింది.. ఆ జట్టు పరిస్థితి. చెన్నై సూపర్ కింగ్స్‌కు ఐదు సార్లు టైటిల్ అందించడంలో ఈ మిస్టర్ కూల్ ప్రధాన పోషించాడు. తాజాగా ధోనీ భవిష్యత్తుపై ఆ జట్టు సీఈవో కాశీ విశ్వనాథన్ సంచలన ప్రకటన చేశారు. మోకాలి గాయం కారణంగా ధోనీ ఐపీఎల్ 2026 సీజన్లో ఒక్క మ్యాచ్‌లో కూడా ఆడలేకపోయాడు. దీంతో ధోనీ ఐపీఎల్ కెరీర్ ముగిసిపో యిందనే చర్చలు జోరందుకున్నాయి. ఈ నేపథ్యంలో సీఎస్కే జట్టు సీఈవో కాశీ విశ్వనాథన్ స్పందిస్తూ.. ధోనీ జట్టులో ఏ పాత్రలో ఉండాలనుకున్నా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అది పూర్తిగా అతడి వ్యక్తిగత నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుం దని స్పష్టం చేశారు. ధోనీ సీఎస్కే జట్టులోనే శాశ్వతంగా కొన సాగాలని తాము కోరుకుంటున్నట్లు వెల్లడించారు. 'ధోనీ సీఎస్కే లో ఏ పాత్రలో ఉన్నా మాకు ఆనందమే. ధోని ఆటగాడిగా ఉం టాడా, కోచ్‌గా మారతాడా లేదా మెంటార్‌గా సేవలందిస్తాడా అనేది పూర్తిగా అతడి ఇష్టం. సీఎస్కేకు సంబంధించిన ఏ నిర్ణయమైనా ధోనీ అభిప్రాయం పైనే ఆధారపడి ఉంటుంది' అని సీఈఓ కాశీ విశ్వనాథన్ స్పష్టం చేశారు. ధోనీ అధికారి కంగా రిటైర్మెంట్ ప్రకటించనప్పటికీ.. వచ్చే సీజన్ నాటికి ఎంఎస్ ధోనీ సీఎస్కే మేనేజ్‌మెంట్‌లో కీలక బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందనే ఊహాగానాలకు సీఎస్కే సీఈవో వ్యాఖ్యలు మరింత బలాన్ని చేకూర్చాయి.

# అనిల్.. మ్యూజిక్ స్ట్రాటజీ



టాలీవుడ్ హిట్ మెషిన్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ప్రస్తుతం తన కొత్త సినిమాను విక్టరీ వెంకటేష్‌తో కలిసి చేస్తున్న సంగతి తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోయే సినిమాలో నందమూరి కళ్యాణ్ రామ్ మరో హీరోగా నటిస్తున్నాడు. ఇక ఈ సినిమాను అనౌన్స్ చేసిన దగ్గర్నుండి ఈ మూవీపై ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలు క్రియేట్ అయ్యాయి. అయితే, అనిల్ రావిపూడి లాస్ట్ రెండు చిత్రాలకు అదిరిపోయే మ్యూజిక్ అందించాడు భీమ్స్ సిసిరోలియో. దీంతో ఈసారి కూడా భీమ్స్‌తోనే అనిల్ రావిపూడి కంటిన్యూ అవుతాడని అందరూ భావించారు. కానీ, తాజాగా ఈ సినిమా కోసం అనిల్ రావిపూడి మరో మ్యూజిక్ డైరెక్టర్‌ను రంగంలోకి దించుతున్నట్టు తెలుస్తోంది. యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ జి.వి.ప్రకాష్ కుమార్‌ను వెంకీ–అనిల్ కొత్త ప్రాజెక్ట్ కోసం తీసుకున్నట్టు సినీ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తోంది. ఈ కాంబినేషన్ రిఫ్రెషింగ్‌గా ఉండటమే కాకుండా మ్యూజిక్‌లోనూ వైవిధ్యం ఉంటుందని అనిల్ రావిపూడి ఈమేరకు నిర్ణయం తీసుకున్నాడట. దీంతో అభిమానుల్లో ఒక్కసారిగా ఈ మూవీపై మరోసారి హైప్ క్రియేట్ అవుతుంది. మరి ఈ విషయంపై మేకర్స్ అధికారిక ప్రకటన ఏదైనా చేస్తారేమో చూడాలి.

# సల్మాన్‌కు పోటీగా నయన్ యాక్షన్?




టాలీవుడ్ నిర్మాత దిల్ రాజు నిర్మాణంలో వంశీ పైడిపల్లి దర్శకత్వంలో సల్మాన్‌ఖాన్ హీరోగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రంలో నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో సల్మాన్‌తోపాటు నయనతార కూడా సొంతంగా భారీ యాక్షన్ స్టంట్స్ చేయబోతుందని తెలుస్తోంది. షూటింగ్ సెట్స్‌లో వీరిద్దరి కెమిస్ట్రీ అద్భుతంగా కుదిరిందని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి 'ది మెసెంజర్స్' అనే టైటిల్‌ను పరిశీలిస్తుండగా, 2027 ఈద్ కానుకగా సినిమాను విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. సినిమాలో విలన్ పాత్ర కోసం ప్రముఖ నటులు అక్షయ్ ఖన్నా లేదా ఫహద్ ఫాజిల్‌లను సంప్రదిస్తున్నట్టు బిటౌన్ వర్గాల సమాచారం.

మరోవైపు, సల్మాన్‌ఖాన్ ప్రస్తుతం అపూర్వ లఖియా దర్శకత్వంలో తాను నటించిన దేశభక్తి నేపథ్య చిత్రం 'మాతృభూమి' విడుదల కోసం ఎదురుచూస్తున్నాడు. మరి సల్మాన్ కోసం నయన్ చేయబోయే యాక్షన్ సీక్వెన్స్ ఏ రేంజ్‌లో ఉంటాయో వేచి చూడాలి.

# యెల్దండి ప్రాజెక్టులోకి మమితా?



టాలీవుడ్ పాపులర్ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ హీరోగా చేస్తున్న లేటెస్ట్ చిత్రమే 'ఎల్లమ్మ'. దర్శకుడు వేణు యెల్దండి తెరకెక్కిస్తున్న మరో ఎమోషనల్ కథా చిత్రం ఇది. మంచి అంచనాలు దీనిపై నెలకొన్నాయి. అయితే ఎల్లమ్మ సినిమా విషయంలో మొదటినుంచీ హీరో, ఫీమేల్ లీడ్ విషయంలో చాలా తతంగం నడుస్తూ వస్తుంది. మొదట ఓ హీరోతో అనుకోని తర్వాత ఇంకొకరు ఆ తర్వాత ఫైనల్‌గా దేవిశ్రీ ప్రసాద్ హీరోగా చేయడం వరకు వస్తే హీరోయిన్‌గా కూడా మొదటిగా నాచురల్ బ్యూటీ సాయిపల్లవి పేరు వినిపిస్తే తర్వాత స్టార్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ పేరు వచ్చింది. కానీ లేటెస్ట్‌గా కొత్త హీరోయిన్ పేరు ఇప్పుడు వినిపిస్తుంది. దళపతి విజయ్ జననాయగన్ ఆఖరి సినిమాలో కీలక పాత్ర పోషించిన మలయాళం బ్యూటీ మమితా బైజు ఈ సినిమాలో ఫీమేల్ లీడ్‌లో లాక్ అయినట్టు కొత్త ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే చాలామందికి ఇలాంటి విలేజ్ డ్రామాలో మమితా సెట్ అవుతుందా? అనే డౌట్స్ కూడా రావచ్చు. కానీ రీసెంట్‌గా ధనుష్‌తో 'కర' సినిమాలో ఆమెని చూస్తే ఇలాంటి రోల్స్‌ని కూడా ప్రేమలు, డ్యూడ్ బ్యూటీ అవలీలగా చేయగలదని అర్థమవుతుంది. మరి ఈ టాక్‌లో ఎంతవరకు నిజం ఉంది అనేది అధికారిక క్లారిటీ వస్తేనే తెలుస్తుంది.

# భక్తుని కోసం దిగివచ్చిన వెంకన్న

ఫ్యామిలీ హీరో శ్రీకాంత్, ప్రముఖ నటి లయ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సరికొత్త కుటుంబ కథా చిత్రం 'మిస్టర్ మిడిల్ క్లాస్'. ప్రముఖ దర్శకుడు నాగేశ్వరరెడ్డి తెరకెక్కిస్తున్న సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్ బుధవారం ఘనంగా జరిగింది. టైటిల్‌కు తగ్గట్టుగానే, ఈ చిత్రం వెంకటరమణ అనే ఒక మధ్యతరగతి వ్యక్తి కథాంశంతో రూపొందింది. కుటుంబ బాధ్యతలను మోస్తూ.. ఇంటి అద్దెలు, తల్లిదండ్రుల హాస్పిటల్ ఖర్చులు, అప్పుల ఒత్తిడి మధ్య జీవితాన్ని వెళ్లదీయడానికి అతడు పడే కష్టాలను సినిమాలో చూపించనున్నారు. ఇలాంటి ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ, హీరో వెంకటరమణ మాత్రం తన ఇష్టదైవమైన వేంకటేశ్వరస్వామిని నమ్మడం, నిరంతరం ప్రార్థించడం మానడు. ఈ క్రమంలో తన పరమ భక్తుడిని ఆదుకోవడానికి ఆ గోవిందుడే స్వయంగా భూమిపైకి వస్తాడు. ఈ చిత్రంలో భగవంతుని పాత్రలో సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ నటిస్తుండటం విశేషం. ముఖ్యంగా మిడిల్ క్లాస్, ఫ్యామిలీ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ ఒక చక్కటి వినోదాత్మక, భక్తిరస చిత్రంగా దీనిని మలిచినట్టు టీజర్ ద్వారా స్పష్టమవుతోంది. బ్లూ జె క్రియేషన్స్ బ్యానర్‌పై జికె మరియు సిఎన్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రానికి సాయికార్తీక్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాలో సునీల్, ఆలీ, రఘుబాబు, వెన్నెల కిషోర్, పృథ్వీ, మురళీధర్ గౌడ్, ప్రభాస్ శ్రీను, ధన్‌రాజ్, అపూర్వ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.




# ఆగస్టులోనే 'ఇరుముడి'

మాస్ మహారాజ రవితేజ హీరోగా నటించిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ఈ ఏడాది విడుదలై డీసెంట్ రన్‌ని చూసింది. కానీ తన రేంజ్ హిట్‌గా అయితే నిలవలేదు. ఇక దీని తర్వాత రవితేజ చేస్తున్న సినిమా 'ఇరుముడి'కి మాత్రం సాలిడ్ బజ్ నెలకొంది. అనౌన్సమెంట్ నుంచే మంచి పాజిటివ్ వైబ్స్ సొంతం చేసుకున్న చిత్రాన్ని దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తుండగా ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా పూర్తవుతుంది. అయితే ఈ చిత్రం రిలీజ్‌కి సంబంధించి లేటెస్ట్ బజ్ ఒకటి వినిపిస్తుంది. దీని ప్రకారం మేకర్స్ ఆగష్టు నెలలో సినిమాని విడుదల చేయాలని చూస్తున్నట్టుగా టాక్. అప్పటికి సినిమా పనులన్నీ పూర్తయ్యిపోయి కంటెంట్ రెడీ అవ్వొచ్చట. సో దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి జీవి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా రీసెంట్ బంగారు పల్లకి సాంగ్ రీమిక్స్ షూట్‌ని కూడా పూర్తి చేసినట్టు సమాచారం. ఇక అలాగే ఈ చిత్రాన్ని ఎస్‌ఎల్‌వి సినిమాస్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.



# 'మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా'

కోలీవుడ్ నటుడు శివ కార్తికేయన్ 'సెయాన్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కమల్ హాసన్ సొంత నిర్మాణసంస్థపై ఈ సినిమా రానుంది. ఇందులో హీరోయిన్‌గా నటిస్తోన్న భాగ్యశ్రీ బోర్సే తాజాగా కమల్‌ను కలిశారు. ఆయనతో దిగిన ఫొటోలను పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. "డియర్ కమల్ హాసన్ సర్.. చిన్నప్పటినుంచి మిమ్మల్ని చూస్తూ పెరిగాను. ఇప్పుడు ఆ చిన్న అమ్మాయి మీ సినిమాలో నటిస్తోంది. మీరు నా తలపై చేయి వేసి ఆశీర్వదించిన క్షణాలను వర్ణించడానికి మాటలు సరిపోవు. మీరు గర్వపడేలా చేస్తానని ప్రామిస్ చేస్తున్నా" అని భాగ్యశ్రీ పోస్ట్ పెట్టారు.

ప్రస్తుతం ఈ ఫోటో, ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'అమరన్' విజయం తర్వాత శివకార్తికేయన్.. కమల్హాసన్ సొంత నిర్మాణసంస్థలో చేస్తున్న రెండో చిత్రమిది. శివకుమార్ మురుగేశన్ తెరకెక్కిస్తున్నారు. "ఇది గ్రామీణ నేపథ్యంలో సాగే సినిమా. కుటుంబ ప్రేక్షకుల్ని అలరించే భావోద్వేగాలు, మాస్ యాక్షన్, వినోదాన్ని మిళితం చేసుకుని ఉంటుంది" అని టీమ్ తెలిపింది. ఈ సినిమా అక్టోబరులో థియేటర్లలోకి రానుంది.

